ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 43 సంచిక : 6 అభివృద్ధి మాసపత్రిక ఏప్రిల్ 2015 ₹10

## తయారీ రంగం : వృద్ధి మరియు సవాళ్ళు

భారత తయారీరంగం : కొత్త దృష్టికోణాలు, ఆవశ్యకాలు

పి.ఎం. మాథ్యూ

తయారీ రంగ వృద్ధి, పోటీ మరియు సవాళ్ళు

అరూప్ మిత్రా

భారత తయారీ రంగానికి సుస్థిరత, నవకల్పనల ఆవశ్యకత

బాలక్రిష్ణ సి. రావు

భారత తయారీ రంగం - కార్మిక చట్టాలు : సంస్కరణల అవసరం

దేవసీస్ మిత్రా

ప్రత్యేక వ్యాసం

భారత దేశంలో ఉచిత న్యాయ సేవ సౌకర్యం

మనోజ్ కుమార్ సిన్హా



# అభివృద్ధి మార్గ సూచి

**ఔషధ-విద్యా అవగాహనకు యత్నం :** ఔషధ ధరలు, వాటి లభ్యతపై ప్రజల ఫిర్యాదులు సేకరించడానికి "ఫార్మా జన్ సమాధాన్" పేరిట వెబ్ ఆధారిత సేవలను ఇటీవలే ప్రభుత్వం ప్రారంభించింది. జాతీయ ఔషధ ధరల సంస్థ(ఎన్‌పిపిఎ) నిర్వహించే ఈ పోర్టల్ ద్వారా మందులు లభ్యత, ధరలపై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తారు. ఇది ఈ-పాలనను వేగవంతం చేయడంతోపాటు డ్రగ్స్ (ప్రైస్ కంట్రోల్) ఆర్డర్,2013ను సమర్థవంతంగా నిర్వహించగలదు. మందులు అధిక ధరకు విక్రయించడం, మందుల లభ్యత, మందులను భద్రపర్చడం, ఎన్‌పిపిఎ అనుమతి లేకుండా మందుల విక్రయాలు, మందులు విక్రయించడానికి నిరాకరించడం తదితర విషయాలపై ఫార్మా జన్ సమాధాన్ ద్వారా ఆన్‌లైన్‌లో వినియోగదారులు ఫిర్యాదులు నమోదు చేయవచ్చు. ఫిర్యాదు అందిన 48 గంటల్లో ఎన్‌పిపిఎ తగు చర్యలు తీసుకుంటుంది. ఈ ఔషధ-విద్యా అవగాహన యత్నం ఒక నియంత్రణకారిగా కాకుండా సేవలు అందించడంతో ముందుండడమే కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించనుంది. ఇది మందుల నల్ల మార్కెట్, నకిలీ మందులు, హెచ్చుధరలపై ఉక్కుపాదం మోపనున్నది.

**రోటా వైరస్‌కు భారతీయ వ్యాక్సిన్ :** దేశీయంగా అభివృద్ధి చేసి, తయారు చేసిన రోటా వైరస్ నిరోధక వ్యాక్సిన్‌ను ప్రధాన మంత్రి ఇటీవల విడుదల చేశారు. ఈ వ్యాక్సిన్ అతిసారంలాంటి వ్యాధులను అరికట్టి శిశుమరణాలను తగ్గించగలదని ఆశిస్తున్నారు. దీన్ని పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యం కింద సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, భారత్ బయోటెక్, బిల్ అండ్ మెరిండా గేట్స్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో అభివృద్ధి చేసింది. గేట్స్ ఫౌండేషన్ మరియు భారత్ బయోటెక్‌లు ఈ వ్యాక్సిన్ అభివృద్ధి,పరిశోధనకు 25 ఏళ్లగా చేస్తున్న కృషి ఫలించింది. భారతదేశంలో ఉన్నతస్థాయి పరిశోధన, అభివృద్ధికి ఈ వ్యాక్సిన్ అభివృద్ధి మచ్చుతునకని ప్రధాని అభివర్ణించారు. సమాజంలో ఉన్న సవాళ్లకు ధీటుగా పిపిపి నమూనాలో ఔషధాల అభివృద్ధికి ఇది దోహదకారికాగలదని తెలిపారు. సామాన్య ప్రజలకు పరిశోధనల ఫలాలు అందజేయడానికి, ఇండో-యూఎస్ మైత్రికి ఈ వ్యాక్సిన్ చక్కని ఉదాహారణగా నిలుస్తుందని ప్రధాని వర్ణించారు.

**బాలికల విద్యకు డిజిటల్ జెండర్ అట్లాస్ :** పురోగతిలో ఉన్న బాలిక విద్య పరిస్థితిని లింగ నిష్పత్తి అధారంగా తెలుసుకోవడానికి డిజిటల్ అట్లాస్‌ను కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖకు చెందిన, పాఠశాల విద్యా విభాగం ప్రారంభించింది. యూనిసెఫ్ సహకారంతో అభివృద్ధిచేసిన దీనితో వివిధ భౌగోళిక ప్రాంతాల్లో బాలికల విద్యా పరిస్థితులు తెలుసుకోగలుగుతారు. ముఖ్యంగా షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ జాతులు, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థినుల విద్యాప్రమాణాలు తెలుసుకుంటారు. ఈ అట్లాస్ లింగ నిష్పత్తి ఆధారంగా సమగ్ర విశ్లేషణ అందజేస్తుంది. దీని అధ్యయనం ద్వారా నిర్ణీత సమయంలో తీసుకోవాల్సిన చర్యలను అంచనా వేస్తారు. ఇది ఓపెన్ సోర్సు పద్ధతిన ఏర్పాటు చేయడంతో అధికృత వ్యక్తులు దీనిలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు తాజాగా ఉంచగలిగే అవకాశం ఉంది. యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్(యూడిఐఎస్ఇ) సమాచారం(2011-14), జనాభా లెక్కలు-2011, జిల్లా స్థాయి ఆరోగ్య సర్వే(డిఎల్‌హెచ్ఎస్) 2007-08లాంటి సమాచారాలను వినియోగించుకుని ఈ లింగ అట్లాస్ పని చేస్తుంది. దీని ద్వారా వ్యక్తులు రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయిల్లో ప్రాథమిక, మాధ్యమిక, సెకండరీ స్థాయిలో బాలికా విద్య స్థితిగతులు వీక్షించవచ్చు. విద్యను అందుకోవడానికి అందరికి అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన ఈ అట్లాస్ బాలికల, వికలాంగ బాలికల అవసరాలను తీర్చడానికి సహకారిగా ఉండగలదు.

**అన్‌లైన్‌లో రైల్వే ఫిర్యాదులు :** రైల్వే ప్రయాణీకులు తమ ఫిర్యాదులు, సలహాలు అన్‌లైన్ ద్వారా అందించడానికి రైల్వే శాఖ www.coms.indianrailways.gov.in వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. ప్రయాణీలు మొబైల్ అప్లికేషన్ (అన్‌డ్రాయిడ్, విండోస్) ద్వారా కూడా ఈ సైట్‌లో ఫిర్యాదుచేయవచ్చు. అలాగే ఫిర్యాదులు, సలహాలు +919717630982 నెంబరుకు సంక్షిప్త సందేశం పంపడం ద్వారా కూడా నమోదు చేయవచ్చు.

**తప్పులు లేని ఓటర్ల జాబితా :** తప్పులు లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేయడానికి భారత ఎన్నికల సంఘం జాతీయ ఓటర్ల జాబితా ప్రక్షాళన మరియు అధీకృతీకరణ కార్యక్రమ (ఎన్ఇఆర్‌పిఎపి)న్ని దేశవ్యాప్తంగా ప్రారంభించింది. దీని క్రింద ఓటర్ గుర్తింపు కార్డులోని సమాచారం ఆధార్ నెంబర్‌తో అనుసంధానిస్తారు. ఈ ఎన్ఇఆర్‌పిఎపి ద్వారా ఫొటో నాణ్యత మెరుగవ్వడం, తప్పులు లేకుండా చూడడం జరుగుతుంది. ఓటర్లు సంక్షిప్త సందేశం, ఈ మెయిల్, మొబైల్ యాప్ మరియు జాతీయ ఓటర్ల సేవా పోర్టల్(ఎన్‌విఎస్‌పి), భారత ఎన్నికల సంఘం పోర్టల్ ద్వారా కూడా తమ ఆధార్ నెంబరును ఓటరు గుర్తింపు కార్డుకు అనుసంధానించు కోవచ్చు. అలాగే ఓటర్లు 1950 నెంబరుకు కాల్ చేసి తమ ఓటర్ గుర్తింపు కార్డు నెంబరు, ఆధార్ నెంబర్‌ను అందజేసి అనుసంధానించుకోవచ్చు. అలాగే ఓటర్ల నమోదు అధికారు(ఇఆర్ఓ)లు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయడం ద్వారా, ఓటర్ సేవా కేంద్రాల ఏర్పాటు, ఈ సేవా కేంద్రాల ద్వారా అనుసంధాన కార్యక్రమం కొనసాగిస్తారు. బూత్ లెవెల్ అధికారులు( బిఎల్ఓ)లు, ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలు సేకరిస్తారు. ఈ ఎన్ఇఆర్‌పిఎపి కార్యక్రమం క్రింద ఓటర్లు స్వచ్ఛందంగా తమ మారు ఓట్లను బహిర్గతం చేసి తమ ఓటర్ల జాబితాను సక్రమంగా ఉంచడంతో సహకరించ వచ్చు. ఈ కార్యక్రమం 15 ఆగష్టు 2015 వరకూ కొనసాగుతుంది.

*యోజన సంపాదకవర్గం*

ISSN : 0971-8729

సంపుటి : 43 సంచిక : 6

ఏప్రిల్ 2015

# యోజన

చీఫ్ ఎడిటర్ : దీపికా కచ్చల్
సీనియర్ ఎడిటర్ : విజయకుమార్ వేదగిరి
ఎడిటర్ : షఫి మహమ్మద్

జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్): వి.కె. మీనా
కవర్ డిజైన్ : గజానన్ పి. థోపే
e-mail : yojana_telugu@yahoo.co.in

*ఆనోభద్రాః క్రతవోయన్తు విశ్వతః (ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

## ఈ సంచికలో...

1. అభివృద్ధి మార్గసూచి 2
2. విషయసూచిక 3
3. సంపాదకీయం 4
4. భారత తయారీ రంగం : కొత్త దృష్టి కోణాలు, ఆవశ్యకాలు 5
పి.ఎం.మాథ్యూ
5. భారత తయారీ రంగం – కార్మిక చట్టాలు : సంస్కరణల అవసరం 8
దేవసిస్ మిత్రా
6. భారతదేశంలో ఉచిత న్యాయ సేవ సౌకర్యం 10
మనోజ్‌కుమార్ సిన్హా
7. తయారీ రంగ వృద్ధి మరియు పోటీ సవాళ్ళు 12
అరూప్‌మిత్రా
8. భారత తయారీ రంగానికి సుస్థిరత, నవకల్పనల ఆవశ్యకత 15
బాలక్రిష్ణ సి.రావు
9. ప్రపంచ ఉత్పాదక భాగస్వామ్యంతో "మేక్ ఇన్ ఇండియా" సాకారం 17
సి. వీరమణి
10. ఆధునిక ఆహారం – ఆరోగ్యం 21
సుసర్ల మాధవి
11. నూతన జాతీయ గణాంక విధానము తయారీ రంగానికి ఎలా లాభదాయకం? 23
జితేందర్ సింగ్
12 విజ్ఞాన విపంచి 25
ప్రాతూరి పోతయ్యశర్మ
13. దర్పణం 28
యోజన సంపాదకవర్గం
14. మేక్ ఇన్ ఇండియా ఆవశ్యకత 30
కస్తూరి చక్రవర్తి
15. భారత్‌లో గత, ప్రస్తుత చమురు ధరల డీకోడింగ్ 36
షైన్ జాకోబ్
16. భారతదేశంలో తయారీ రంగ ప్రగతి 39
సురభి అరోరా
17 భారత్ ఎఫ్‌ఎంసిజిలో మేధో సంపత్తి వివాదాలు 41
అశ్వనీ శివాల్
18. భారత తయారీ రంగంలో ఆధునిక సాంకేతికత : సామర్థ్యలేమి 45
ఆనంద్ శర్మ, వీరపాల్ కౌర్
19. మన సంస్కర్తలు మహాత్మపూలే, డాక్టర్ అంబేద్కర్ 49
డా. జి.కె.డి. ప్రసాద్

**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

**యోజన (తెలుగు) చందా వివరాలు**

**1 సంవత్సరానికి - రూ. 100/- 2 సంవత్సరాలకు - రూ. 180/- 3 సంవత్సరాలకు - రూ. 250/-**

**మరిన్ని వివరాలకోసం : 040-23310162**

**చందాను మనియార్డరు/డి.డి. ద్వారా పంపవలసిన చిరునామా :** ఎడిటర్, యోజన (తెలుగు), 10-2-1, ఎఫ్‌డిసి కాంప్లెక్స్, మహావీర్ హాస్పిటల్ ఎదురుగా, ఏ.సి. గార్డ్స్, హైదరాబాద్ – 500 028 ఫోన్ : 23315288, 23314823

యోజనలో ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరచిన భావాలు ఆయా రచయితలవే. వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం/సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు

# యోజన

చీఫ్ ఎడిటర్ డెస్క్

## ఆకాశమే హద్దుగా

ఏ ఆర్థిక వ్యవస్థయిన అభివృద్ధి చెందాలంటే తయారీ రంగానికి ప్రాధాన్యత కల్పించడం ఎంతో అవసరం. ముఖ్యంగా మన భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలయితే, తయారీ పరిశ్రమల పైననే తమ వృద్ధి మంత్రం దృష్టిని పూర్తిగా కేంద్రీకరిస్తున్నాయి.

సంప్రదాయకంగా వ్యవసాయాధారమైన భారత ఆర్థిక వ్యవస్థ, తన స్థూల దేశీయోత్పత్తిలో 16 శాతాన్ని అందిస్తున్న తయారీ రంగాన్ని మరింత ఎత్తుకు తీసుకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎన్నో చర్యలను చేపడుతున్నది. అయితే, ఉపాధి కల్పన, వృద్ధి రేటుకు చేస్తున్న కృషి మాత్రం తన సామర్థ్యానికి తగినట్టుగా లేదు. ప్రతిబంధకంగా ఉన్న, సవరణలకు వీలులేని కార్మిక చట్టాలు, నైపుణ్యం గల వారికన్నా, నైపుణ్యం లేని శ్రామిక సంఖ్య చాలా ఎక్కువగా ఉండటం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కొరత వంటి అంశాలు ఈ పరిస్థితికి కారణం. వనరుల మళ్లింపు, కార్మికుల సామర్థ్యాలలో ఉన్న తేడాలు భారీ పరిశ్రమలతో పాటు, చిన్నతరహా పరిశ్రమలగురించి కూడా ఆలోచింప చేస్తున్నాయి. చిన్నతరహా రంగం ముఖ్యంగా మన సంప్రదాయ పరిజ్ఞానంపై ఆధారపడి ఉన్నది, అయితే, వ్యవసాయ రంగం తరువాత అధికంగా ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది ఈ చిన్న తరహా పరిశ్రమల రంగమే! దీనితో పేదరిక నిర్మూలన జరగడమే కాక, ఆదాయ/సంపద వనరులు సమాజంలో సమంగా పంపిణీ అయ్యే అవకాశం ఉన్నది. అదే సమయంలో భారీ పరిశ్రమలు ఎక్కువ సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించడమే కాక, ఎగుమతులలో పెరుగుదలకు తోడ్పడి, అధిక విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఆర్జించడానికి, మన దేశ ఉత్పత్తులకు విదేశాలలో గిరాకీ కల్పించడానికి ఉపకరిస్తాయి.




జాతీయ తయారీ విధానం మన జాతీయ స్థూల దేశీయోత్పత్తిలో తయారీ రంగం వాటాను 25 శాతానికి పెంచడానికీ, 100 మిలియన్ల ఉపాధి అవకాశాలను రానున్న ఒక దశాబ్దంలో సృష్టించడానికి లక్ష్యించింది. దానితో పాటు గ్రామీణ యువత ఉపాధికి ఉపకరించే నైపుణ్యాలను కల్పించాలని కూడా లక్ష్యంగా నిర్దేశించు కున్నది. దీనికి తగిన ప్రోత్సాహకర పరిస్థితు లను మరింత సులభ సాధ్యం చేసి, హేతుబద్ధీకరించి, విధానాన్ని digitization చెయ్యడానికి నిర్ణయించుకున్నది. మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా, ముద్రా ఇండియా వంటి పథకాలు ఈ లక్ష్యం దిశగా ఉపకరిస్తాయి. ఔత్సాహిక పెట్టుబడి దారులను ప్రోత్సహించి, ప్రపంచం మొత్తానికి మనదేశాన్ని ఉత్పత్తి కేంద్రకంగా రూపొందించడమే లక్ష్యం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ కూడా, భారీ పెట్టుబడులు లేకపోవడము, విద్యుత్ సరఫరాలో ఆటంకాలు వంటి సమస్యలను పరిష్కరించడానికి తోడ్పడుతుంది. ఈ సంచికలో మీకు ఎదురయ్యే వ్యాసాలు ఈ మార్గంలో మనం ఇప్పటివరకూ ఏమి చేశాము, ఇంకా ఏమి చేయాలి, గమ్యం చేరడానికి మార్గమేమిటి అనే అంశాలను వివరిస్తాయి. మొత్తంమీద, తయారీ రంగం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందేందుకు భారత ప్రగతిబాటలో ఒక ప్రధాన పాత్ర పోషించగలదు. అయితే పారిశ్రామిక రంగం పట్ల ప్రభుత్వానికి పటిష్టమైన అంకితభావము ఉండాలి. ■

# భారత తయారీ రంగం : కొత్త దృష్టి కోణాలు, ఆవశ్యకాలు

**నేపథ్యం**

తయారీరంగంలో తగినంతగా వృద్ధి లేకపోవడంవల్ల, దాని దుష్ప్రభావం దేశంలోని ఉపాధికల్పనపై పడుతున్నది. మన దేశంలో పేదలు ఇంత పెద్ద సంఖ్యలో ఉండడానికిగల ప్రధాన కారణాలలో ఒకటి-శ్రమశక్తి పంపిణీకి వ్యవసాయానికి ఇస్తున్న ప్రాధాన్యతకూ మధ్య పొంతన కుదరకపోవడమే. దీనిని చాలా అత్యవసర ప్రాతిపదికమీద సరిచేయాల్సి ఉంది. ఎక్కువ సంపాదనకోసం వ్యవసాయరంగం నుండి బయట పడాలని ప్రయత్నించే వారికి తయారీ రంగం ఒక ప్రత్యామ్నాయంగా ఉండాలి.

ప్రపంచీకరణ చెందిన ఆర్థిక వ్యవస్థలో ఎగుమతుల ప్రాధాన్యతా సామర్థ్యం పెంపుదలగురించి ప్రత్యేకించి ప్రస్తావించనక్కరలేదు. తక్కువ ఖర్చుతో దొరికే శ్రామిక శక్తి, దీనిని అదనంగా నైపుణ్యం తోడవడం... ఈ కోణంలో చూసినప్పుడు మనం చైనాను లక్ష్యంగా పెట్టుకుని తయారీరంగాన్ని వృద్ధి చేసుకోవాల్సి ఉంటుంది. స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)లో భారత్‌వాటా 17శాతం ఉంది. అదే చైనాలో 33శాతం, కొరియాలో 29శాతం, బ్రెజిల్‌లో 25శాతం, థాయ్‌లాండ్‌లో 27శాతం ఉంది. అయితే పెట్టుబడిదారులు ఆశించే ఇతర వనరులు, మౌలిక సదుపాయాలుమన దగ్గర అంతగా లేకపోవడంతో నైపుణ్యం ఆధారంగా జరిగే తయారీ రంగంలో పెట్టుబడులు ఎక్కువగా రావడంలేదు. అయితే ఆటో, ఆటోవిడిభాగాలు, కొన్ని ప్రత్యేక రసాయనాలు, జనరిక్ ఔషధాలు, ఇంజనీరింగ్ వంటి రంగాలలో ఇటీవల వస్తున్న మార్పులను గమనిస్తే ప్రపంచ స్థాయి పారిశ్రామికవేత్తలు మనదేశంలో తయారీ రంగంలోకి వచ్చే అవకాశాలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. మన ప్రధానమంత్రి ప్రకటించిన దిశానిర్దేశ కార్యక్రమాలు'మేకిన్ ఇండియా' (భారత్‌లోనే చేయండి), స్కిల్లింగ్ ఇండియా(భారత నైపుణ్యాలను పెంచడం) లను ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఆందోళన కరంగా అగాథం పెరిగిపోతున్నది. భారత్ కంటే చైనా జిడిపి 3.8 రెట్లు ఎక్కువ. అసలు తయారీరంగానికి తల్లిలాంటి 'యంత్రపరికరాల ఉత్పత్తి' మన కంటే చైనాలో 55 రెట్లు ఎక్కువ. అంటే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వచ్చే 15 ఏళ్ళలో తయారీ రంగంలో కొత్తగా 10 లక్షల ఉద్యోగాలను సృష్టించాల్సి ఉంది. ఇది సఫలం కావాలంటే తయారీరంగం ఏటా 12శాతం నుండి 14శాతం వృద్ధి చెందేలాగా వ్యూహరచన చేయాల్సి ఉంటుంది. తద్వారా పోటీనితట్టుకునేటట్లు, స్థిరంగా వృద్ధి చెందేటట్లు ఉత్పాదక వస్తువుల పరిశ్రమలకు, తయారీ రంగంలో వినూత్న ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటిదాకా అనుసరిస్తున్న వైఖరికి భిన్నంగా తయారీ రంగంలో సమగ్రతను సాధించే ప్రణాళికలకు వినూత్న పరిశోధనా వ్యూహాలను జోడించాలి.

**తయారీరంగంలో పోటీ సామర్థ్యం : నిర్వచనం, పరిధి**

పోటీ ఆర్థిక వ్యవస్థలని అంటుంటాం-అంటే ఏమిటి? వర్ధమాన, భవిష్యత్ సంపదలను సృష్టించడానికి వీలుగా ఉత్పాదనకు పెంచడానికి అవసరమయిన అంశాలను నియంత్రణలో ఉంచుకోవడమే. అప్పుడు పోటీకి తట్టుకునే ఆర్థిక వాతావరణం ఏర్పడుతుంది. దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థ ఆటుపోట్లను కూడా విజయవంతంగా తట్టుకుంటూ భవిష్యత్తులో కూడా స్థిరమైన వృద్ధిని సాధించే యంత్రాంగం ఎప్పుడూ అందుబాటులో, అదుపులో ఉంటుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం(డబ్ల్యు.ఇ.ఎఫ్) విశ్లేషణ ప్రకారం – దేశ ఉత్పాదక స్థాయిని నిర్ణయించే వ్యవస్థలు, విధానాలు, ఇతరత్రా ఏర్పాట్లు అన్నీ సక్రమంగా ఉండడమే 'పోటీ సామర్థ్యం'అని వివరిస్తున్నది. ఒక ఆర్థిక వ్యవస్థలో సంపద స్థిరవృద్ధి స్థాయిని దాని ఉత్పాదక స్థాయి నిర్ణయిస్తుంది. అంటే- పోటీ సామర్థ్యం ఎక్కువగా ఉన్న ఆర్థిక వ్యవస్థలు, వాటి పౌరులకు అధికస్థాయి ఆదాయాన్ని సమకూర్చగలవు అని అర్థం

---

**పి.ఎం. మాథ్యూ,** డైరెక్టర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ అండ్ డెవలప్‌మెంట్, కొచ్చిన్. e-mail : mathew.econ@gmail.com

**సంస్థ స్థాయి, పోటీ సామర్థ్యం**

తయారీ రంగానికి సంబంధించి ప్రధానంగా జరిగే చర్చలన్నీ అత్యాధునిక సాంకేతిక, వ్యాపారాలు, పెద్ద సంస్థల చుట్టూనే తిరుగుతుంటాయి. శిక్షణా సంస్థల్లోకూడా ఇక గుత్తాధిపత్యం ప్రతిబింబిస్తూ ఉంటుంది. చిన్న, మధ్య తరహా సంస్థలు వెనక్కి నెట్టేయబడుతుంటాయి. కొత్త ఆర్థిక వ్యవస్థలు పుట్టుకొచ్చే కొద్దీ చిన్న మధ్య తరహా సంస్థలమీద ఆసక్తి కేంద్రీకృతమవుతున్నది.

ప్రపంచస్థాయి గణాంకాలు విశ్లేషిస్తే - 50శాతం చిన్న వ్యాపారాలు మొదటి ఏడాదే విఫలమవుతుంటాయి. మిగిలిన వాటిలో 95శాతం మొదటి 5 ఏళ్ళలో నీరుకారిపోతుంటాయి. వీటికి ఎప్పుడే చెప్పుకునే అనుభవరాహిత్యం, అనామక ప్రాంతాల్లో పెట్టడం, అవసరానికి పెట్టుబడులు అందకపోవడం వంటి కారణాలతోపాటూ మరో ప్రధాన కారణం-అలసత్వం. ఒక స్థాయి విజయం చూసిన తర్వాత భవిష్యత్ వృద్ధికి దానిమీదే ఆధారపడడం, ఉత్పాదక స్థాయిని పోటీ సామర్థ్యాన్ని పెంచడంలో వైఫల్యం, వీటివల్ల క్రమేణా అమ్మకాలు తగ్గిపోతుంటాయి. అందువల్ల పరిశ్రమరంగంలో ఉత్పాదకత, నాణ్యత పెంచాలంటే అవిశ్రాంతమైన, స్థిరమైన కృషి అవసరం.

తయారీ రంగంలో పోటీ సంసిద్ధతను మరింత మెరుగు పరచాలంటే - మార్కెట్లుండే ప్రదేశం, దాని పరిధికూడా కీలక పాత్ర పోషిస్తాయి. అలాగే నిరంతర పరిశోధన కూడా దీనికి అవసరమవుతుంది. ప్రపంచస్థాయి పోటీ కారణంగా విస్తరించిన మార్కెట్ అందుబాటులోకి రావడం, సాంకేతికతవంటి ప్రయోజనాలు, అవకాశాలు లభించాయి.

**పోటీ సంసిద్ధత - కొన్ని ముఖ్యాంశాలు**

మనదేశంలో కాక అభివృద్ధిచెందిన దేశాల్లో కూడా చిన్న, మధ్యతరహా సంస్థలు తయారీ రంగానికి వెన్నెముకలాంటివి. "ఉమ్మడి సామర్థ్యానికి"సంబంధించి గత 10 ఏళ్ళ ప్రయోగాలను విశ్లేషిస్తే, ఈ సంస్థల మొత్తం ఉత్పాదక సామర్థ్యం పెరిగినా, తయారీ రంగం సామర్థ్యం మాత్రం దెబ్బతిన్నట్లు సూచించింది. ఈ సమస్యను ఎదుర్కోవడానికే జాతీయ తయారీ సంసిద్ధ కార్యక్రమం(ఎన్ ఎం సి పి) ప్రారంభమయింది. మరెవరి సహాయసహకారాల అవసరం లేకుండా సరుకు ఉత్పత్తి చేసే చిన్న, మధ్య తరహా సంస్థలు పోటీ ప్రపంచంలో తమ స్థానాన్ని సమీక్షించుకోవలసిన అవసరం ఉన్నది. వినూత్న ఆవిష్కరణలవైపు కూడా ఇవి దృష్టి పెట్టాలి. అధునాతన సాంకేతికతలు, ఆవిష్కరణలు చేపట్టేవిధంగా వీటిని ప్రోత్సహించాల్సిన అవసరంకూడా ఉంది. పోటీ సామర్థ్యాన్ని పెంచాలంటే - సాంకేతికత, యాజమాన్య నిర్వహణ, డిజైన్ - ఈ మూడింటిని సమ్మిళితం చేయడం అవసరం.

**సాంకేతికత, పరిశోధనల అభివృద్ధి**

వర్ధమాన దేశాల్లో తయారీ రంగం అభివృద్ధిలో ప్రభుత్వం ప్రత్యేక పాత్ర పోషిస్తుంది. అయితే చాలా పారిశ్రామిక దేశాల్లో వినూత్న ఆవిష్కరణలపైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరించడం జరుగుతున్నది. వినూత్న ఆవిష్కరణల స్థాయి తెలుసుకోవాలంటే జిడిపిలో పరిశోధన, అభివృద్ధిపై పెడుతున్న ఖర్చు శాతాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఈ విషయంలో భారతదేశం చాలా వెనుకబడి ఉంది. ప్రపంచంలో 'ట్రేడింగ్' నిర్వహించే అత్యున్నత వెయ్యి సంస్థల్లో భారత్ కంపెనీలు కనీసం ఓ నాలుగు ఉండవచ్చు. ఈ విషయం చిన్న సంస్థల అభివృద్ధి, శిక్షణా సంస్థ (ఐఎస్ఇడి) అధ్యయనంలో తెలిసింది.

**నైపుణ్యాల అభివృద్ధి**

మనదేశంలో ఉద్యోగంనైపుణ్యంకు మధ్య అగాధం ఎక్కువగా ఉంది.ఏటా 1.28కోట్ల మంది శ్రామికరంగంలో చేరుతున్నారు. 2020 నాటికి 25 లక్షల సీట్లు వృత్తి శిక్షణలో లభ్యమవుతాయి. ఇదే 2020నాటికి డాక్టర్లు, ఇంజనీర్లు, మేనేజర్లు సహా అత్యధిక నైపుణ్యం కల, సగటు నైపుణ్యంకల 54 కోట్లమంది అవసరం ఏర్పడుతుందని అంచనా. దీనిలో సగం మంది భారత్ నుంచే ఉండవచ్చని కూడా అంచనా వేశారు. విదేశాలకు వెళ్ళేవారిని కూడా లెక్కలోకి తీసుకుంటే దేశంలో నైపుణ్యాల కొరత పెరుగుతుంది. దీనివల్ల చిన్న, మధ్య తరహా సంస్థల్లో వేతనాల భారంకూడా పెరుగుతుంది. అది వాటి నిర్వహణా సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. అందువల్ల చిన్న, మధ్య తరహా సంస్థలు ఈ కొరతను అధిగమించడంపై దృష్టి పెట్టాలి.

స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రధాని చెప్పిన 'స్కిల్ ఇండియా' పథకం దీనికోసమే. 2014-15 బడ్జెట్ కూడా దీనినే ప్రస్తావించింది. వడ్రంగులు, కమ్మర్లు, తాపీ మేస్త్రీలు, నేతపనివారు, వెల్డర్లవంటి సంప్రదాయ, వృత్తి కళాకారులకు నైపుణ్యాన్ని ఇతరత్రా సహాయ సహకారాలు ఇవ్వడానికి కొన్ని పథకాలు ఉద్దేశించారు. 31 రంగాలలో నైపుణ్యాలను అభివృద్ధిపరచడానికి 'స్కిల్ ఇండియా', జాతీయ నైపుణ్యాభివృద్ధి మిషన్ వంటి వాటిని బడ్జెట్-2015లో ప్రతిపాదించారు.

**ఔత్సాహిక పారిశ్రామిక విధానం**

మన దేశంలో ఉపాధికల్పనా విధానంలో స్వయం ఉపాధి పథకాలే ఎక్కువ. అంటే చిన్న, మధ్య తరహా పారిశ్రామిక విధానలే. అయితే ఈ విధానాలు ఎక్కువగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తయారుచేయడంకంటే చిన్న వ్యాపారాలను పెంచడంమీదే దృష్టి పెడుతున్నాయి.

సకాలంలో మార్కెట్‌కు అందుబాటులో ఉండేవిధంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తే సాంకేతికంగా, సాంఘిక, రాజకీయ ఒడిదుడుకుల వాతావరణంలో కూడా వ్యాపారాలను అభివృద్ధి

పరచగలరు. అందువల్ల మన దేశంకూడా ఈ దిశగా మన ఆర్థిక వ్యవస్థనునడిపించడం కీలకమవుతున్నది. జాతీయ ఔత్సాహిక విధానం అమలుకు ఏ ఒక్క మంత్రిత్వ శాఖకో అప్పజెప్పి చేతులు దులుపుకో కుండా స్థానిక సంస్థల్లో కూడా విద్యా సంస్థలు, ఆర్థిక, సామాజిక, సాంస్కృంతిక సంస్థల సహకారంతో దీన్ని కార్యాచరణలో పెట్టాలి. తయారీ రంగంలో పోటీ సామర్థ్యాన్ని పెంచే ఆలోచన సాగుతున్న దశలో మన దేశంలో జాతీయ ఔత్సాహిక పారిశ్రామిక విధానాన్ని ప్రకటించడానికి ఇదే మంచి సమయం.

**విషయ పరిజ్ఞానం, సమాచారం**

మనదేశంలో సమాచారాన్ని సమకూర్చుకోవడానికీ, దాన్ని ఆచరణలో పెట్టడానికీ మధ్య అంతరం పెరిగిపోతున్నది. సరైన వ్యూహరచనతో ఈ అంతరాన్ని తగ్గించాల్సిన అవసరం ఉంది. ఇటీవలి అంచనాలనుబట్టి చూస్తే, పారిశ్రామిక ఉత్పత్తుల్లో 50-60శాతం సమాచారం ఆధారంగా సాధించినవే. అంతదాకా ఎందుకు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కొత్త ఉద్యోగాల సృష్టికి ఇతోధికంగా తోడ్పడుతున్న సర్వీస్‌రంగం ఈ సమాచార ప్రాతిపదికగా పనిచేస్తున్నదే కదా.

అంటే సమాచార నిర్వహణ, విషయ పరిజ్ఞాన నిర్వహణ రెండూ అవసరమే. వీటి ఆధారంగా అభివృద్ధి ప్రతిపాదనలు రూపుదిద్దుకోవాలి.

1. **విషయ పరిజ్ఞానాన్ని సృష్టించడం, పొందడం :** శాస్త్రీయ పరిశోధనలద్వారా, సాంకేతిక పరిజ్ఞానం బదిలీద్వారా ఇది సాధ్యపడుతుంది.
2. **విషయ పరిజ్ఞానాన్ని సొంతం చేసుకోవడం :** మన అవసరాలను బట్టి చేసే వినూత్న ఆవిష్కరణల ద్వారా ఇది సాధ్యం.
3. **విషయ పరిజ్ఞానాన్ని వ్యాప్తిచేయడం :** సమాజంలో బాధ్యులయిన వారికి ఈ పరిజ్ఞానాన్ని అందచేయడం
4. **విషయ పరిజ్ఞానాన్ని అమలుపరచడం** : క్షేత్రస్థాయిలో తరగతి గదులు కావచ్చు, ఆస్పత్రులుకావచ్చు, కర్మాగారాలు కావచ్చు - అక్కడ వాస్తవ ఫలితాలు రాబట్టడానికి విషయ పరిజ్ఞానాన్ని అమల్లోకి తీసుకురావడం.

ఆర్థిక మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో పథకాల సమీక్షలు వీటి ఆధారంగా జరగాలి. అనవసరమైనవి, కాలం చెల్లిన పథకాలకు స్వస్తిపలకాలి. ఇప్పుడు కొత్త ప్రణాళికా వ్యవస్థ 'నీతి ఆయోగ్' దీన్ని సునిశితంగా పరిశీలించి, పునర్నిర్మాణ పథకాలను రచించాలి.

**మౌలిక సదుపాయాల రంగం**

గత కొన్ని సంవత్సరాలుగా తయారీ రంగం ప్రగతి వెనకబడిరది. జిడిపి లో దాని వాటా 15 నుండి 25శాతానికి పెరగాలి. దీనివల్ల నైపుణ్యం ఉన్న 10 కోట్ల ఉద్యోగాలు కొత్తగా వస్తాయి. మౌలిక సదుపాయాల రంగం దీనిలో కీలక పాత్ర పోషించనుందని కొత్త ప్రభుత్వం తాజాగా గుర్తించింది.


**యోజన**

మే 2015 సంచిక **"పర్యాటక రంగం"**, జూన్ 2015 సంచిక **"ప్రత్యామ్నాయ వైద్య విధానం"** అనే అంశాలతో వెలువడుతాయి.

యోజన (తెలుగు) పత్రిక చందా వివరాలు, చిరునామా మార్పు, పత్రిక అందకపోవడం వంటి విషయాలపై ఫోన్ నెంబర్ 040-23310162 పై నేరుగా సంప్రదించవచ్చు. యోజన పత్రిక చందాకు సంబంధించిన వివరాల కోసం yojana_subscribe@yahoo.in కి మెయిల్ చేయగలరు.

*- సీనియర్ ఎడిటర్*


చైనాలో తయారీరంగం విధానాలు వాళ్ళ దేశంలోని సామర్థ్యాలను పటిష్టం చేసుకోవడానికి ఉద్దేశించినవి. తమ మేథో హక్కులను చైనా హరించి వేస్తుందని విదేశీ పెట్టుబడిదారులు భయపడుతుంటారు. కానీ అక్కడు ఉన్న అది పెద్ద మార్కెట్ వారిని బాగా ఊరిస్తుంటుంది. నిజానికి చైనా ప్రభుత్వం కూడా తమ ప్రయోజనాల పరిరక్షణకు వీలుగా అంతర్జాతీయ మేధో హక్కులను రూపొందించుకుంటున్నది. వాళ్ళ కొనుగోళ్లు కూడా స్వదేశీ పరిజ్ఞానాన్ని పెంపొందింప చేసుకోవడానికి వీలుగా ఉండేవే. అయితే భారత్ పరిస్థితి అందుకు పూర్తిగా విరుద్ధం. భారత్‌కూడా మేధోహక్కుల చాటున విదేశీ సంస్థల గుత్తాధిపత్యం లేకుండా చూడాల్సిన అవసరం ఉంది. తయారీ రంగంలో భారత్ సామర్థ్యాన్ని పెంచడం అంటే వైజ్ఞానిక, సాంకేతిక రంగంలో మౌలిక సదుపాయాలను పెంచడమే.

**భవిష్యత్ వ్యూహాలు**

తయారీ రంగం, మౌలిక సదుపాయాలరంగం ప్రాముఖ్యతలను గుర్తించినందున, ప్రభుత్వం ఈ రంగాల అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేయాల్సి ఉంటుంది. 2015 కేంద్ర బడ్జెట్ ఈ దిశగా ఇప్పటికే కొన్ని చర్యలు తీసుకుంది. పునరుత్పాదక, సంప్రదాయ ఇంధన వనరులకు సంబంధించి 5 ఏళ్లపాటు పన్ను విరామం ప్రకటించడం, కనీస పన్నును మినహాయించడంవంటివి ఇందులో ఉన్నాయి. అయితే సెజ్‌లలో కూడా దీనిని వర్తింపచేయాలి. వైద్య, విద్య వంటి సామాజిక రంగాలకు మౌలిక సదుపాయాల రంగం హోదా ఇవ్వాలి. సెక్షన్ 32 ఎసిలో ఇచ్చిన 15శాతం పన్ను తగ్గింపును 25శాతానికి పెంచాలి. ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాల రంగాలకు ఒకే విధానం వర్తింపచేయాలి (విమానాశ్రయాలకు, రేవులకు, రైల్వేలను సేవా పన్ను నుంచి మినహాయించగా, కీలక రంగాలయిన నీరు, విద్యుత్, రవాణా, మురుగుపారుదల రంగాలను మినహాయించలేదు). తయారీ రంగంలో సెన్వాట్ రుణాలను సరళీకరించాలి. అలాగే బాధాకరంగా ఉన్నా ద్వంద్వ పన్నుల విషయంలో కూడా ప్రభుత్వం పునరాలోచించాలి. ■

# భారత తయారీ రంగం - కార్మిక చట్టాలు : సంస్కరణల అవసరం

**పరిచయం**

భారతదేశంలో కార్మికశక్తి సమృద్ధిగా లభిస్తుంది. అందువలన చిన్న పరిశ్రమలు రిజిస్టరు అయిన కంపెనీలు, రిజిస్టరు కాని కంపెనీలు, సాంకేతికతకు సమీపంగా తమ ఉత్పత్తులు సాగిస్తున్నాయి. ఇవి పెట్టుబడి ప్రధానంగా గలవి. కార్మిక శక్తి పుష్కలంగా ఉన్నప్పటికీ, తత్సంబంధమైన ఉత్పత్తుల్లో ప్రపంచంలో మన వాటా అతి స్వల్పం. అందుకు కారణం ఇక్కడున్న కఠినమైన కార్మిక చట్టాలేనని పలువురి అభిమతం. అయితే ఇందుకు కార్మిక చట్టాల ప్రభావం ఏమేరకుంది, ఆయా చట్టాలను నవీకరించాల్సిన ఆవశ్యకత ఏమాత్రం అనేది ఈ వ్యాసంలో చర్చించడం జరుగుతుంది.

**భారతదేశంలో కార్మిక చట్టాలు**

కాలం చెల్లిన కార్మిక చట్టాల కారణంగా ఈ రంగంలో చట్టపరమైన కాఠిన్యత నెలకొని ఉంది. 52 కేంద్ర చట్టాలతో కలిపి సుమారు 200 కార్మిక చట్టాలున్నాయి. వీటిలో అత్యంత కఠినమైనది "పారిశ్రామిక వివాదాల చట్టం" ఈ చట్టం ప్రకారం 100 మందికి పైగా ఉన్న కంపెనీలో, ఆ సంఖ్యను కుదించాలన్నా, పెంచుకోవాలన్నా రాష్ట్ర ప్రభుత్వ అనుమతి ఉండాలి. అలాంటి అనుమతులు అరుదుగా లభిస్తాయి. దానికితోడు 100 మందికి పైగా ఉన్న కంపెనీలో ఆయా ఉద్యోగులను ఇతర కంపెనీలతో మార్పిడి చేసుకోవడానికి 'ఇండస్ట్రియల్ ఎంప్లాయ్‌మెంట్ యాక్టు" పూర్తిగా అనుమతించదు. 'ట్రేడ్ యానియన్ యాక్టు' ప్రకారం ఏడుమంది కలిపి ఒక ట్రేడ్ యూనియన్‌గా ఏర్పడవచ్చు. ఫలితంగా అసంఖ్యాకంగా కార్మిక సంఘాలు పుట్టి కొచ్చి, ఆయా యాజమాన్యాలకు తలనొప్పిగా తయారై, అదుపు చేయడానికి వీలుకాకుండా పోతోంది. ఈ కార్మిక సంఘాలకు సమ్మె చేయడానికి, వివాదాల పరిష్కారంలో పాలుపంచుకోవడానికి ఈ చట్టం అవకాశమిస్తుంది. ఈ చట్టం ప్రకారం ఏడుమంది ఉంటేగాని, యూనియన్ ఏర్పాటుకు వీలుకానందున, అంతకంటె తక్కువ సంఖ్యలో కార్మికులున్న సంస్థలో యూనియన్ ఏర్పాటు చేసుకోవడం సాధ్యంకాదు. ఫలితంగా కార్మిక ప్రధాన కంపెనీలు అతి చిన్నవిగా ఉండేందుకు ప్రాధాన్యమిస్తుంటాయి. కార్మిక బీమా చట్టం, ఫ్యాక్టరీల చట్టం, ఉద్యోగుల భవిష్యనిధి మరియు ఇతర ప్రయోజనాల చట్టం, కనీసవేతనాల చట్టం, ప్రసూతి ప్రయోజనాల చట్టం వంటివి అనేక కంపెనీలకు వర్తిస్తున్నాయి. అయితే వీటి మూలంగా కార్మికులకు కలిగే ప్రయోజనం తక్కువ. పని నిబంధనలు కఠినాలు.

'కాంట్రాక్టు లేబర్ యాక్టు' అనేది ఒప్పంద కార్మికుల నియామకాన్ని నియంత్రిస్తుంది. ఆ కారణంగా శాశ్వత కార్మికులు, ఒప్పంద కార్మికుల ఫలితాలు పని నిబంధనలకు అగాధం ఏర్పడుతుంది. కొన్ని పనులు ఒప్పంద కార్మికులచేత చేయించడం నిషిద్ధం కూడా. పారిశ్రామిక సంబంధాల అంశం రాజ్యాంగంలో ఉమ్మడి జాబితాలో ఉంది. అందువలన, పారిశ్రామిక వివాదాల చట్టానికి (బిడిఏ) అది కేంద్ర చట్టమైనప్పటికీ) ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్వంత సవరణలు చేసుకుంటున్నాయి. కార్మిక చట్టాల అమలు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోనిది. అందువలన కార్మిక విపణి (లేబర్ మార్కెట్) ఒక్కోరాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది.

**కార్మిక చట్టాల సంస్కరణలకు ఇటీవలి చర్యలు**

స్వాతంత్ర్యానంతర దశాబ్దాలలో పలు రాష్ట్రాలు తమకు అనుకూలంగా కార్మిక చట్టాలకు సవరణలు చేసుకుంటూ వస్తున్నాయి. అవి, కార్మికులకు అనుకూలంగానూ ఉన్నాయి. కొన్ని యాజమాన్యాలకు అనుకూలంగానూ ఉన్నాయి. అయితే గతంలో కంటే ఇపుడు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వస్తూండడంతో మరింత స్వేచ్ఛా వాణిజ్యాన్ని ప్రోత్సహించాల్సి ఉంది. ఆ దిశగా కార్మిక చట్టాల సంస్కరణలు చేపట్టాల్సి ఉంది.

పారిశ్రామిక వివాదాల చట్టానికి (ఐడిఏ) రాజస్థాన్ ప్రభుత్వం చేసుకున్న సవరణ క్రారం, కార్మికుల సంఖ్య పెంచుకోవడానికీ, లేదా కుదించుకోవడానికీ కావాల్సిన కార్మిక సంఖ్యను 100 నుండి 300 కు పెరిగింది. అంతేగాక, పనిగంటలు,పనిదినాలు, కనీసవేతనాలు అవసరాలు, ఫ్యాక్టరీల రిజిస్ట్రేషన్స్ వగైరాలలోనూ మార్పులు తీసుకొచ్చింది. ఇంకా, కార్మిక సంఘం ప్రాతినిధ్యాన్ని ఇప్పుడున్న 15శాతాన్ని 30శాతానికి పెంచింది. ఈ చర్యవలన పనిగంటలు ఆదా

**దేవసిస్ మిత్ర,** అర్థశాస్త్ర ఆచార్యుడు, సిరక్యు విశ్వవిద్యాలయం, న్యూయార్క్, అమెరికా. e-mail : dmitra@maxwell.syr.edu

అవుతున్నాయి. అసంఖ్యాకంగా కార్మిక సంఘాలు ఏర్పాటు తగ్గుతుంది. ఆర్థిక వేత్తలు పేర్కొనే మానవ వనరుల పెట్టుబడి ఏర్పాటును ఆరాష్ట్రం అప్రెంటిస్‌షిప్ యాక్టు సవరణ ద్వారా సాధించింది.

కార్మికచట్టం సంస్కరణలు చేపట్టడంలో కేంద్రం చురుకుగా లేకపోవడం వలన ఆభారం రాష్ట్ర ప్రభుత్వాలపై పడుతోంది. కేంద్రం చేసిన అతికొద్ది సంస్కరణలలో ఒకటి. పదహారు కేంద్ర చట్టాల అమలుకు సంబంధించిన రిపోర్ట్సు, ఆయాసంస్థలు ఆన్‌లైన్‌లో సమర్పించుకోవచ్చు అనేది దీని వలన ఏ కార్మాగారాన్ని సందర్శించాలనేది ఆయా ఇన్‌స్పెక్టర్లు నిర్ణయించుకుంటారు. ఫలితంగా ప్రతి కర్మాగారాన్ని సందర్శించి, బాధించే ఇన్‌స్పెక్టర్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. కార్మికులు, కంపెనీ మారినప్పటికీ వారి భవిష్యనిధి వారి ఖాతాలోనే జమ అయ్యే విధంగా సవరించడం జరిగింది. ఫలితంగా కార్మికులు కంపెనీ మారినప్పుడల్లా భవిష్యనిధి ఖాతాను మళ్లీ ప్రారంభించుకోనక్కరలేదు. అప్రెంటిస్‌షిప్ చట్టం సవరణలో నైపుణ్య నిర్మాణంను ప్రోత్సహించింది. ఇటీవల కేంద్ర బడ్జెట్ ప్రతిపాదించే సందర్భంలో కేంద్రమంత్రి అరుణ్‌జైట్లీ నైపుణ్యాల అభివృద్ధి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఇది నైపుణ్యాల వృద్ధికి మరింత ప్రోత్సహిస్తుంది.

**ఆర్థిక ప్రగతిపై కార్మిక సంస్కరణల ప్రభావం**

పైన పేర్కొన్న విధంగా వివిధ రాష్ట్రాలు, రకరాలుగా కేంద్ర కార్మిక చట్టాలను సవరించుకున్నాయి. అంతేగాక ఆయా కేంద్ర చట్టాల అమలు కూడా అన్ని రాష్ట్రాలలో ఒకేవిధంగా లేదు. ఫలితంగా కార్మిక విపణి కొన్ని రాష్ట్రాలలో దుర్వినియోగం అయిపోతోంది బెస్లీ, బర్గెస్ (2004) అనేవారు ఈ విషయంలో తొలి పరిశోధన చేశారు. రిజిస్టరు నికర ఉత్పత్తి, పెట్టుబడి ఉద్యోగుల సంఖ్య ఉత్పాదకత వంటి వాటికి సంబంధించి రాష్ట్రాల వారీగా గణాంకాలను సేకరించారు. వాటి ఆధారంగా కార్మికులకు అనుకూలమైన నిబంధనలతో కుదింపు ప్రతిబింబిస్తుందని వారు తేల్చారు. వస్తు సంబంధ ఉత్పత్తుల్లో తరుగుదల వస్తేతర ఉత్పత్తుల్లో పెరుగుదల కన్పించింది. హసన్, గుప్తా, కుమార్ (2009)ల అధ్యయనం రాష్ట్ర స్థాయిలోనిది వారి అధ్యయనం ప్రకారం కఠిన కార్మిక నిబంధనలున్న రాష్ట్రాలకంటె ఉత్పత్తి తగ్గింది. హసన్, జాండోక్ (2013)ల అధ్యయనం ప్రకారం, కార్మిక చట్టాల నిబంధనలకీ (అవి సరళమా, కఠినమా అన్న తేడా లేకుండా) ఉత్పత్తికీ సంబంధం లేదు. వారు కార్మిక ప్రధాన కంపెనీలపైనే దృష్టి కేంద్రీకరించారు. కార్మికులు బాగా పనిచేస్తే ఉత్పత్తి పెరుగుతుంది. నిబంధనలు ఉత్పత్తిపై ప్రభావం చూపలేవు. వారి పరిశోధనలో తేలిన అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే భారతదేశంలోని వస్త్ర సంబంధిత రంగంలో అధికశాతం క ంపెనీలలో ప్రతిదాంట్లో 9 మందిలోపు పనివారుండగా, అదే చైనా కంపెనీలలో (వస్త్ర సంబంధ) అధికశాతం కంపెనీలలో 2000 మంది దాటి కార్మికులు పనిచేస్తున్నారు.

**కార్మిక చట్టాలు – ప్రపంచీకరణ – సిద్ధాంతాలు, వాస్తవాలు**

కార్మిక చట్టాల కాఠిన్యత మూలంగా భారత దేశంలో ఆయా ఉత్పత్తి సంస్థల ప్రగతి కుంటు పడుతోంది. నైపుణ్యరహిత రంగాలకు చెందిన ఆహారం, ఆహార సంబంధి ఉత్పత్తులు, వస్త్రాలు, గార్మెంట్లు, ఫర్నీచర్ విభాగాలలో గడచిన దశాబ్దాలలో ఉత్పత్తి క్షీణించింది. ఫలితంగా స్థూలజాతీయోత్పత్తిలో వాటి భాగం తగ్గుతూ వస్తోంది. అదేసమయంలో నైపుణ్య ఆధారిత రంగాలైన, ఆటోమోబైల్, పెట్రోలియం, రిఫైనరీ, ఇంజనీరింగ్ వస్తువులు, టెలికమ్యూనికేషన్, ఔషధాలు, బ్యాంకింగ్, సాఫ్ట్‌వేర్ వగైరా రంగాలలో ప్రగతి మేగంగా ఉండి, ఎగుమతులలో వాటి శాతం 41 (1990–91) నుండి 65 (2007–08)కు పెరిగింది. సరళీకరణ, కార్మికుల లభ్యతలో సమృద్ధితనం వంటి ప్రతికూల వాతావరణంలో మరింత కార్మికాను కూలతలను కల్పించవలసి ఉంది. వాస్తవానికి భారతదేశ తన వస్త్ర సంబంధి మార్కెట్ వాటాను బంగ్లాదేశ్, చైనాలకు వదులుకుంటోంది. ముందు పేర్కొన్నట్లుగా చైనా వస్త్ర కంపెనీలలో భారీగా (2000కి పైగా ప్రతి కంపెనీలో) కార్మికులుండగా మన దేశంలో అతిస్వల్పం (9మంది) అత్యంత పేద దేశం, వనరులు చాలినన్ని లేనిది, అవినీతి అధికంగా ఉన్న బంగ్లాదేశ్ కంటే మన దేశ ఉత్పత్తి తక్కువగా ఉండడం ఆశ్చర్యం కాదా! దీనికి ప్రధాన కారణం, మన దేశంలోని కఠినమైన కార్మిక చట్టాలే.

కఠినమైన కార్మిక చట్టాల వలన, ఆయా కంపెనీలు అవసరమైన లేదా సమయానుకూల సాంకేతిక మార్పులు చేసుకోలేకపోతున్నారు. ఈ చట్టాలు ఆయా కంపెనీలను, అధిక సంఖ్యలో కార్మికులను నియమించుకోలేకుండా చేస్తున్నాయి. దరిమిలా అవి కార్మిక ప్రధాన ఉత్పత్తుల నుండి తమ దృష్టిని పెట్టుబడి ప్రధాన ఉత్పత్తుల వైపు సారిస్తున్నాయి. ఈ విధంగా, ఈ చట్టాలు భారతదేశాన్ని విశ్వవాణిజ్య విపణిలో చివరగా ఉండేటట్లు చేస్తున్నాయి. మిత్రా, ఉరల్ (2008)లు తమ అధ్యయనంలో, కఠినతరమైన కార్మిక చట్టాలున్న రాష్ట్రాలకంటె, సరళతరమైన రాష్ట్రాలలో ఉత్పాదకత 33 శాతం అధికంగా ఉందని పేర్కొన్నారు. వారు 15 పెద్ద రాష్ట్రాలకు చెందిన రెండంకెల కార్మికులున్న పరిశ్రమల గణాంకాలను సేకరించి విశ్లేషించారు. వాణిజ్య సరళత కూడా, ఉద్యోగావకాశాలను పెంచుతూ సరళకార్మిక చట్టాల రూప కల్పనకు దారితీస్తుంది.

వాణిజ్యానికీ, కార్మిక చట్టాలు సరళీకరణకు అవినాభావ సంబంధముంది. వస్త్రోత్పత్తి రంగంలో కార్మిక విపణిలోని హెచ్చుతగ్గులు, కఠిన కార్మిక నిబంధనలు, కనీసవేతనాలు, నిరుద్యోగ భృతులు ఇత్యాది వన్నీ పరిగణనలోనికి తీసుకోవాలి. పేపరు, ప్రింటింగ్, తోలు వస్తువులు, రబ్బరు, ప్లాస్టిక్, రసాయనాలు, లోహేతర ఖనిజాలు, ఖనిజోత్పత్తులు, విద్యుత్ పరికరాలు, పెట్రోలియం వంటి రంగాలలో చైనా మనకంటే ముందుండడానికి కారణం, మనం ఆ రంగాలలో పెట్టుబడి ప్రధానంగా ఉత్పత్తి సాగిస్తాం, చైనాలో కార్మిక ప్రధానంగా ఉత్పత్తి సాగుతుంది. మరొక ప్రధానాంశం ఏమంటే కార్మిక విపణిలో నిరుద్యోగ స్థాయి సరళ కార్మిక విధానాలు నిరుద్యోగస్థాయిని తగ్గిస్తాయి. హసన్, మిత్ర, రంజన్, ఆషన్ (2012)ల అధ్యయనం ప్రకారం సరళ కార్మిక విధానాలున్న రాష్ట్రాలలో నిరుద్యోగ సమస్య తగ్గి, దరిమిలా వాణిజ్యం సరళీకరణకు దారి తీసింది. వాణిజ్య సంస్కరణల కారణంగా వేతనాలు పెరిగాయి. ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరిగాయి.

*తరువాయి 11వ పేజీలో...*

ప్రత్యేక వ్యాసం

# భారత దేశంలో ఉచిత న్యాయ సేవ సౌకర్యం

న్యాయ సహాయం పొందటమనేది ప్రతి ఒక్కరికీ ఒక ప్రధానమైన ప్రాథమిక అవసరమే కాదు, హక్కు కూడా! ఈ ఒక్క హక్కు లేకపోతే ఎన్నో మానవ హక్కులకు మనుగడ ఉండదు.

అంతర్జాతీయ పౌర, రాజకీయ హక్కుల నివేదిక లోని అధికరణ 14(3)(d) ప్రకారం "తనని ప్రత్యక్షంగా విచారించే హక్కు, అవసరమైతే తన వాదన వినిపించేందుకు స్వయంగా గానీ, ఎవరైనా అర్హులైన న్యాయవాదులను నియమించుకుని, వారి ద్వారా వినిపించుకునే హక్కు, వివరాలు తెలుసుకునే హక్కు, తనకు న్యాయ పరమైన మద్దతు లేని యెడల తగిన సహాయాన్ని పొందే హక్కు, అదికూడా తాను ఖర్చు భరించలేని పేదరికంలో ఉన్నట్లయితే, మొత్తం ఖర్చును ప్రభుత్వమే భరించి, పూర్తి ఉచితంగా సహాయాన్ని అందించడం" ప్రధానమని వివరిస్తున్నది. ఈ అధికరణం ప్రతి వ్యక్తి యొక్క కనీస హక్కును తెలియచేస్తున్నది. మరోవిధంగా చెప్పాలంటే, న్యాయ సేవ అనేది సమానత్వపు హక్కులో అవిచ్ఛిన్న భాగం. అయితే ఇంతవరకు ఈ న్యాయ సహాయ హక్కును కేవలం క్రిమినల్ కేసులలోనే వినియోగిస్తున్నారు. మన భారత రాజ్యాంగం అయితే న్యాయ సహాయ హక్కును ప్రత్యేకంగా అందించలేదు కానీ, ఆదేశిక సూత్రాలలోని అధికరణం 39–ఏ అసమర్థులైన ప్రతి ఒక్కరికీ న్యాయ సహాయాన్ని అందించాలని పేర్కొంటున్నది. రాజ్యాంగం లోని 39–ఏ అధికరణం ఏమి చెపుతోందంటే, "న్యాయాన్ని పరిరక్షించే విధంగా న్యాయ వ్యవస్థ అందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా ఉండాలి. న్యాయాన్ని ఉచితంగా ఇవ్వగలగాలి. ఏవిధంగానైనా న్యాయాన్ని పొందే హక్కును ఎవరూ కూడా ఏ కారణం చేతనూ కోల్పోకూడదు".

రాజ్యాంగంలోని అధికరణం 21 ప్రజలకు ప్రసాదించిన వ్యక్తి స్వేచ్ఛలో భాగంగానే న్యాయ సహాయం అందరికీ అందాలి. ఎం.హెచ్. హస్కోట్ వెర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో సుప్రీం కోర్టు ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ కేసులో జస్టిస్ కృష్ణ అయ్యర్ తీర్పునిస్తూ, "ఒక నేరస్తుడు జైల్లో ఉన్నట్లయితే, అతను రాజ్యాంగం తనకు ప్రసాదించిన న్యాయాన్ని పొందే హక్కును, అవకాశాన్ని కోల్పోతాడు. ఇలాంటి సమయాల్లో అధికరణం 14, 21, 39–ఏ లను కలిపి చదువుతూ, తగిన న్యాయ సహాయాన్ని అందచేయాలి" అని చెప్పారు.

ఖత్రి వెర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ అనే మరో కేసులో సుప్రీం కోర్టు స్వచ్ఛమైన న్యాయ విధానంలో న్యాయ సహాయం అనేది ఒక అనివార్యమైన విధానమే కాక, అధికరణం 21 లో ఒక అంతర్భాగం కూడా అని వ్యాఖ్యానించింది. పేదలకు వనరుల కొరతను కారణంగా చూపి, లేదా పాలనాపరమైన కారణాలను చూపి ఉచిత న్యాయాన్ని ఏ రాష్ట్రమూ ఇవ్వకుండా ఉండరాదు. రాజ్యాంగ పరంగా అది దాని బాధ్యత. పేదలెవరికైనా సరే, వారు చెల్లించలేని స్థితిలో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం తప్పక ఉచిత న్యాయ సహాయం అందించి తీరాలి. షీలా వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇలాంటి ఉచిత న్యాయ సహాయం అధికరణం 14, 21, 39– ఏ లలో స్వతఃసిద్ధంగా నిబిడీకృతమై ఉన్నదని వ్యాఖ్యానించింది. ఈ కేసులో జస్టిస్ భగవతి తీర్పునిస్తూ, "న్యాయవాదులు తప్పనిసరిగా సమాజంలోని అట్టడుగు వర్గాల వారిని చేరి, వారికి న్యాయంగా ఉచితంగా అందేలా చూడాలనీ, రాజ్యాంగంలోని ఈ సౌకర్యం సరైన వారిని చేరేటట్లు చూడాలని" అన్నారు. ముఖ్యంగా అరెస్ట్ అయినప్పుడు,లేదా ఇలాంటి ఏదైనా సమస్యలో చిక్కుకున్నపుడు వారికి ఏమి చేయాలో తోచదు. ఎవరి వద్దకు వెళ్లాలో కూడా తెలియదు. ఇటువంటి సందర్భంలో వారిని ఆదుకోనట్లయితే, అది న్యాయ దేవతకే మచ్చ అని కూడా ఆయన అన్నారు. మరో కేసు సుఖ్ దాస్ వెర్సెస్ అరుణాచలప్రదేశ్‌లో సుప్రీం కోర్టు మరో అడుగు ముందుకేసి, రాష్ట్రాల ఈ రాజ్యాంగ బాధ్యతను గుర్తు చేస్తూ, విషయానికి ఒక సహకారాత్మక ముగింపునిచ్చింది. ఎవరైనా

---

**మనోజ్‌కుమార్ సిన్హా**, డైరెక్టర్, ఇండియన్ లా ఇన్‌స్టిట్యూట్, న్యూఢిల్లీ. e-mail : manoj_kumarsinha@yahoo.com

వ్యక్తి ఆర్థిక నేరాలకు పాల్పడితే లేదా వ్యభిచారము వంటి అత్యంత హేయమైన నేరానికి పాల్పడితే ఈ ఉచిత న్యాయాన్ని అందించరాదన్న వాదనను ఖండిస్తూ, నేరం నిరూపితమయ్యేవరకూ ప్రతివారూ అమాయకులేననే నానుడిని గుర్తుచేస్తూ,మతిస్థిమితం లేని, లేదా సరైన మానసిక స్థితి లేని వారు ఎవరైనా నేరానికి పాల్పడితే, వారికి ఈ ఉచిత న్యాయ హక్కు ఉంటుందని వ్యాఖ్యానించింది. కనుక, రాజ్యాంగంలోని అధికరణం 21 ప్రకారము న్యాయ సహాయము, వేగవంతమైన విచారణ మానవ హక్కులలో భాగమేనని తేలింది.

**న్యాయ సేవ సహాయ చట్టము**

ఆర్టికల్ 39-ఏ ననుసరించి,న్యాయ సేవ ప్రాధికార చట్టం 1987 రూపు దాల్చింది. న్యాయ సహాయానికి చట్టబద్ధత కల్పించే ఉద్దేశ్యంతో దేశ వ్యాప్తంగా ఈ చట్టాన్ని నవంబర్ 09, 1995 నుండి అమలులోకి తెచ్చారు. తరువాతి నెలలోనే, అనగా డిసెంబర్ 5వ తేదీన జాతీయ న్యాయ సహాయ సేవ ప్రాధికరణ సంస్థ (National Legal Services Authority, NALSA) ఉనికి లోనికి వచ్చింది. ప్రజలకు అందించే న్యాయ సహాయ విధానం ఎలా వుండాలనేది ఈ NALSA నిర్ధారిస్తుంది. జాతీయ, రాష్ట్రాల, జిల్లా మరియు తాలూకా స్థాయిలలో తమ కార్యాలయాలను నెలకొల్పిఈ NALSA పేదలకు భారం లేకుండా సమర్థవంతమైన న్యాయ సహాయాన్ని అందచేస్తుంది. ఈ చట్టం సెక్షన్ 3(2)(a) ప్రకారం జాతీయ స్థాయిలో ఈ సంస్థకు సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి Patron in Chief గానూ, ఒక పదవిలోనున్న లేదా పదవీ విరమణ చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఈ NALSA పని చేస్తుంది. ఇక రాష్ట్ర స్థాయిలో హై కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోను, జిల్లా స్థాయిలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోను పనిచేస్తాయి. ఇక తాలూకా స్థాయిలో ఒక తాలూకా కు గానీ, లేదా కొన్ని తాలూకాలు కలిపి గాని స్థానిక సివిల్ జడ్జ్ నేతృత్వంలో ఈ సంస్థ పనిచేస్తుంది. దీని సేవలను ప్రజాబాహుళ్యంలోకి తీసుకువెళ్లే ఉద్దేశ్యంతో లోక్ అదాలత్ వంటి మేళాలను నిర్వహిస్తుంది. న్యాయస్థానాలలో న్యాయ సహాయాన్ని ఉచితంగా అందించడంతో పాటు, ఈ NALSA సాధారణ ప్రజలకోసం న్యాయ మేళాలను, లోక్ అదాలత్‌లను, ప్రత్యామ్నాయ పరిష్కార వేదికలను నిర్వహిస్తుంది. నిరక్షరాస్యత, అజ్ఞానంతో కూనారిల్లుతున్న పేదలందరినీ చేరడం ఈ సంస్థ ముందున్న అతి పెద్ద సవాలు.

పేదలకు ఉచిత న్యాయాన్ని అందచేసే విధానానికి శాశ్వతత్వాన్ని ఇచ్చే ఈ చట్టం అన్నీ జాతీయ, అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థల ప్రశంసలనూ పొందింది. రాజ్యాంగం ద్వారా ప్రజలకు అందిన ప్రాథమిక హక్కుల పరిరక్షణకు ఇలాంటి సంస్థలు హామీనిస్తున్నాయి. దీని స్ఫూర్తితో ఐక్యరాజ్యసమితి వారు, 2012 వ సంవత్సరంలో "నేర న్యాయ పరిరక్షణ"విధానంలో న్యాయ సహాయానికి ఒక తీర్మానాన్ని ఆమోదించారు. ప్రజలందరికీ సమానన్యాయం అందలంటే ఇలాంటి చర్యలే సరైనవి. ■

*9వ పేజీ తరువాయి ...*

## భారత తయారీ రంగం - కార్మిక చట్టాలు : సంస్కరణల అవసరాలు

(హసన్,మిత్ర, రామస్వామి 2007), వాణిజ్య సరళీకరణ మూలంగా దేశీయోత్పత్తులు, విదేశీ ఉత్పత్తుల నుంచి పోటీని ఎదుర్కొంటున్నాయి. చౌకగా నాణ్యమైన విదేశీ వస్తువులు అందుబాటులోకి వస్తున్నాయి. ఏ విధంగా అయినా జీతాలు పెంచితే, ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. ఫలితంగా వస్తువు ధర పెరుగుతుంది. అనంతరం ఉత్పత్తి పరిమాణం కుదింపునకు గురవుతుంది. అలాగే ఉద్యోగులను కూడా కుదించడం జరుగుతుంది. అందుచేత సాపేక్ష కార్మిక విపణిని దృష్టిలో ఉంచుకుని ముందుకు పోవాలి.

**ముగింపు సూచనలు : విధాన సలహాలు - ఆచరణలు**

మన దేశంలో ఉన్న కార్మిక చట్టాలు కాలం చెల్లినవి. కఠినతరమైనవి. ఇవి వస్తు ఉత్పత్తి రంగంపై వ్యతిరేక ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆయా కార్మిక ప్రధాన రంగాలు, తరుగుతున్నాయి లేదా నష్టాలను చవిచూస్తున్నాయి. దరిమిలా ఆయా వ్యాపార వేత్తలు పెట్టుబడి ఆధారిత రంగాలవైపు దృష్టి సారిస్తున్నారు. అంతేగాక ఇవి తాత్కాలిక / ఒప్పంద కార్మికుల్ని నియమించుకునేటట్లు చేస్తున్నాయి. అందువలన ఆయా కార్మికులలో నేర్చుకోవాలనే తపన గాని నైపుణ్యాలు పెంచుకోవలసిన అవసరంగాని ఉండటం లేదు. ఈ విధంగా భారతదేశంలోని వస్త్ర సంబంధి పరిశ్రమలు, వస్తూత్పత్తి సంబంధిత పరిశ్రమలు వంటి కార్మిక ప్రధాన పరిశ్రమలు నష్టాలపాలవుతున్నాయి. అదేసమయంలో చైనా, బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాలలో ఆ రంగాల పరిశ్రమలు లాభాలలో దూసుకెళు తున్నాయి. కారణం అక్కడి కార్మిక చట్టాలు చాలా సరళతరం.

భారతదేశంలోని అశేష కార్మిక వర్గానికి మెరుగైన ఉపాధి కల్పనకై కార్మిక ఆధారిత ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించాలి. మరో వైపు సేవారంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. పరిమిత సంఖ్యలోనే విద్యాధికులు లభిస్తారు కాబట్టి ఆరంగం నిరంతరాయంగా ముందుకు పోలేదు. కార్మిక శక్తిని ఆ రంగానికి బదిలీ /రూపాంతరం చేయాలి. సరళమైన కార్మిక చట్టాల వలనే అది సాధ్యమవుతుంది.

ఏరకమైన కార్మిక సంస్కరణలు అవసరం? పారిశ్రామిక వివాదాల చట్టం (ఐడిఎ) ను రాజస్థాన్‌లో సవరించినట్లుగా (సంఖ్యను 100 నుండి 300కు ఆసంఖ్యను మరింత పెంచాలి. ఆ చట్టంలోని చాప్టర్ -విబిని దాటి ముందుకు పోయేవిధంగా ఉండాలి. Industrial Employment Act (Standing Orders) ను ఆధునీకరించాలి. కార్మికుడి అర్హతకు తగిన విభాగానికి బదిలీ చేసే విధంగా ఉండాలి. అసంఖ్యాక ట్రేడ్‌యూనియన్ల ఏర్పాటును నిరోధించాలి. వాటి వలన పారిశ్రామిక అశాంతి పెరిగి ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతుంది. నూతనంగా ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్ ద్వారా ఆయా పరిశ్రమలు తాముగా తమ నివేదికలను సమర్పించుకొనే విధానం వలన ఇన్‌స్పెక్టర్ల రాజ్యానికి స్వస్తిపలకాలి. కార్మిక సంఘాలను రాజకీయ దృష్టితో కొలవరాదు. కార్మిక విధానాలను క్రమంగా సరళీకృతం చేయడం, సదరు సంస్కరణల వలన తాము ఇతోధికంగా లబ్ది పొందుతున్నామన్న నమ్మకాన్ని కార్మికలోకంలో కలిగించగలగాలి ■

# తయారీరంగ వృద్ధి, పోటీ మరియు సవాళ్ళు

ఆర్థికవృద్ధి యొక్క ముఖ్యమైన అవసరం పారిశ్రామీకీకరణ అని ఈనాటి అభివృద్ధి చెందిన దేశాల చారిత్రాత్మక అనుభవం సూచిస్తుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలు 1990వ సంవత్సరం నుండి తయారీ రంగం పెరుగుదల ఇదివరకు కంటే క్లిష్టంగా మారింది. తయారీ రంగపు విద్య మరియు రాబడి రంగం మధ్య ఆసక్తికర అంతరాల ప్రభావాలను కనుగొన్నారు. డెల్లాస్ మరియు కౌబీ (2001)లు ఆర్థిక అభివృద్ధి ప్రారంభదశ శ్రామిక పారిశ్రామికీకరణ ఒక ప్రధాన అంశంగా వాదిస్తారు. వారు కార్మికశక్తిపైగల పెట్టుబడి ప్రభావం గురించి నొక్కి చెప్పారు. ఇటీవలి వాదనలు కూడా పారిశ్రామికీకరణపైనే వినిపిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో విజయానికి కారణం ఉపాధి పారిశ్రామిక విధానాలు.

ప్రపంచీకరణ పెరుగుదల విస్తరించేందుకు దేశాలపై ఒత్తిడి పెరిగింది. అభివృద్ధి ఆధారిత వ్యూహాలు, ఎఫ్‌డిఐలు ద్వారా వచ్చే పెట్టుబడి చైతన్యంతో పాటు సాంకేతిక బదిలీ అనేది ఒక పెద్దమార్గంలో దత్తత తీసుకోబడింది. సాంకేతిక బదిలీకి అనుకూలంగా ఏదైతే ఇష్టబడుతుందో అది ఒక చక్రంలాంటిది. అది ఇప్పటికీ దత్తత తీసుకోబడింది. దేశాలకు సమర్థవంతమైన ధర అవసరమైనా కొత్తగా కనిపెట్టాల్సిన అవసరం లేదు. పారిశ్రామిక రంగంలో మందకోడిగా ఉన్న ఉద్యోగ పెరుగుదలకు గల ముఖ్యకారణాలు విదేశాల నుండి పెట్టుబడి, సాంకేతిక నైపుణ్యం వంటివి దిగుమతి చేసుకుంటున్నారు. కొత్త నైపుణ్యం అనగా ప్రాథమిక పెట్టుబడి సాంకేతికత మరియు నైపుణ్యం గల సాంకేతికత దిగుమతి చేసుకోవడం ద్వారా నైపుణ్యంగల కార్మికులకు డిమాండ్ పెరిగి నైపుణ్యం లేని వారికి తగ్గింది.

కార్మిక మార్కెట్ అనేది నిబంధనలపై ఆధారపడుతుంది అనే మరో వాదన కూడా వినిపిస్తోంది. భారతదేశంలో కార్మిక శాసనాలు చాలా పురాతమైనది మరియు శ్రామికశోషణ జరగడానికి అనుకూలంగా ఉంటుందని సాధారణంగా ప్రణాళిక రచయితలు నమ్ముతారు. కార్మిక మార్కెట్ అనుకూలత లేమి కారణంగా ఆర్థిక వృద్ధి మరియు ఉద్యోగతరంలో స్థిరమైన పద్ధతిలో ప్రేరణ సంపాదించలేకపోయింది. దీనికి గల కారణం ప్రపంచీకరణ మరియు రెండవది మరియు ముఖ్యమైన ఉదాహరణ విజయవంతమైన వాణిజ్య ప్రాంతంగా ఇతర సంస్కరణలు, కార్మిక మార్కెట్ సంస్కరణలు అనేది ముఖ్యమైన కనీసావసరాలుగా పరిగణించడం జరిగింది విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కార్మిక మార్కెట్లు అనేది ధృడమైన పనిసాధనాలు, వేతనాలు, నియామకాలు మరియు తీసివేసే విధానాలు మొదలగు కారణాలన్నీ ఇప్పటికే ఉన్న కార్మికులను తప్పుపడుతుందన్న కోణంలో వీక్షిస్తున్నారు. భూమిని పొందడం, నిర్మాణ రంగం, నైపుణ్యం గల కార్మికదళం వంటివి ముఖ్యంగా పెట్టుబడిని ప్రభావితం చేసే ఇతర కారణాలు. ముఖ్యంగా వినిపిస్తున్న మూడవ వాదన ఏంటంటే సరఫరా వైపు నుండి నైపుణ్యం కొరత, పెద్ద విభాగాలలో కార్మికశక్తికి స్వల్ప ఉద్యోగిత ప్రణాళిక ఆలోచనా విధానంలో ఉద్యోగిత అభివృద్ధి అనేది ఒక ముఖ్య ఆలోచన. దీనికోసం నైపుణ్య నిర్మాణం అనేది ఒక ముఖ్య కనీసావసరం. నాణ్యమైన విద్య మరియు నైపుణ్య శిక్షణ ఇవ్వడంలో సంస్థల భాగస్వామ్యం ఉండాలి. అలాంటి సాంకేతిక సంస్థలు ముఖ్యంగా ఏవైతే డిప్లొమాలో డిగ్రీలు ఇస్తాయో అవి తక్కువ సంఖ్యలో ఉన్నాయి. వీటిని పెంచడంలో ప్రభుత్వపు చొరవ మరియు కీలకపాత్ర అవసరం. నైపుణ్య అసమానతలు తొలగించడానికి ఉద్యోగశిక్షణ అనేది ముఖ్యమైన మార్గం.

---

**అరూప్ మిత్రా**, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్, ఢిల్లీ. e-mail : aurup@iegindia.org

వచ్చే దశాబ్దకాలం గురించి తెలుసుకోవాల్సింది ఏంటంటే నైపుణ్యంలో డిగ్రీ మరియు అర్హతతో భారతదేశంలో పెద్ద మొత్తంలో ఉన్న జనాభాకు కావాల్సిన ఉద్యోగావకాశాలను సృష్టించాల్సి ఉంది. భారత ఆర్థిక వృద్ధి యొక్క ఆలోచనావిధానంలో తయారీ రంగం పెరుగుదల అనేది ముఖ్యమైనది. అభివృద్ధి చెందుతున్న భారత తయారీ రంగం లక్ష్యాలు నిజమైన సామర్థ్యాన్ని ఈ విధంగా ప్రతిబింబిస్తాయి. తయారీ రంగం వేగవంతంగా పెరగడానికి అనుకూల వాతావరణాన్ని ప్రారంభించారు. పైన వివరించిన విధంగా పారిశ్రామిక ఉద్యోగిత ప్రణాళికల మీద దృష్టిసారించి వాటి అవసరాలను గుర్తించడమే, నిజానికి ఉద్యోగఅవకాశాలు పెద్దతరహా పరిశ్రమల్లో సృష్టించలేరు.

ప్రపంచయుద్ధం మరియు పెద్దమొత్తంలో ఉద్యోగనష్టం నేపథ్యంలో సరైన అడుగు వేయకపోతే భారత పరిస్థితి చాలా ఘోరంగా ఉండేది. ఈ పరిస్థితిలో జాతీయ తయారీ రంగం విధానం (ఎన్ఎంపి) దశాబ్దకాలంలో 100 మిలియన్ల ఉద్యోగాలను సృష్టిస్తానని మరియు దేశ జీడీపీని25శాతం వృద్ధి చేస్తామని వాగ్దానం చేసింది. డిమాండ్ ఉండగలదన్న నేపథ్యంలో మరియు ధరల పెరుగుదలలు అనేవి భారతదేశంలో తయారీ రంగం యొక్క తలరాతను మరియు మొత్తం ఆర్థిక స్థితిని మారుస్తాయని నిపుణుల నమ్మకం. ఇది జాతీయ తయారీరంగ పెట్టుబడి జోన్ (ఎన్ఐఎంజడ్) యొక్క ఊహాపూర్వక సృష్టి. ప్రపంచస్థాయి అవస్థాపన మరియు నీటి సౌకర్యాలు తగినంతగా ఉన్న వ్యవసాయేతర భూమి మరియు రాష్ట్ర ప్రభుత్వపు భాగస్వామ్యంతో కలిసి ఎన్ఐఎంజడ్ పనిచేస్తుంది. ఇది కార్మిక మార్కెట్‌లో నవ్యత ఉద్యోగులు చేరడం మరియు తొలగిపోవడంలో పూర్తి స్వాతంత్ర్యాన్ని కల్పించింది. ఇది అస్తమించే పారిశ్రామిక యూనిట్లకు ఒక సరళమైన మార్గంలో నిష్క్రమించడాన్ని అనుమతిస్తుంది. అదే సమయంలో ఫ్లెక్సిబిలిటీ పేరుతో శ్రామిక హక్కులను తప్పించుకునే వాళ్ళతో శ్రామికుల కోసం వారి హక్కులకోసం పోరాడుతుంది.

తయారీరంగం యొక్క ముఖ్యలక్షణం ఏంటంటే చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలకు ఫైనాన్స్ మరియు అభివృద్ధి పరంగా ప్రోత్సాహకాలు అందించడం చేస్తుంది. అయితే మొత్తం మీద ఈ విధానం తయారీరంగం వాటా దేశ జీడీపీలో 16శాతం నుండి 25శాతంకు పెంచడానికి ప్రతిజ్ఞపూనింది. ఏది ఏమైనప్పటికీ జాతీయ తయారీ అసంఘటిత రంగంలో ఉద్యోగ సామర్థ్యం గురించి మరియు ఆ రంగంలో నాణ్యమైన ఉద్యోగితా సామర్థ్యాన్ని సృష్టించడానికి ఉపయోగపడుతుంది. చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలకు ఒక కొత్త విప్లవాన్ని సృష్టించడానికి సాంకేతిక ఫైనాన్సింగ్ మరియు నైపుణ్యమైన శ్రామికులు అవసరం. కార్మిక విభాగాలు అనగా ఆహార శుద్ధి దుస్తులు, తోలు మరియు పాదరక్షకాలు వంటి చిన్న మధ్యతరహా పరిశ్రమలు 60శాతం కన్నా ఎక్కువ భాగం ఇచ్చింది.

నిర్మాణ రంగం కొరత, శక్తి సరఫరాలో అవరోధాలు ఎగుమతి పెరుగుదలలో నిదానం మరియు శ్రామిక ప్రోత్సాహం ఎగుమతి సరుకుల విభాగంలో పేలవమైన ప్రదర్శన, సరైన సాంకేతిక అభివృద్ధి మరియు కనిపెట్టడంలో కొరత, ఉద్యోగిత, మరియు అభివృద్ధిని ఆటంకపరచడం లేదా విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో అక్కడ నిస్సందేహపు కఠిన అధికారిక నిబంధనలు చాలా అవసరం.

ఆర్థిక పెరుగుదలకు ఎగుమతులు అనేవి అపారమైన ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. విదేశీ మారకద్రవ్య ఆదాయం పెంచుకోవడానికి మరియు అదే సమయంలో దేశీయంగా డిమాండ్ ఉత్పత్తి వస్తువులు పెరిగే ఎగుమతుల వద్ద కలుస్తాయి. సేవల ఎగుమతి నైపుణ్యంలేని పనిసామర్థ్యానికి మరింతగా దోహదం చేయలేదు. అందువలన నిర్మాణ రంగపు ఎగుమతి పెరుగుదల ఫలితంలో కలుస్తుంది.

శ్రామిక ప్రోత్సాహం వస్తువుల ఫలితం ఉత్పత్తిని పెంచడంలో ఉద్యోగావకాశాలు వ్యవసాయ రంగం నుండి నిర్మాణ రంగానికి బదిలీ అవుతుంది. కార్మికులలో తక్కువ నైపుణ్యం కారణంగా శ్రామిక రంగం నుండి ఉత్పత్తి సేవలకు బదిలీ తక్కువగా ఉంటుంది. ఇంకోవైపు నిర్మాణ రంగంలో కార్మిక శోషణ, డిమాండ్ వస్తువుల పెరుగుదల వలన పెరుగుతుంది. కాని దీని వలన వేతనాలు పెరగవు. ఉత్పత్తి పెరిగినపుడే వేతనాలు కూడా ఎక్కువగా పెరుగుతాయి. దీనికోసం పెట్టుబడి మరియు సాంకేతిక రంగాలలో పురోగతి అవసరం. అధ్యయనాలు చెపుతున్నది ఏంటంటే ఆవిష్కరణలు అనేవి అన్ని వేళల్లో ఉత్పత్తిని పెంచడంలో ఉపయోగపడవు. కొన్నిసార్లు ఉద్యోగితను తగ్గించినా కూడా మిగిలిన విషయాల పెరుగుదలకు అవకాశం ఉంది. ఇదిలా ఉండగా పెద్ద తరహా పరిశ్రమలో నూతన సాంకేతికత వస్తున్నది. మరియు అత్యవసరమైన దేశంలో కొత్తవి చాలా యూనిట్లు స్థూల స్థాయిలో రావడానికి అవకాశం ఉంది. ఈ మొత్తం ప్రక్రియ ఉద్యోగితా సానుకూలతకు ప్రభావం చూపుతున్నది.

ఇతర విషయాలు ఎక్కువ విలువగల ఉత్పత్తులకు సంబంధించింది. కార్మిక ఇంటెన్సివ్ ఉన్న అధిక ధరల గల ఉత్పత్తుల చాలా ఉన్నాయి. అటువంటి ఉత్పత్తుల ఉత్పత్తి తక్కువగా జరుగుతుంది. వాటి ధర మాత్రం ఎక్కువగా ఉంటుంది. అటువంటి ఉత్పత్తి, వస్తువులు పశ్చిమదేశాల వారి అభిరుచికి తగినట్టుగా తయారవుతాయి. ఇటువంటి ఉత్పత్తులు ఇటు ఉద్యోగితపైన అటు విదేశీ మారక ఆదాయాలపైన అనుకూల ప్రభావం చూపుతుంది. (ఉదా: సిల్క్ దుస్తులు).

భారతదేశపు ఎగుమతిలో ప్రధానమైన వస్తువులు ఏంటంటే : నిర్మాణరంగం (64.7శాతం), పెట్రోలియం మరియు ముడిసరుకులు

(20.1శాతం), వ్యవసాయసంబంధ రంగం (13.8శాతం) మరియు బొగ్గు మరియు ఖనిజాలు (1.8శాతం) మరియు బొగ్గు మరియు ఖనిజాల (1.8శాతంగా) 2013-14 సంవత్సరానికి గాను ఉన్నవి. భారతదేశపు తయారీ ఎగుమతులు ప్రపంచపు ఎగుమతులతో స్థిరమైన వృద్ధిలేదు. వివిధ దేశాల ఎగుమతులతో పోటీ పడలేకపోతుంది. ఉదా: భారతదేశపు దుస్తుల ఎగుమతి బంగ్లాదేశ్ నుండి పోటీ ఎదుర్కొంటుంది. చిన్న వస్తువు అనగా టేబుల్ లైనెన్ మరియు టవల్ వంటి చిన్న వస్తువులు మినహాయించి పత్తి వంటి ముడిసరుకులు ఎగుమతులు చైనా మరియు బంగ్లాదేశ్ వంట ఇదేశాల నుండి తీవ్రపోటీని ఎదుర్కొంటుంది.

2004-05 మధ్యంతర బడ్జెట్ ప్రకారం 1990లో ఉన్న ధరల నిర్మాణం 128శాతం 224శాతానికి క్షీణించింది. భ్యూరీ ఏవరేజ్ డ్యూటీ రేట్లు 72.5శాతం నుండి 18.2శాతానికి క్షీణించింది. భారీ సగటు డ్యూటీ రేట్లు 72.5శాతం నుండి 18.2శాతానికి క్షీణించింది. సగటు డ్యూటీ రేట్లు క్షీణిస్తున్నప్పటికీ 2004-05 సంవత్సరానికి గాను పెద్దమొత్తంలో టారిఫ్ రేట్లు, 0శాతం నుండి 100శాతానికి వరకు కొనసాగుతున్నాయి. 2004-05 సంవత్సరంలో కాఫీ, టీ, ఆల్కహాల్ సంబంధ వస్తువులు, పెర్ఫ్యూమ్‌లు, పంచదార సరుకులు, ద్రాక్షపళ్లు మరియు జ్యూస్‌లు, మోటార్‌కార్లు, మరియు మోటార్ సైకిళ్ళు వరకు కొనసాగుతున్నాయి. 2004-05 సంవత్సరానికి గాను పెద్ద మొత్తంలో టారిఫ్ రేట్లు 100శాతం వరకు కొనసాగుతున్నాయి. 2004-05 సంవత్సరంలో కాఫీ, టీ, ఆల్కహాల్ సంబంధ వస్తువులు, పెర్ఫ్యూమ్‌లు పంచదార, ద్రాక్షపళ్లు మరియు జ్యూస్‌లు, మోటార్ కార్లు, మరియు మోటార్ సైకిళ్ళు వంటి కొనదగిన వస్తువులు స్థాయి 100శాతం మరియు అంతకన్నా ఎక్కువగా ఉంది. తరువాత కాలంలో దిగుమతి టారిఫ్ దిగివచ్చాయి. 2010 సంవత్సరానికి గాను శక్తి ఉత్పాదక జనరేటర్ల సామాగ్రి, ఆఫీస్ యంత్రాలు మరియు ఆటోమేటిక్ డేటా ప్రాసెసింగ్ మిషన్, టెలికం సామాగ్రి, విద్యుత్‌సామాగ్రి మరియు రవాణా సరుకులు మరియు ఎంఎఫ్ఎన్ టారిఫ్ ప్రొఫైనల్ వేరే దేశాలలో పొల్చదగినదిగా ఉంది. భారతీయ ఎగుమతిదారులు లెటర్ ఆఫ్ క్రెడిట్, ప్రూఫ్ కాపీ, అడ్వాన్స్ పేమెంట్ పొల్చదగినదిగా ఉంది. భారతీయ ఎగుమతిదారులు లెటర్ ఆఫ్ క్రెడిట్, ప్రూఫ్ కాపీ అడ్వాన్స్ పేమెంట్, అప్లికేషన్ ఫామ్ ప్రింట్ అవుట్, ఫారిన్ ఇన్‌వార్డ్ రెమిటెన్స్ సర్టిఫికెట్ వంటివి భారతీయ ఎగుమతులకు ముఖ్యమైన సవాళ్ళు.

యాంటీ డంపింగ్ కూడా భారతీయ వాణిజ్యాన్ని దెబ్బతీసింది. 1995 సంవత్సరం నుండి 2010 జూన్ వరకు 90 యాంటి డంపింగ్‌లకు గాను 22 రసాయనాలకు, 19 ప్లాస్టిక్‌లకు, 11 వ్వస్త్రాలకు, 26 మెటల్ వస్తువులకు (ముఖ్యంగా ఇనుము మరియు స్టీల్) వస్తువులకుగాను ఈ ఏరియాలో భారతదేశం తులనాత్మక ప్రయోజనాన్ని పొందింది.

2009లో ఫారిన్ ట్రేడ్ పాలసీ ప్రపంచవ్యాప్తంగా ఎగుమతులు తగ్గుతాయని ప్రకటించింది. (ట్రేడ్ పాలసీ రివ్యూ రిపోర్టు బై ఇండియా - 2011) వస్త్రాలు, తోళ్ళు, చేనేత తయారీలు మొదలగు ఇంటెన్సివ్ విభాగాల్లో 2020 నాటికి ప్రపంచపు వాణిజ్యంలో భారతదేశపు వాటా రెట్టింపు ఉంటుందని నొక్కి చెప్పారు. ఇటువంటి నాణ్యమైన ఉత్పత్తులకు ప్రత్యేకమైన తయారీ పెద్దస్థాయిలో కావాలి. 2007-08 నుండి భారతీయ ఎగుమతుల నిర్దేశాత్మక నమూనా మారలేదు. టాప్ 15 వాణిజ్య భాగస్వాముల 60శాతం వాటాను పట్టుకొని కొనసాగిస్తున్నారు.

2009లో ఎగుమతుల లావాదేవీ వ్యయాలు మరియు సమస్యలను చర్చించడానికిగాను ఒక టాస్క్‌ఫోర్స్‌ను నియమించింది. ఇందులో సుమారు 44 అంశాలు వాణిజ్య లావాదేవీలకు సంబంధించినవి గుర్తించారు. వాటిలో 21 అంశాలు ఇప్పటికే చేరుకుంది. (ట్రేడ్ పాలసీ రివ్యూ రిపోర్టు బై ఇండియా (2011)

మొత్తం కారక ఉత్పాదకత అభివృద్ధి సరైన పద్దతిలో పెరగాల్సి ఉంది. ముఖ్యంగా ఎక్కువ ఎగుమతి, పొటన్షియాలిటీని కలిగి ఉన్న పరిశ్రమలు లేదా మొత్తం ఆర్థిక వృద్ధిలో ఎగుమతులు పెంచాల్సి ఉందో అవి పెంచడం. టిఎఫ్‌పిజి లేకుండా భారతీయ ఉత్పత్తుల పోటీని విస్తరించలేదు. టిఎఫ్‌పిజి యొక్క ముఖ్యమైన నిర్మాణాలు (భౌతిక ఆర్థిక మరియు సామాజిక) మరియు ఐసిటి యూనిట్ల అందుబాటు ముఖ్యంగా చిన్న మరియు సూక్ష్మమైన వాటిలో ఉత్పాదకత మరియు మొత్తం ఉత్పాదకతను పొందగలరు. భారతీయ సరుకుల పోటీ మెరుగుపరచడానికి సార్వజనీన ప్రయోజనాలు అవసరం. సార్వజనీన ప్రయోజనాలు విలువ అవి ఉత్పాదక పెరుగుదలలో అనునయించడానికి అవసరం అవుతాయి.

నిర్మాణ కార్యక్రమాల సమూహాలు సృష్టించడానికి పాతప్రధాన కేంద్రాలు సంతృప్తికరస్థాయికి చేరుకోవడానికి కొత్త పద్ధతులు సృష్టించాలి, దీనిలో ప్రజాపెట్టుబడి ముఖ్యమైనది. పరిశ్రమల ప్రాదేశిక విధి ఎక్కడైతే పట్టణీకరణ నిదానంగా ఉందో అక్కడ కొత్త సమూహాలను పెంచాలి. వ్యయప్రయోజనాలు నూతన పద్ధతుల ద్వారా పొందవచ్చు. మొత్తం భారతీయ తయారీ ఎగుమతుల ఉత్పత్తి సవాళ్ళను అధిగమించలేము. కాని సమ్మిళిత వృద్ధిని అనుభవించాలి. పరిష్కార మార్గాల మొత్తం అంశం ఆధార ఉత్పాదక వృద్ధి (టిఎఫ్‌పిజి) కారణంగా ఎగుమతుల తయారీ విస్తరించింది. ■

# భారత తయారీ రంగానికి సుస్థిరత, నవకల్పనల ఆవశ్యకత

**పరిచయం**

మానవాళి మనుగడకు వాతావరణ మార్పులు పెను ముప్పు తెచ్చిపెట్టేవిగా అంతర్జాతీయ శక్తి వనరుల సంస్థ (ఐఈఏ), మిలీనియం ఎకో సిస్టమ్ అసెస్‌మెంట్ (ఎమ్ఏ), వాతావరణ మార్పులపై అంతర్ ప్రభుత్వ వేదిక (ఐపీసీసీ) వంటి స్వతంత్ర్య సంస్థలు హెచ్చరిస్తూ ఉంటాయి. దీనికి ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అనేకానేక మానవీయ కార్యకలాపాల వలన విడుదలయ్యే గ్రీన్ హౌస్ వాయువులు అత్యంత ప్రమాదకారకాలుగా తేల్చాయి. నిజం చెప్పాలంటే, విస్తారమైన కోస్తా తీరం, అత్యధిక జనాభాతో నిండు కుండలా అలరారే భారతదేశానికి ప్రతికూల వాతావరణ మార్పుల కారణంగా ప్రకృతి వనరుల లభ్యత క్షీణించి, దేశ పౌరులపై దుష్ప్రభావాలు ప్రసరిస్తాయని హెచ్చరిస్తున్నాయి. పారిశ్రామిక విప్లవారంభం నుంచి కూడా మానవ కార్యకలాపం అయిన తయారీ పరిశ్రమ పారిశ్రామిక దేశాలకే కాకుండా ఇటీవల కాలంలో ఆవిర్భవిస్తున్న భారత్, చైనా వంటి మార్కెట్లకు కూడా వెన్నుముకగా మారిపోయింది. ఈ సరికొత్తగా మార్కెట్లలో ప్రపంచీకరణ కారణంగా తయారీ పరిశ్రమ కార్యకలాపాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి, అభివృద్ధి చెందిన దేశాలకు చెందిన ప్రధాన కంపెనీలకు అనుబంధంగా ఉన్న పరిశ్రమలకు కూడా స్థానం లభిస్తోంది. భారత్, చైనా వంటి మార్గంలో ఇప్పటికే విస్తారంగా ఉన్న తయారీ పరిశ్రమకి ఈ అవుట్ సోర్సింగ్ తయారీ కార్యకలాపాలు అదనంగా విలువను జోడిస్తున్నాయి.

భారతీయ తయారీ రంగం 2012లో అంతర్జాతీయ ఉత్పత్తిలో ఒక శాతాన్ని దాటిపోయి, 2014లో దేశీయ జీడీపీలో 15 శాతం వాటాను ఆక్రమించింది. రానున్న సమీపకాలంలో తయరీ రంగం దేశ జీడీపీ వృద్ధికి గణనీయ స్థాయిలో తోడ్పడనుంది. అందుకని, భారతీయ తయారీ పరిశ్రమదారులు సుస్థిరతను నెలకొల్పుకోవాల్సి ఉంటుంది. అందుకోసమే చైనాతో పాటు భారతదేశం కూడానూ గ్రీన్ హౌస్ వాయువులను వెదజల్లే దేశాల్లో అగ్రభాగాన ఉండడం చేత కొంత నియంత్రణ అవసరమవుతోంది. సమీప భవిష్యత్‌లో కూడా ఈ దేశాల్లో గ్రీన్ హౌస్ వాయువుల ఉత్పత్తి అధికంగా కొనసాగే ప్రమాదం ఉండడంతో ప్రభుత్వాలే రంగంలోకి దిగి కార్బన్ వాయువులను కట్టడి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇదే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్‌లో సుస్థిర స్థానం సంపాదించుకోవడానికి తగిన స్థాయిలో నాణ్యమైన, విశ్వసనీయమైన వస్తూత్పత్తి అవసరం అవుతుంది. అందుచేత, సుస్థిరత ఆధారమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని, సేవలను సముపార్జించుకుంటూ ముందుకెళ్లడం ద్వారా తన ప్రత్యర్థుల కన్నా భారత్‌దే పై చేయిగా ఉంటుందని చెప్పక తప్పదు.

**సుస్థిరత, మేక్ ఇండియా!**

సుస్థిరత గురించి ప్రత్యేకించి చెప్పాలంటే సుస్థిరమైన అభివృద్ధి అన్నది అన్ని రంగాల్లోనూ పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని సాధించాలి. వాతావరణంలో మార్పులు, వనరుల కొరత, ఉదాహరణకు నీరు, కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఈ సుస్థిరత భావను కేంద్రంగా చేసుకొని చేస్తున్న కృషి ముఖ్యోద్దేశ్యమంతానూ ఈ భూగోళం సకల సమృద్ధితో తులతూగాలన్నదే! సుస్థిర అభివృద్ధి అన్నది సురక్షితంగా ఉండాలి తప్ప వాడి పడేసే విధంగా ఉండరాదు. అందుకోసం చక్కటి నాణ్యమైన ఉత్పత్తులు, సేవల ద్వారా సాంఘిక జీవన స్థాయిని మెరుగు పరుస్తూ, పర్యావరణంపై దుష్ప్రభావాన్ని కలిగించే విసర్జిత పారిశ్రామిక ఉత్పత్తులను పునర్ వినియోగంలోకి తీసుకొని రావడం అవసరం. ఈ వాడిసి పడే ధోరణిని అనేక సంవత్సరాలుగా అవలంభించడం ద్వారా పారిశ్రామిక ఉత్పత్తుల వినిమయం పూర్తి అయిన తరువాత విసర్జిస్తున్నారన్నదాన్ని గుర్తెరగాలి. భారతీయ తయారీ రంగం మెరుగ్గా ఉండడానికి సుస్థిర అభివృద్ధిలో ఎన్నో సానుకూల అంశాలున్నాయి.

---

**బాలకృష్ణ సి.రావు**, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ డిజైన్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ–మద్రాసు, చెన్నై. e-mail : balkrish@iitm.ac.in

సుస్థిరతా నియమాలకు అనుగుణంగా భారతీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించడానికి తద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోడీ నినాదమైన "మేక్ ఇన్ ఇండియా"ను సాకారం చేయడానికి సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి ఉండగా దీన్ని సాధించడం ద్వారా అంతర్జాతీయ పోటీలో నిజమైన పోటీదారుగా ఆధునిక భారతీయ తయారీ రంగం, మౌలిక సౌకర్యాల కల్పనా రంగం బలోపేతం అవుతాయి. చైనా వంటి ఆవిర్భవిస్తున్న, శరవేగంగా పారిశ్రామిక పోటీదారు అయిన దేశాలకు, అదే సమయంలో పారిశ్రామిక దేశంగా ఉన్న జర్మనీ వంటి దేశాలకు వాతావరణ మార్పులకు లోబడి, పర్యావరణ నిబంధనలకనుగుణంగా సురక్షిత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే విద్యుత్ పథకం అనేక తయారీ రంగాల్లో అమలు చేయడం అవసరం. ఇలాంటి సస్య సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంభించడం ద్వారా భవిష్యత్‌లో తలెత్తే భౌగోళిక సమస్యలు పరిష్కారం అవుతూ అదే సమయంలో పర్యావరణానికి లోబడిన అత్యుత్తమ తయారీ ఉత్పత్తులు, పరికరాల సృష్టి సాకారం అవుతుంది. అదే సమయంలో ఈ దేశాల్లో ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వృద్ధి చేసే పోటీ కూడా పెరుగుతుంది. దీంతో తయారీ రంగ సామర్థ్యం వృద్ధి చెంది తత్ఫలితంగా ఉత్పత్తి వ్యయం కూడా తక్కువ స్థాయిలో ఉండడంతో లాభార్జన పెరుగుతుంది. అందువలన సురక్షిత సాంకేతిక తయారీ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడం పర్యావరణ ముప్పు నుంచి ముందుగానే తప్పించుకోవడం మరీ ముఖ్యంగా భారత్ వంటి దేశాలకు అత్యవసరం. భారతీయ తయారీ రంగాన్ని విజయవంతంగా సుస్థిరత క్రమంలోకి ప్రవేశపెట్టడం ద్వారా విమానయాన రంగం, ఆరోగ్య సంరక్షణ నుంచి ఆటోమేటివ్ రంగాల వరకు పరిపుష్టమైన విడిభాగాల తయరీకి దోహదపడే అత్యాధునిక యంత్ర పరికరాలు, వినూత్న ప్రక్రియల అభివృద్ధి సాధ్యమవుతుంది. ఇక ప్రత్యేకించి భారతీయ యంత్ర పరికరాల పరిశ్రమ ఇలాంటి మహాద్భుతమైన పర్యావరణ అనుకూల అవకాశాన్ని కోల్పోకుండా తద్వారా తయారీ రంగ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసుకోవాలి. సుస్థిర తయారీ రంగ భావన ద్వారా సైన్సు, ఇంజనీరింగ్ రంగాల్లో పరిశోధన, అభివృద్ధిని సాధించి నాణ్యమైన ఉత్పత్తులు, అదే సమయంలో పర్యావరణ ప్రభావాన్ని తగ్గించే రెండు లక్ష్యాలను ఒకేసారి సాధించడానికి వీలవుతుంది. తత్ఫలితంగా సాంకేతిక రంగంలో అంతర్జాతీయ పోటీలో ముందు భాగాన ఉండడంతో పాటు సుస్థిరమైన తయారీ రంగం వివిధ నైపుణ్యం ఉన్న పనివారికి అమేయమైన ఉపాధి అవకాశాలను కల్పిస్తూ, అద్భుతమైన మేధో సంపత్తిని సాధించడం ద్వారా ఇతర దేశాలు మనపైనే ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుంది. చివరగా అయినా విలువైన మాట ఏంటంటే.. భారతీయ తయారీరంగంలో అలాంటి ఆధునీకరణ దేశాన్ని పౌర సమాజంలో, రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాకారమవుతుంది.

ఉత్పత్తి అభివృద్ధికి అవసరమైన వినూత్న పరిశోధనలకు తయారీ రంగం చక్కటి అవకాశాలను కూడా కల్పిస్తుంది. అలాంటి అవకాశాలు సాకారమైనప్పుడు ఫ్యాబ్రికేషన్ ప్రక్రియలో ఉత్పత్తుల సృష్టిలో పోటీ సమరంతో సమానంగా ఉంటుంది. ఉత్పత్తులను పునర్ సృష్టిలో వినూత్న ప్రయోగాలు తప్పనిసరి అవడంతో అవరోధాలు కూడా అడ్డు తొలగిపోతాయి. అయినా అలాంటి అవరోధాలను అధిగమించే క్రమంలో ఫ్యాబ్రికేషన్ ప్రక్రియ సరికొత్త పుంతలు తొక్కడానికి, మొత్తంగా పునర్ సృష్టికి మార్గం సుగమమం అవుతుంది. నిజానికి, అలాంటి పరిశోధనలు తయారీ రంగంలోనే కాకుండా ఇతరత్రా కూడా ప్రభావాన్ని కలగచేస్తాయి. అమెరికాలోని ప్రస్తుత అధికార యంత్రాంగం తన దేశీయ తయారీ పరిశ్రమకు అవసరమయ్యే వ్యవస్థ కోసం విదేశాలపై ఆధారపడడం ద్వారా కలిగే నష్టాన్ని గుర్తించి "నేషనల్ నెట్‌వర్క్ ఫర్ మాన్యుఫాక్చరింగ్ ఇన్నోవేషన్ (ఎన్ఎన్ఎమ్ఐ)ని ఏర్పాటు చేసి అమెరికా సరిహద్దుల్లోపలే తయారీ కార్యక్రమాలను పరిమితం చేయడానికి తగు చర్యలు తీసుకొంటోంది. పైగా, సామాజికంగా ఉన్న ప్రతిబంధకాలను అధిరోహిస్తూ వినూత్న పరిశోధనల్లో భారతదేశం తన సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా లాభసాటి అయిన ఉత్పత్తులను విడుదల చేయగలుగుతుంది. అతి తక్కువ వ్యయంతో చేసే ఉత్పత్తులు చక్కటి నాణ్యతతోనూ, భారతీయ సగటు సమాజానికి అందుబాటులోనూ ఉండడంతో వీటికి మంచి అవకాశాలున్నాయి. దీంతో పౌరుల సగటు జీవన ప్రమాణాలు కూడా మెరుగవుతాయి. ఈ విషయంలో, ఇంజనీరింగ్‌లో ఇటీవల కాలంలో జరుగుతున్న అతి తక్కువ వ్యయంతో కూడిన పరిశోధనల ఫలితాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు కూడా చేరడాన్ని ఈ సందర్భంగా గుర్తెరగాలి. మిత వ్యయంతో జరిగే ఇలాంటి ఉత్పత్తులు సుస్థిర అభివృద్ధికి దోహదపడడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో అతి ఖరీదైన ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా నిలుస్తాయి.

**మరింత పరిశోధన, అభివృద్ధి అవసరం!**

మొత్తంగా చూస్తే, భారతీయ తయారీ రంగానికి మరింత విస్తారమైన, దేశీయమైన పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ) అవసరం కాగా సుస్థిరమైన అభివృద్ధి నియమాలు కావాల్సి ఉంటుంది. భారతదేశానికి పెరుగుతున్న అవసరాల కన్నా అలాంటి పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ) కార్యకలాపాలు దేశాన్ని ప్రపంచ తయారీ రంగంలో "క్లీన్ అండ్ గ్రీన్ టెక్నాలజీ" విషయంగా చైనా తదితర అభివృద్ధి దేశాల సరసన నాయకుడిగా నిలబెడతాయి. తయారీ రంగాన్ని నూతన జవసత్వాలు అందించడానికి అవసరమైన పరిశోధనా కేంద్రాలు భారత్ దగ్గర సమృద్ధిగా ఉన్నాయి. ఈ పరిశోధనా కేంద్రాలు.. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ) తదితర ప్రఖ్యాత విద్యా సంస్థలు, రక్షణ, రక్షణేతర జాతీయ పరిశోధనా సంస్థల అండదండలతో, ఆయా సంస్థల్లో ఉన్న సమర్థవంతులైన పరిశోధకులతో అనుసంధానం చేసుకోగలుగుతాయి. భారతీయ ప్రయివేటు రంగంతో బలమైన బంధంతో, వీటిలో ఎన్నో అంతర్జాతీయ ప్రమాణాలున్నవిగా ఉండడంతో, జాతీయ ప్రయోగశాలలు, విద్యాసంస్థలు ఈ లక్ష్యాన్ని సాధించడానికి సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి ఉంటుంది.

*తరువాయి 20వ పేజీలో...*

# ప్రపంచ ఉత్పాదక భాగస్వామ్యంతో "మేక్ ఇన్ ఇండియా" సాకారం

త్వరితగతిన విస్తరిస్తున్న ఉత్పాదక రంగం భారత ఆర్థిక విధానంలో ముఖ్య భూమిక వహిస్తుంది. 1956లో రెండో పంచవర్ష ప్రణాళికతో మొదలుకుని ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "మేకిన్ ఇండియా" వరకూ విధాన నిర్ణేతలు ఉత్పాదక రంగం విస్తరణ అవసరాన్నే నొక్కిచెప్పారు. అయితే ఉత్పాదక రంగమే ఎందుకు? అనేది ఇక్కడ సహజంగా ఉత్పన్నమయ్యే ప్రశ్న. దేశాల ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామికీకరణ పాత్ర కొట్టిపారేయలేనిదనడానికి ప్రపంచంలో ఎన్నో దృష్టాంతాలున్నాయి. ముఖ్యంగా తూర్పుదేశాల అనుభవాలను చూస్తే నిలకడైన ఉపాధి కల్పనకు, దారిద్ర్య నిర్మూలనకు ఎగుమితి ఆధార పారిశ్రామికీకరణ ఊతమిచ్చిందని స్పష్టంగా తెలుస్తుంది. భారత్ వంటి దేశాల్లో కనీస నైపుణ్యం గల కార్మికులకు ఉపాధినివ్వడంలో ఉత్పత్తి రంగం ఎన్నో అవకాశాలను కల్పించింది.

1980ల నుంచి భారత స్థూలదేశీయోత్పత్తి (జీడీపీ)లో గొప్ప మార్పు కనిపించింది. ఇప్పటికీ పెద్ద ఎత్తున వ్యవసాయ రంగంలో ఉన్న శ్రామికులను వ్యవసాయేతర రంగాల్లోకి మళ్లించడం వంటి నిర్మాణాత్మక మార్పులు నిదానంగానే జరుగుతున్నాయి. 2011-13 మధ్యకాలంలో దేశ జీడీపిలో కేవలం 18.1 శాతం భాగస్వామ్యం కలిగి ఉన్న వ్యవసాయ రంగంలోనే 48.9 శాతం మంది (2011 నాటి మొత్తం శ్రామికుల్లో) ఉపాధి పొందుతున్నారని 2014-15 ఆర్థిక సర్వే నిర్ధారించింది. ఇలా దేశంలో వ్యవసాయ రంగంలోనే అధిక మొత్తంలో శ్రామికులు మిగిలిపోవడం దారిద్ర్య నిర్మూలనకు ప్రధాన అవరోధంగా మారింది. చైనాలోనూ, ఇతర ఆసియా దేశాల్లోనూ వ్యవసాయ రంగం నుంచి ఉత్పత్తి రంగానికి పెద్ద ఎత్తున శ్రామికులను మళ్లించడం ద్వారా దేశీయోత్పత్తిని పెంచుకోవడం అనే వృద్ధి నమూనానే అనుసరిస్తున్నాయి. భారత్‌లో అందుకు విరుద్ధంగా పారిశ్రామికీకరణ అనే మధ్యేమార్గాన్ని వదిలి ఒక్కసారిగా సేవా రంగ వృద్ధి నమూనాను ఎంచుకుంది.

**దేశ ఉత్పత్తి రంగ నిర్మాణం, వృద్ధి : కొన్ని తప్పిదాలు**

భారత్ ప్రస్తుతం సాధించిన వృద్ధిలో అధికంగా సేవా రంగం పాత్ర ఉంది. ఇది పూర్తి నైపుణ్యం గల కార్మికులకు సంబంధించినది. 2011-13 (ఆర్థిక సర్వే 2014-15 ఆధారంగా)లో దేశీయ ఉత్పత్తి రంగం సగటు వృద్ధి జీడీపీలో కేవలం 17.8శాతంగా మాత్రమే ఉంది. అంతర్జాతీయంగా దీనిని పోల్చి చూస్తే చైనాకు పోటీగా భారత్‌లో అంచనా వేసిన వృద్ధి కంటే కూడా ఇది చాలా తక్కువగా ఉంది. భారత్ మొత్తం వాణిజ్య ఎగుమతుల్లో ఉత్పత్తి రంగ భాగస్వామ్యం 73.5 శాతం (1992) నుంచి 65 శాతానికి (2012)దిగజారింది. ఇదే సమయంలో చైనాలో 2012లో జీడీపీలో ఉత్పత్తి రంగం 32 శాతం భాగస్వామ్యం కలిగి ఉంది. అందులో 94శాతం వాణిజ్య ఎగుమతుల వల్ల సాధించిందే. 1992-2012 మధ్య కాలంలో మొత్తం ప్రపంచ ఉత్పత్తుల ఎగుమతుల్లో చైనా భాగస్వామ్యం నిలకడైన వృద్ధి చూపుతూ 2.5 శాతం నుంచి 16.5 శాతానికి పెరిగింది. భారత్ మాత్రం ఈకాలంలో 0.6 శాతం నుంచి 1.6శాతం మాత్రమే తన ఎగుమతుల భాగస్వామ్యాన్ని పెంచుకోగలిగింది.

**సి.వీరమణి,** అసోసియేట్ ప్రొఫెసర్, ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ రిసెర్చ్,
ముంబాయి. e-mail : veeramani@gidr.ac.in

ఉత్పాదక రంగంలో భారత్ సాపేక్షంగా మరింత నైపుణ్యం, పెట్టుబడి అవసరమైన కార్యకలాపాలకే మొగ్గుచూపింది . మన దేశం నుంచి భారీగా పెరుగుతున్న ఎగుమతులు నైపుణ్యం గల కార్మికులు అవసరమైన మందులు, ఔషధాలు, మేలైన రసాయనాలు వంటి ఉత్పత్తులు, లేదా భారీగా పెట్టుబడులు అవసరమైన ఆటోమొబైల్స్, విడిభాగాల తయారీ వంటి సంస్థల నుంచి వచ్చినవి. 1993 నుంచి 2010 మధ్య కాలంలో ఇటువంటి పెట్టుబడి ఆధారిత పరిశ్రమల భాగస్వామ్యం మొత్తం ఉత్పత్తి రంగంలో 25 శాతం నుంచి దాదాపు రెట్టింపుగా 54 శాతానికి పెరగగా, నైపుణ్యం లేని శ్రామికుల ఆధారిత పరిశ్రమల భాగస్వామ్యం సగానికి అంటే 30 శాతం నుంచి 15 శాతానికి పడిపోయింది (వీరమణి 2012). ఈ పెట్టుబడి ఆధారిత వృద్ధి నమూనా, చైనాలో ఉపాధి కల్పనకు తోడ్పడుతున్న వృద్ధి నమూనాకు పూర్తిగా భిన్నమైంది. దేశంలో నైపుణ్యం లేని కార్మికులు అధికంగా ఉన్నందున వారికి ఉపయోగపడే ఉత్పత్తి విధానాలను అనుసరించకపోవడం స్పష్టమైన తప్పిదమేనని చెప్పకతప్పదు.

ఉత్పాదకజాలాల పెరుగుదల (గ్లోబల్ ప్రొడక్షన్ నెట్‌వర్క్, జీపీఎన్) ప్రపంచవ్యాప్తంగా సుంకాల ఆంక్షలు సడలిపోయి, సాంకేతికత ఆధారంగా రవాణా, కమ్యూనికేషన్ వ్యయాలు భారీగా తగ్గిపోవడంతో పలు పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తుల వికేంద్రీకరణ జరిగి వేర్వేరు దేశాల్లో ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటును సులభతరం చేసింది. ఉత్పత్తి రంగంలో ఈ రకమైన వృద్ధి చోదక పరిణామాలు త్వరితగతిన జరిగి ముఖ్యంగా 80వ దశకంలో ప్రపంచ వాణిజ్యం రూపురేఖలను మార్చివేసింది. పూర్తిస్థాయి ఉత్పత్తుల స్థానంలో ఒక ఉత్పత్తికి సంబంధించి విడిభాగాలు, లేదా తయారీ విధానం వంటి అంతర్గత నైపుణ్యాల విషయంలో ఒక్కో దేశం ఒక్కో ప్రత్యేకతను సాధించి, ఎగుమతులు చేసి ప్రపంచ ఉత్పత్తి రంగంతో అనుసంధానమయ్యాయి. విడిభాగాలు, పరికరాలు (పీఅండ్‌సీ) వాణిజ్యం, పరిపూర్ణ ఉత్పత్తుల వాణిజ్యంతో పోలిస్తే ఎంతో వేగంగా విస్తరిస్తోంది. ఒకచోట పూర్తి వస్తువు తయారు కావడానికి ఎంతో ముందుగానే వాటి విడిభాగాలు రెట్టింపు సంఖ్యలో దేశాల సరిహద్దులు దాటి వేర్వేరు చోట్ల జోడింపులు పూర్తి చేసుకుని వాణిజ్యానికి సిద్ధమైపోతున్నాయి (ఉదాహరణకు చూడండి ఫీన్ స్ట్రా 1998, హమ్మెల్స్ ఇతిఇఎల్ 2001, అతుకోరాలా, 2012, బాల్డ్‌విన్ అండ్ లోపెజ్–గాంజెలా, 2013). ఈ రకమైన వాణిజ్యం వస్తూత్పత్తి విధానంలో సమూల మార్పు తీసుకొచ్చి ప్రాథమిక, మాధ్యమిక, తుది ఉత్పత్తుల తయారీలో వివిధ దేశాల నైపుణ్యాలను అనుసంధానం చేసి ప్రపంచ వస్తూత్పత్తిలో విస్తారమైన వాణిజ్య గొలుసును ఏర్పాటు చేస్తుంది.

ఒక వస్తువు తయారీకి సంబంధించి దాని కీలకమైన లేదా ప్రధాన ఉత్పత్తిదారుకు వివిధ దేశాల్లోని దాని అనుబంధ ఉత్పాదక సంస్థలకు అనుసంధానంలో గల సంక్లిష్టతను విశ్లేషించడానికి ప్రపంచ ఉత్పాదకజాలం (జీపీఎన్) అంశం ఉపకరిస్తుంది. వాణిజ్యం అనేది పరిపూర్ణ వస్తువుల తయారీ, వినిమయానికే కాకుండా దాని విడిపరికరాలు, అరకొర ఉత్పత్తులకూ విస్తరించడాన్ని జీపీఎన్‌ల వృద్ధి తేటతెల్లం చేస్తుంది. ఈ రకమైన వాణిజ్యంలో ప్రతిదేశం వస్తూత్పత్తి కారకాల్లో ఏదైనా ఒక విభాగంలో నైపుణ్యం కలిగి ఉండి, ప్రపంచ పోటీ మార్కెట్లో పోటీకి నిలబడి ప్రతిఫలం పొందుతుంది.

కొన్ని పరిశ్రమల్లో ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్ వంటి రంగాల్లో ఉత్పత్తిని అంతర్లీనంగా వికేంద్రీకరించి లబ్ధిపొందడానికి సాంకేతికత ఉపకరిస్తుంది. అటువంటి పరిశ్రమల్లో చిన్న చిన్న విభాగాలుగా ఉత్పత్తిని విభజించి, కీలకమైన విడిభాగాల తయారీకి ఏ దేశంలో వనరులు సమృద్ధిగా, చౌకగా లభిస్తాయో ఆయా చోట్లకు ఉత్పత్తి కేంద్రాలను తరలించే వెసులుబాటు ఉంటుంది. ఇలా భౌగోళికంగా వస్తూత్పత్తిని విభజించడం అనేది విడిభాగాలు, నైపుణ్యాల వాణిజ్యాన్ని పెంచుతుంది. చైనా వంటి శ్రామిక వనరులు సమృద్ధిగా గల దేశాలు (తయారీ ఆర్థికరంగాలు) నైపుణ్యం అవసరం లేని వస్తువుల తయారీలో ప్రత్యేకతను కలిగి ఉండగా, పెట్టుబడి, నైపుణ్యం అవసరమైన ఉత్పత్తి కార్యకలాపాలు ఆయా వనరులు సమృద్ధిగా గల దేశాలకు తరలించవచ్చు (ప్రధాన కేంద్ర ఆర్థిక రంగాలు). తద్వారా గ్లోబల్ తయారీ సంస్థలు నైపుణ్యం, మేథస్సు అవసరమైన తయారీ విభాగాలను (పరిశోధన, అభివృద్ధి ,, మార్కెటింగ్) అమెరికా, ఐరోపా యూనియన్, యూకే, జపాన్ వంటి అధికాదాయ దేశాల్లో స్థిరీకరించి, శ్రమ ఆధారిత విభాగాలను చైనా, వియత్నాం వంటి తక్కువ వేతనాలు గల దేశాలకు తరలించవచ్చు.

ఇటువంటి జీపీఎన్‌లు ఇప్పటికే బాగా విస్తరించినప్పటికీ, తూర్పు ఆసియా, చైనా దేశాల్లో వీటి వృద్ధి అధికంగా ఉంది. ఉత్పత్తి, నైపుణ్యాల విభజన ఆధారిత సీమాంతర వాణిజ్యం అనేది తూర్పు ఆసియా దేశాల ఎగుమతుల పెరుగుదలకు కీలకంగా ఉందని ఎన్నో అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. 1990వ దశకం నుంచి చైనా ఎగుమతి ప్రోత్సాహక విధానాల్లో అధికం దేశీయ ఉత్పత్తి పరిశ్రమలను అంతర్జాతీయ జీపీఎన్‌లతో అనుసంధానం చేయడంపైనే దృష్టిని కేంద్రీకరించాయి. తూర్పు ఆసియా దేశాలతో పోల్చి చూస్తే అంతగా చెప్పుకోదగినవి కాకపోయినా ఐరోపా (జర్మనీ, హంగరీ, చెకోస్లేవేకియా), ఉత్తర అమెరికా (ఉదా.ఎన్ఏఎఫ్‌టీఏ) నడుమ కూడా పటిష్టమైన ఉత్పాదక నెట్‌వర్క్‌లు ఉన్నాయి.

ప్రపంచ ఉత్పాదక జాలంలో చైనా భాగస్వామ్యం అనేది యంత్ర, ముడిపరికరాల ఎగుమతుల ప్రాముఖ్యాన్ని తెలుపుతుంది. 2010లో చైనా మొత్తం ఎగుమతుల్లో యంత్రాలు, రవాణా విడిభాగాల పరిమాణం 52శాతం ఉండగా, ప్రపంచ ఉత్పత్తి విభాగాల్లో ఇది 20

శాతంగా ఉంది. చైనా యంత్ర పరికరాల ఎగుమతుల్లో ఈ వేగవంతమైన వృద్ధి ప్రాంతీయ, గ్లోబల్ ఉత్పాదక జాలాలతో అధికంగా అనుసంధానం కావడం వల్లే ఒనగూరింది. విడిభాగాలు, పరికరాల దిగుమతులను బట్టి చూస్తే ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువుల అసెంబ్లింగ్‌కు చైనా ప్రపంచ హబ్‌గా మారిన వైనం కళ్లకు కడుతుంది. మరో విశేషం ఏమిటంటే చైనా తూర్పు ఆసియా దేశాల నుంచి విడి భాగాలను దిగుమతి చేసుకుని వస్తూత్పత్తి జరిపి వాటిని అమెరికా, ఐరోపా దేశాలకు ఎగుమతి చేస్తుంది.

ఇలా దిగుమతి చేసుకున్న విడిభాగాల ప్రాసెసింగ్, అసెంబ్లింగ్ వ్యూహంతో సాధించిన ఎగుమతి ప్రతిఫలం ప్రతి యూనిట్‌కు పెద్దగా ఉండదు. కానీ ఈ రకమైన కార్యకలాపాలు చాలా పెద్ద ఎత్తున చేపట్టడం వల్ల మొత్తంగా చైనా దేశీయోత్పత్తికి భారీ ప్రతిఫలం లభిస్తుంది. అంతేకాకుండా పెద్ద ఎత్తున వలస కార్మికులకు ఉపాధి కల్పించడానికి తోడ్పడుతోంది.

**జీపీఎన్‌లతో భారత్ భాగస్వామ్యం...**

పొరుగు దేశం అనుభవాలకు భిన్నంగా భారత్‌లో పెట్టుబడి, నైపుణ్యం ఆధారిత పరిశ్రమలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఉత్పత్తి రంగంలో గ్లోబల్, ప్రాంతీయ ఉత్పత్తిజాలాలకు దూరంగా ఉండిపోయింది. తూర్పు ఆసియా అనుభవాలను బట్టి చూస్తే ఇండియా ఎందుకు ఉత్పత్తి రంగంలో వెనకబడిపోయిందో స్పష్టంగా తెలుస్తుంది. నైపుణ్యం లేని కార్మికులు తక్కువ వేతనాలకు అందుబాటులో ఉన్నప్పటికీ ఇతర తూర్పు దేశాలతో పోలిస్తే ఇండియా ఎగుమతుల కేంద్రంగా విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించలేక పోయింది. చైనా ఇతర ఆసియా దేశాల మాదిరిగా భారత్ కూడా ఎగుమతుల వృద్ధికి ఊతం ఇచ్చే ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తూత్పత్తికి అన్ని అనుకూలతలు కలిగి ఉన్నప్పటికీ ఈ విభాగంలో గ్లోబల్ ఉత్పాదక జాలాలతో అనుసంధానం కావడంలో విఫలమైంది. భారత్‌లో ఎలక్ట్రానిక్, ఎలక్ట్రిక్ వస్తువుల తయారీకి సంబంధించి ఎన్నో బహుళజాతి సంస్థలు దేశంలో కర్మాగారాలు నెలకొల్పినప్పటికీ అవి కేవలం దేశీయ మార్కెట్‌కు ఉద్దేశించినవి మాత్రమే. అయితే ఆటోమోబైల్ పరిశ్రమ విషయంలో మాత్రం, ఇండియా నిలకడగా విదేశీ ఉత్పాదకజాలాలతో అనుసంధానం అవుతోంది (తివారి, వీరమణి అండ్ సింగ్, 2015, అతుకోరాల, 2014). ఇండియాలో ఎన్నో ప్రపంచ ప్రముఖ ఆటోమోబైల్ సంస్థలు తమ అసెంబ్లింగ్ ప్లాంట్లను నెలకొల్పాయి. తమ పరిధిలోని గ్లోబల్ ఉత్పాదక జాలాల ద్వారా ఎగుమతులకు భారత్‌ను కేంద్రంగా చేసుకున్నాయి కూడా. 2000 దశకం ప్రారంభం నుంచి ఇండియా నుంచి అసెంబుల్డ్ కార్ల ఎగుమతులు (పూర్తి తయారైన యూనిట్లు) ఆటోమొబైల్ విడిభాగాల ఎగుమతుల కంటే కూడా వేగమైన వృద్ధిని సాధించాయి (అతుకోరాలా 2014). మొత్తంగా అసెంబిల్డ్ వాహనాల ఎగుమతుల్లో భారత్ వృద్ధి సాధించినా ఫ్రాగ్మెంటెడ్ మాన్యుఫ్యాక్చర్ (ఉత్పత్తి విభజన ఆధారిత) ఎగుమతుల్లో మాత్రం ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ వస్తూత్పత్తిలో వెనుకబడే ఉంది.

**జీపీఎన్‌లతో అనుసంధానంలో మనకెందుకీ వైఫల్యం?**

ఎందుకంటే కార్మిక ఆధారిత పరిశ్రమల పట్ల దేశ విధానాల్లో గల విముఖత. గ్లోబల్ ఉత్పాదక గొలుసులో భాగస్వామ్యం కావడంలో మన దేశం తూర్పుఆసియా దేశాలతో పోలిస్తే ఎంతో వెనుకబడిఉంది. భారత్ అనుసరిస్తున్న దిగుమతి ప్రత్యామ్నాయ విధానాలు అధిక పెట్టుబడులు, నైపుణ్యం అవసరమైన పరిశ్రమలతోనే అభివృద్ధి అన్నట్టుగా పక్షపాతం చూపిస్తున్నాయి. 1991లో మొదలైన ఆర్థిక సంస్కరణలు దీనిని సరిదిద్దడంలో విఫలమయ్యాయి. సంస్కరణల తరువాత వస్తూత్పత్తి మార్కెట్ల విషయంలో ఆంక్షల సడలింపులు ఇచ్చినా, వస్తూత్పత్తి కారకాలు (భూమి, శ్రామికులు) విషయంలో మాత్రం విధానపరమైన అవరోధాలెన్నో కొనసాగుతున్నాయి. ముఖ్యంగా సడలింపుల్లేని కార్మిక చట్టాల్లో గల అవరోధాలు భారీ ఉత్పత్తి సంస్థలను దేశంలో శ్రమ ఆధారిత కార్యకలాపాలు, సాంకేతికతలను అమలు చేయనీయకుండా నిరుత్సాహపరుస్తున్నాయి. కార్మిక మార్కెట్లలో ప్రభుత్వాల జోక్యం ఉత్పత్తికారకాల ప్రతిఫలాల్లో పక్షపాతానికి దారితీసి శ్రమాధారిత వస్తూత్పత్తి రంగాన్ని దెబ్బతీస్తుంది.

గ్లోబల్ ఉత్పాదక సంస్థలతో అనుసంధానం కావడంలో చైనాకు ఎఫ్‌డీఐ (విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు) దోహదపడుతున్నాయి. ఇందులోనూ అధికం ఎగుమతి ప్రోత్సాహక పెట్టుబడులు కావడం మరో విశేషం. అవి బహుళజాతి సంస్థలు తమ ఉత్పత్తి కార్యకలాపాలను విభజించడం ద్వారా సమకూరినవే. అందుకు భిన్నంగా భారత్‌లో ఎఫ్‌డీఐలు దేశీయ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకున్నవే అధికం. మరి పొరుగుదేశంతో పోలిస్తే ఎఫ్‌డీఐల ప్రవాహంలో ఈ తేడా ఎందుకు వచ్చింది? ముఖ్యంగా బహుళజాతి సంస్థలకు ఆ దేశం విదేశీ సుంకాల పరంగా అందిస్తున్న ప్రోత్సాహం. 1991లో సంస్కరణలు ప్రారంభమైన తరువాత కూడా 2007 వరకూ చైనాతో పోలిస్తే భారత్ టారిఫ్‌లు ఎక్కువే. ఈ ఆంక్షల ఫలమే దేశంలో ఎగుమతి ఆధారిత పెట్టుబడులను ఇంతవరకూ నిరుత్సాహ పరిచాయి. ఊర్ధ్వముఖ వృద్ధి ఆధార పెట్టుబడులను నిరుత్సాహపరిచే రెండో విషయం ఏమిటంటే కఠిన కార్మిక చట్టాలు, అరకొర మౌలిక సదుపాయాలు, ఆంక్షల సదృశ్యమైన పరిపాలనా విధానాలు, భూసేకరణ, వాణిజ్యసదుపాయాల కల్పనలో వైఫల్యం. ఈ అంశాలే ఎగుమతుల ఆధారంగా ముందడుగు వేస్తున్న ఇతర తూర్పు ఆసియా దేశాల సరసన కాకుండా ఎంతో వెనకన భారత్‌ను నిలబెడుతున్నాయి. ప్రపంచబ్యాంకు వార్షిక ఆర్థిక నివేదిక

డూయింగ్ బిజినెస్ 2015 సులభతర వాణిజ్యానికి సంబంధించి 189 దేశాల జాబితాలో భారత్‌కు 142వ స్థానం మాత్రమే ఇచ్చింది. చైనా ఈ జాబితాలో 90వ స్థానంలో ఉంది.

విద్యుత్ కొరత మూలంగా దేశంలోని ఆటోమొబైల్, ఫార్మ వంటి లాభదాయక నైపుణ్య పరిశ్రమలు అధిక వ్యయపూరిత దేశీయ వనరులపై ఆధారపడి మనగలవు కానీ తక్కువ లాభదాయకత కలిగిన శ్రమాధారిత పరిశ్రమలు ఈ వ్యయాన్ని భరించలేవు.

**ముందు మార్గం**

చౌక తయారీ కేంద్రంగా చైనాకు ఉన్న పేరు మెల్లగా మసకబారుతున్నది. శ్రామికుల కొరత, పెరుగుతున్న వేతనాలు వంటి కారణాలతో చైనా తన విధానాలను మార్చుకుని మరింత ఆధునాతన ఉత్పత్తి విధానాలను అనుసరిస్తోంది. వేతనాల పెరుగుదల, వ్యయ భారాలతో చైనా సంస్థలు వనరులు చౌకగా లభించే వియత్నాం, ఇండోనేషియా వంటి ఇతర దేశాల వైపు చూడడం ప్రారంభించాయి. ఇటువంటి స్థితిలో భారత్ ప్రపంచ దేశాలకు తదుపరి వర్క్‌షాప్‌గా మారగలదా? అన్నది ముఖ్యమైన ప్రశ్న.

ఉపాధి కల్పనకు సమర్థమైన ఉత్పత్తి రంగం ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిన ప్రధాని మేక్ ఇన్ ఇండియా ప్రచారం ప్రారంభించారు. అందువల్ల గ్లోబల్ ఉత్పాదక జాలాలతో అనుసంధానం కావడానికి భారత్‌కు ఇదే సరైన సమయం. దీనికి అడ్డం పడుతున్న అవరోధాలను అధిగమించాల్సిన తరుణం కూడా ఇదే. మేకిన్ ఇండియా ప్రచారంలో ఇదే కీలకం కావాలి. వివిధ పరిశ్రమలకు సంబంధించి సరైన సరఫరా గొలుసుకట్టు అనుసంధానాల కోసం గ్లోబల్ ఉత్పత్తి సంస్థలు అన్వేషిస్తున్నపుడు మన దేశీయ ఉత్పత్తి రంగాన్ని ఆ దిశగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. పలు వస్తూత్పత్తి రంగాల్లో అసెంబ్లింగ్, ప్రాసెసింగ్ విభాగాలకు గ్లోబల్ హబ్‌గా మారడానికి భారత్‌లో ఎన్నో వనరులు పుష్కలంగా ఉన్నాయి. అలాగే ఈ క్రమంలో దేశీ పరిశ్రమలకు టారిఫ్ రక్షణలు వంటి ప్రోత్సాహాలు అందించడం ఆయా పరిశ్రమల సామర్థ్యాన్ని దెబ్బతీయడమే అవుతుంది. కాబట్టి ఈ పక్షపాత విధానాలకు స్వస్తి చెప్పాలి. దేశీ పరిశ్రమలు, ఉమ్మడి యాజమాన్య సంస్థలు, విదేశీ సంస్థలు ఇలా అన్ని వర్గాల వారికి సరిసమాన పోటీ వాతావరణం దేశంలో నెలకొల్పాలి. ఎగుమతి మార్కెట్‌తో దేశీయ మార్కెట్ పోటీపడగలగాలి. అప్పుడే దేశీయ ఉత్పత్తి రంగం వర్ధిల్లుతుంది. ఎన్నో ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. దేశంలో శ్రమాధారిత పరిశ్రమల రంగం ఎదగాలంటే సంక్షేమం, భద్రత నిండిన సులభతరమైన కార్మిక విధానాలు అత్యంత అవసరం. ఈ దిశలో రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో తాజాగా చేపట్టిన చట్టపరమైన మార్పులు, చేస్తున్న కృషి ఉత్పత్తి కార్యకలాపాలను సులభతరం చేయడంలో మంచి ఫలితాలు చూపుతున్నాయి. ■

*16వ పేజీ తరువాయి...*

## భారత తయారీ రంగానికి సుస్థిరత, నవకల్పనల ఆవశ్యకత

**సుస్థిర తయారీకి అనుకూలమైన రంగాలు**

సుస్థిర కోణంలో సంప్రదాయబద్ధమైన తయారీ రంగాల్లో పరిశోధనలతో పాటు భారతీయ విద్యాసంస్థలు, పారిశ్రామిక రంగం ఇప్పుడిప్పుడే మొలకెత్తుతున్న సాంకేతిక రంగాలపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. త్రీడీ ప్రింటింగ్ సాంకేతిక పరిజ్ఞానం వంటి విప్లవాత్మక పరిశోధనలు ఇటీవల కాలంలో తయారీ రంగాన్ని విపరీతంగా ప్రభావితం చేస్తూ, లోహ రహిత పరికరాల సృష్టిని సాధ్యం చేస్తున్నాయి. లోహాలకు సంబంధించినంత వరకు ఈ పరిజ్ఞానం ప్రాథమిక దశలోనే ఉన్నదని భావించినా, ప్రత్యేకించి విమానయానరంగం, ఆరోగ్యసంరక్షణా రంగం వంటి కీలక రంగాల్లో లోహ పరికరాలను ఈ సాంకేతిక పరిజ్ఞానంలో వినియోగించడానికి సంప్రదాయ తయారీ రంగానికి మధ్య ఉన్న దూరాన్ని సమీప భవిష్యత్‌లో అధిగమించే ప్రయత్నం చేయడానికి అవకాశాలున్నాయి. త్రీడీ సాంకేతిక పరిజ్ఞానంతో సమయం వృథా కాకుండా, సంప్రదాయ పద్ధతుల్లో తీసుకొనే సుదీర్ఘ ప్రక్రియ సరళం అవుతూ తుదిరూపు ఇవ్వడానికి సమయం ఆదా అవనుండడంతో విమానయానరంగం వంటి రంగాల్లో త్రీడీ ద్వారా తయారైన పరికరాలను వినియోగించే అవకాశం ఉంది. అందువలన, సుస్థిరత విషయంలో భారతీయ కోణం నుంచి చూస్తే, త్రీడీ రంగంలో మరింత పరిశోధన, అభివృద్ధి అవసరమని భావించాలి. పైగా కార్బన వాయు విడుదల తగ్గిపోతూ, అందరికీ అందుబాటులో చౌక అయిన ఉత్పత్తులు సాధ్యమవుతాయి. అలాంటి పరిశోధనకు మిత వ్యయం తోడైతే సుస్థిరత, వినూత్న సాంకేతిక పరిజ్ఞానం జమిలిగా మారి ఇతర దేశాలకు ఎగుతుమతులు చేసే స్థాయికి మనం ఎదుగుతాం. పైగా, మరమత్తులు అవసరమైన పరికరాలను తొలగించాల్సిన అవసరం లేకుండానే ఈ త్రీడీ సాంకేతిక పరిజ్ఞానంతో వెన్వెంటనే వినియోగించుకొనే పరికాల సృష్టి సాధ్యమవుతుంది. అలాంటి అతి తేలికైన మరమత్తు సాకారం కానుండడంతో సుస్థిరమైన తయారీ భావన పరిపుష్టమవుతుంది. దీంతోపాటు, త్రీడీ సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సరికొత్త పరికరాలను ప్రయోత్మకంగా తయారీ చేసి, వాటిని పరీక్షించడం సులువు కానుండడంతో సరికొత్త ఉత్పత్తులను సృష్టించడం తేలిక అవుతుంది.

స్వయం చోదక రోబోలు, కృత్రిమ మేధ, బిగ్–డేటా, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అనేక రంగాల్లో పరిశోధన, అభివృద్ధి అత్యవసరం కాగా, ఈ రంగాల్లో అభివృద్ధి కారణంగా భారతీయ తయారీ రంగం మరింత ఆధునిక సొబగులు సంతరించుకొంటూనే సుస్థిర అభివృద్ధి ద్వారా దేశీయ అవసరాలను నెరవేర్చుకోవడం సాధ్యం అవుతుంది. ఏది ఏమైనా, ఈ నూతన భావనలను అమలులో పెట్టడం ద్వారా ఈ దేశంలో వివిధ స్థాయిల్లో అందుబాటులో విస్తారంగా ఉన్న నిపుణత కలిగిన శ్రామికశక్తికి చక్కటి ప్రోత్సాహం కూడా లభిస్తుంది. ■

ఏప్రియల్ 7 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా

# ఆధునిక ఆహారం - ఆరోగ్యం

అన్నాత్ భవన్తి భూతాని– జీవునితో కూడియున్న శరీరములు అన్నము వలన సిద్ధించును. అనేది 'గీతా' వాక్కు

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న మనం ప్రపంచ వ్యాప్తంగా "ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ఈ సంవత్సరం (2015) సరిక్రొత్త ఆలోచనతో ప్రపంచ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని సరిక్రొత్త నినాదం. "From Farm to Plate Make Food Safe" ఈ అంశంతో ప్రయత్నాలు మొదలు పెడుతోంది. సురక్షితంకాని ఆహారం తీసుకోవడం వలన సంవత్సరానికి 2 మిలియన్‌ల మంది మరణిస్తున్నారు. చిన్నపిల్లలు తరచుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని WHO (World Health Organisation) పేర్కొంది. ఆహారంలో పరిశుభ్రత లేకపోవడం వలన ఎన్నో రోగాలను కలిగించే బాక్టీరియాలు, వైరస్‌లు, పారాసైట్‌లు, రసాయన పదార్థాలు మొదలైనవాటి మూలంగా 200 రకాల వ్యాధులు, డయేరియా, క్యాన్సర్ వంటి రోగాలు బాధలకు గురిచేస్తున్నాయి. వ్యవసాయంలో నూతన పద్ధతులు, ఆహార ఉత్పత్తి, వినియోగం, పంపిణీ, వాతావరణ మార్పులు, వాతావరణ కాలుష్యం మొదలైనవన్నీ జాతీయ సురక్షిత ఆహార విధానానికి సవాలుగా నిలుస్తున్నాయి. ప్రయాణ, వర్తక సౌకర్యాలు పెరిగి ఆహార కాలుష్యానికి కారణమవుతున్నాయి. ఆహార సరఫరా ప్రపంచవాప్తంగా పెరిగింది. సురక్షిత ఆహార అవసరం అన్ని దేశాలకు పెరిగింది. అందుకని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎన్నో ప్రభావితమైన ప్రయత్నాల్లో రక్షిత ఆహార విధానాలను ఏర్పరచినది. వ్యవసాయ స్థలం నుండి మనం ఆహారం తీసుకునే కంచం వరకు ప్రతి మార్గంలోనూ ప్రతిదీ ఆహారమును సురక్షితంగా ఉండేలా ప్రయత్నాలు చేస్తోంది. ఆహారం ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి, వాటినివారణకు, ఆహార విలువలు, విధానాలు మొదలైన అంశాలతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంతో సహాయసహకారాలు అందిస్తోంది. అంతర్జాతీయ సమాచార సాధనాల ద్వారా సురక్షిత ఆహారం అందరూ తీసుకునేలా వివరించడానికి ప్రయత్నిస్తోంది. అంతేకాక WHO సురక్షితమైన ఆహారానికి 5 రకాలు వివరణలు ఇచ్చింది.

**Five Keys to Safer Food : ఇవి ఆహార తయారీలో పాటించాలి :**

1. ఆహారం పరిశుభ్రంగా ఉంచడం.
2. ముడి ఆహార పదార్థాలను, వండిన ఆహారాన్ని వేరుచేయడం.
3. ఆహారాన్ని పరిపూర్ణముగా వండడం.
4. సురక్షిత వాతావరణం మరియు ఉష్ణోగ్రతల వద్ద ఆహారం ఉంచడం.
5. సురక్షితమైన నీరు, ముడి పదార్థములు ఉపయోగించడం.

ప్రపంచ ఆరోగ్యసంస్థ–2015, ఏప్రియల్ 7న ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు పరిశుభ్రమైన ఆహారం పరిశుభ్రమైన, సురక్షితమైన ఆహారం తీసుకోవాలని కాంక్షిస్తోంది. తెలియని వారికి తెలపమని ప్రకటిస్తోంది.

**ఆధునిక ఆహారం – ఆరోగ్యం**

ఋతువులను అనుసరించి వాతావరణానికి అనుకూలంగా పండేపంటలు, జీవుల శరీరాన్ని, అనారోగ్యం బారినుండి రక్షిస్తాయి. కృత్రిమంగా తయారుచేసేవి, ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకున్నది. తరచు తీసుకుంటే సహజంగా శరీరము రుగ్మతకు లోనవుతుంది. 'ఆహారమే శరీరానికి ఆరోగ్యము. ఆహారమే శరీరానికి అనారోగ్యం' నేడు చిన్నతనం నుండి ఎన్నో రకాల వ్యాధుల, రోగాల బారిన పడుతున్నవారు ఉన్నారు. కొన్ని సందర్భాలలో చిన్న వయసులోనే ఎక్కువ ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. వీటన్నింటికి కారణాలు :

- తల్లి ఎంతో బాధకు ఓర్చి ప్రసవ సమయం వరకు పనిప్రదేశాలకు వెళ్ళి పనిచేయడం. ఆసమయంలో సమతులమైన ఆహారం తీసుకోకపోవడం వలన పుట్టుకతోనే శిశువు కొంత అనారోగ్యం ఎదుర్కొంటోంది.
- పేద తల్లులు సరైన ఆహారం తీసుకోకపోవడం, గర్భస్థ శిశువుకు తగిన పోషకాలు తల్లి నుండి అందకపోవడం.
- చిన్న వయసులో గర్భం ధరించడం, చాలా గ్రామాలలో బాలికలకు చిన్న వయసులోఆరోగ్య, శారీరకస్థితిని పట్టించుకోకుండా వివాహం చేయడం, వారు త్వరగా గర్భం ధరించడం, గర్భం ధరించిన ప్రారంభనెలలలో పనిప్రదేశాలకు వెళ్ళి కష్టమైన పనులు చేయడం (ఈస్థితి అసంఘటిక కార్మికులలో ఎక్కువగా వుంటుంది) ఆ ప్రభావం గర్భస్థ శిశువుపై ఎక్కువగా కనబడుతుంది.

**సుసర్ల మాధవి**, ఫ్రీలాన్స్ రచయిత్రి

- ఆధునిక సమాజంలో పరిశ్రమలు, కర్మాగారాలు, విపరీతంగా పెరగడం, వాహనాలు అధికం కావడం, ఎన్నో రకాల రసాయనాలు సమాజంలో కాలుష్య వాతావరణానికి కారణమవుతున్నాయి. కాలుష్యం వలన గర్భంలోని శిశువులకు ఎన్నో రకాల శారీరక, మానసిక రుగ్మతలు ఏర్పడుతున్నాయి. కన్ను, చెవి, గుండె, మెదడు, రక్తనాళాలకు సంబంధించి అనేక రుగ్మతలు ఎదుర్కొంటున్నారు.
- గర్భిణీ మాదక ద్రవ్యాలు సేవించడం, కొన్ని మందులు డాక్టర్‌ను సంప్రదించకుండా ఉపయోగించడం తరచు ఆవేశపడడం, అతిచల్లని, అతివేడి పదార్థాలను ద్రవ, ఘన రూపంలో తీసుకోవడం వలన బిడ్డ శారీరక వైకల్యానికి దారితీస్తుంది.
- నెలలు నిండకుండా పుట్టేబిడ్డలు అనారోగ్యానికి గురవుతున్నారు.
- ఆధునిక సమాజంలో గర్భిణీ స్త్రీ ఎన్నో రకాల సాంకేతిక, ప్రసార సాధనాలతో ఎక్కువసేపు పనిచేయడం, ఎక్కువగా ఉపయోగించడం మొదలైన కారణాలు బిడ్డపుట్టకముందు అనారోగ్యస్థితులైతే.

**బిడ్డ పుట్టిన తర్వాత**

- చిన్న వయసులోనే విపరీతమైన ధ్వనులు వినిపించడం, వివిధ రకాల వీడియోలు చూపించడం వలన లేత కనులు, చెవి, గుండె సంబంధించిన రుగ్మతలకు గురి అవుతున్నారు.
- ఎన్నో పోషకాలు కలిగిన సంప్రదాయ వంటకాలు తినకపోవడం వలన ఐరన్, కాల్షియం, మెగ్నీషియం లాంటి ముఖ్య సూక్ష్మ పోషకాలు అందడంలేదు.
- తాజా పండ్లను వదిలేసి జ్యూస్‌లకు ప్రాధాన్యత ఇవ్వడం వలన విటమిన్‌లు పూర్తిగా లభించడం లేదు. కూరగాయలు, ఆహార పదార్థాలు ఇన్‌స్టెంట్‌గా తీసుకోవడం వలన సురక్షిత ఆహారం, పోషకాహారం లభించడం లేదు.
- ఇన్‌స్టెంట్ ఫుడ్ ఎక్కువ నిల్వ వుండడం కొరకు పంచదార, ఉప్పులాంటి పదార్థాలు అధికంగా కలిపి శారీరక అనారోగ్యానికి పరోక్షంగా కారణమవుతున్నారు. ఈ సంవత్సరం తక్కువగా పంచదార వినియోగించడం, ఎక్కువగా పోషకాలు గల ఆహారం తీసుకోవడం అనేది కూడా నినాదం అయింది.
- WHO సందేశాలు అనుసరించాలంటే ఎంతో ఆలోచనతో కూడిన ఆహారం తీసుకోవడం, సురక్షిత ఆహారం తీసుకోవడం,పేద, గొప్ప తేడా ఆహారములో చూపకుండా అందరూ రక్షించబడడం, పరిశుభ్రమైన పోషకాహారం తీసుకోవడం ప్రపంచ ప్రజల ధ్యేయంగా మారాలి.

**పోషకాహారం తీసుకోవాలంటే :**

| **ఆహార పదార్థం** | | **పోషక విలువలు** |
|---|---|---|
| అన్నం (బియ్యం) | – | కార్బోహైడ్రేట్లు |
| చపాతి | – | కార్బోహైడ్రేట్లు |
| దుంపలు | – | కార్బోహైడ్రేట్లు |
| కూరగాయలు, పండ్లు | – | విటమిన్‌లు, ఖనిజాలు |
| బఠాణీలు | – | ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్‌లు |
| ఉల్లిపాయలు, మసాలా దినుసులు | – | ఖనిజాలు |
| నెయ్యి, నూనె | – | క్రొవ్వులు |
| **ఆహార పదార్థం** | | **పోషక విలువలు** |
| పప్పులు | – | ప్రోటీన్లు, ఐరన్ |
| పాలు, పాల ఉత్పత్తులు(పెరుగు) | – | క్రొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు |
| మాంసం, చేపలు, గ్రుడ్లు | – | ప్రోటీన్లు, విటమిన్లు |
| చక్కెర | – | కార్బోహైడ్రేట్లు |
| ఆకుకూరలు | – | విటమిన్‌లు |
| బెల్లం, నువ్వులు | – | ఐరన్ |

ఈ పోషకాలుగల పదార్థాలు ఆహారంలో నిత్యం ఉండేలా చూసుకోవాలి. సిఫారస్ చేయబడిన దినసరి ఆహార పరిమాణం.

| వయస్సు (బరువు) | మగవారు | స్త్రీలు(సాధారణ) | పిల్లకు పాలిచ్చే | గర్భిణీ | అందరు | బాలురు | బాలికలు |
|---|---|---|---|---|---|---|---|
| వయస్సు (సంవత్సరం) | 18–35 | 18–35 | 18–55 | 18–35 | 1–3 | 15–18 | 15–18 |
| బరువు (కె.జి.) | 70 | 59 | 59 | 59 | 13 | 59 | 54 |
| కాలరీలు | 2800 | 2000 | 2200 | 3000 | 1250 | 3400 | 2300 |
| ప్రోటీన్లు (గ్రా) | 65 | 55 | 75 | 95 | 25 | 60 | 55 |
| కాల్షియం (గ్రా) | 0.8 | 0.8 | 1.3 | 1.3 | 0.8 | 1.4 | 1.3 |
| ఐరన్ (మి.గ్రా) | 10 | 15 | 20 | 20 | 8 | 15 | 15 |
| విటమిన్ ఎ (మి.గ్రా) | 1.7 | 1.7 | 2.06 | 2.75 | 0.09 | 2.06 | 2.7 |
| విటమిన్ ఎ1 (మి.గ్రా) | 1.4 | 1.0 | 1.2 | 1.4 | 0.5 | 1.4 | 0.6 |
| విటమిన్ ఎ2 (మి.గ్రా) | 1.7 | 1.5 | 1.8 | 2.1 | 0.8 | 2.0 | 0.8 |
| నియాసిన్ (మి.గ్రా) | 18 | 13 | 10 | 20 | 9 | 22 | 30 |
| విటమిన్ డి (మి.గ్రా) | 1.0 | 0.1 | 0.1 | 0.1 | 0.1 | 0.1 | 0.1 |

ఈ పట్టిక ప్రామాణికమైనది కాదు. వ్యక్తి శరీర ధర్మాన్ని బట్టి మార్పు చేసుకోవలసిన పోషకాలెన్నో ఉన్నాయి. ఒక అవగాహనకోసం వ్యక్తి ఆహారములో పోషకాలు ఏ విధంగా తీసుకోవాలో నిర్ణయించేందుకు కొంత ఉపయోగపడుతుంది. కనీసం, గరిష్ఠం నిర్ణయించుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రమైన పోషకాహారం తీసుకొని సుఖజీవనం గడపాలి. ■

# నూతన జాతీయ గణాంక విధానము తయారీ రంగానికి ఎలా లాభదాయకం?

ఏ దేశంలోనైనా ఆర్థిక కార్యకలాపాలు క్రమానుగతంగా మారుతూ ఉంటాయి. ఆర్థిక వ్యవస్థలోని ఉత్పత్తి, గిరాకీ లలో వచ్చే మార్పుల వలన ఆర్థిక కలాపాల తీరు కూడా మారుతూ ఉంటుంది. ఉత్పత్తి విధానంలో మార్పులు నూతన సాంకేతిక ఆవిష్కరణలను బట్టి ఉంటాయి. గిరాకీ, ధరలలో వచ్చే మార్పులు వినియోగ తీరును, తద్వారా ఉత్పత్తిని ప్రభావితం చేస్తాయి. ఈ మార్పులన్నింటినీ పరిగణనలోకి తీసుకోవడానికీ, ధరలను సవరించడానికీ నిర్ణీత కాలవ్యవధిలో ఆధార సంవత్సరాన్ని మారుస్తుండటం అవసరము. దీనివల్ల మొత్తం ఆర్థిక వ్యవస్థ స్వరూపమే మారవచ్చు. అంటే మరోవిధంగా చెప్పాలంటే, ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలను తాజాగా అంచనా వేయడానికి ఇది ఎంతో అవసరము.

ఇటీవలే, మరొకసారి ఆర్థిక సంవత్సర ప్రాతిపదికను మార్చారు. అర్థగణాంకాలకు ఆధార సంవత్సరాన్ని 2004-05 నుండి 2011-12 కు మార్చారు. ఈ ఆధార సంవత్సరం మార్పుతో పాటు అనేక మూల ప్రాతిపదికలను కూడా మార్పుచేశారు. ఈ మార్పులను ఎంతో సమగ్రంగా చేసినప్పటికీ ఇంకా ఎన్నో సందేహాలు మిగిలే ఉన్నాయి. అయితే ఇలాంటి విధానపరమైన మార్పుల వల్ల అనుకోని నష్టాలుకూడా సంభవించవచ్చని ఎంతోమంది నిపుణులు హెచ్చరించారు కూడా! ఇలా ఆధార సంవత్సరం మార్చడం వల్ల వృద్ధి గణాంకాలలో వచ్చే మార్పుల వెనుకనున్న కథను వివరించడమే ఈ వ్యాసం లక్ష్యం.

సాధారణంగా పాత శ్రేణులకన్నా, సవరించిన శ్రేణులు ఎప్పుడూ మెరుగ్గానే ఉంటాయి. జాతీయ ప్రతిచయన సంస్థ అందచేసే గణాంకాల ప్రాతిపదికగా ఈ మార్పులను క్రమానుగతంగా చేస్తుంటారు. అదేసమయంలో లెక్కింపు విధానాలలోనూ, అంశాలలో కూడా మార్పులు చోటు చేసుకుంటూ ఉంటాయి. ఎన్ఐసి-2008 వారి వర్గీకరణ ప్రకారం, పరిశ్రమలను ఇంతకుముందు ఉన్న ఎనిమిది రకాలనుండి పదకొండు రకాలకు మార్చారు. అదనంగా చేరిన ఈ మూడు రకాలూ, సేవల రంగానికి చెందినవి. ప్రాథమిక విలువను నిర్ణయించడంలో Gross Value Added (GVA), వంటి నూతన ప్రాతిపదికలను చేర్చి, GDP at factor cost వంటి పాత విధానాలను వదిలివేశారు. వీటిని వివరించాలంటే, ఒక వస్తు ఉత్పత్తి ధర ప్రాతిపదికన స్థూల దేశీయోత్పత్తి, మొత్తం ఉత్పత్తి పన్నులు, రాయితీలు కలిపితే ఆధార ధర వద్ద స్థూల సవరించిన విలువ (GVA) వస్తుంది. అయితే ఈ జివిఏ అనేది ఒక ఉత్పత్తికీ, మరో ఉత్పత్తికీ మారుతూ ఉంటుంది. ఉదాహరణకు తయారీ రంగంలో సూక్ష్మ ఉత్పత్తి పన్ను ధనాత్మకంగా ఉంటే, జిడిపి కన్నా జివిఏ అధికంగా రికార్డు అవుతుంది. అలాగే జివిఏ ప్రకారం నూతన వృద్ధి గణాంకాలు పన్నులు, రాయితీలను కూడా ప్రభావితం చేస్తాయి. ఉత్పాదక పన్నుకూ, ఉత్పత్తి పన్నుకూ తేడా ఉన్నది. మొదటిది ఉత్పత్తి ప్రమాణాలకు సంబంధించనిది అయితే, రెండవది ఉత్పత్తి నాణ్యతను బట్టి మారుతూ ఉంటుంది. ఉత్పత్తి, ఉత్పాదక రాయితీల మధ్య కూడా ఇలాంటి వ్యత్యాసమే ఉన్నది. మార్కెట్ ధరలలో జిడిపి (ఇక ముందు కేవలం జిడిపిగా వ్యవహరిస్తాము) మొత్తం ఉత్పత్తి పన్ను, ఉత్పత్తి రాయితీలను (జివిఏ ధారాలలో) కలిపితే వస్తుంది. అసంఘటిత వ్యవసాయేతర రంగాలకు, లెక్కలోనికి రాని ఉత్పత్తి, సేవల విలువలను లెక్కించేందుకు కొత్తగా మొత్తం వినియోగించిన శ్రమ విలువను బట్టి లెక్కించే విధానాన్ని అమలులోకి తెచ్చారు. దీనివల్ల వివిధ కార్మికుల నిపుణత, వారు చేసే పని, మొదలైన అంశాలకు తగిన గుర్తింపు వస్తుంది. గతంలో అమలులో ఉన్న విధానంలో అయితే అన్నీ రకాల నైపుణ్యాలు కల కార్మికులనూ ఒకే గాటన కట్టే విధానం ఉండేది. కానీ, ఈ నూతన

---

**జితేందర్ సింగ్**, ఉప సంచాలకులు, పారిశ్రామిక ప్రణాళిక మరియు ప్రోత్సాహ విభాగం,
వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం. e-mail : singh.jitender@nic.in

విధానం వలన అసంఘటిత వ్యవసాయేతర రంగంలో మరింత ఖచ్చితమైన అంచనాలు వచ్చే అవకాశం ఉన్నది.

**ఆధారం సంవత్సరం మార్పు వల్ల గణాంకాలలో మార్పులు:**


సవరించిన ఆధార సంవత్సరం ఆధారంగా జివిఏ అంచనాలు 2004-05 ధరలలోని 4.5 శాతం నుండి, 2012-13 ధరల ప్రకారం 4.9 శాతంగా పెరిగింది. ఈ సవరించిన విలువ, జివిఏ అంచనా పాత ఆధార సంవత్సరం ప్రకారం 4.7 శాతం ఉంటే, నూతన ఆధార సంవత్సరం ప్రకారం 6.6 శాతానికి పెరిగింది. అదే విధంగా తయారీ రంగానికి కూడా జివిఏ పెరుగుదల రికార్డు అయింది. తయారీ రంగంలోని వివిధ రంగాల వాటా కూడా అదేవిధంగా పెరిగింది. ఇది 2011-12 లో ధరలలో 14.1 శాతం ఉంటే, 2013-14 ధరలలో 17.9 శాతానికి పెరిగింది. ఈ వ్యత్యాసాలన్నీ వీలయినంతవరకూ లోపాలను సవరించుకుంటూ అమలులోకి తెచ్చిన నూతన గణాంకాల వల్లనే వీలయినాయి. అయితే ఈ మార్పులు ఏ రంగంలో ఎంతమేరకు తేడా తెచ్చాయి అనేది ఇక్కడ ప్రధానము. దీనిని ఈ క్రింది గ్రాఫ్ లో చూడవచ్చు.

నూతన అంచనాలప్రకారం పెరుగుదలకు కారణం విధానపరమైనవే కాక, గణాంకాలను సంకలనం చేసే విధానపరమైనవి కూడా, అంటే both horizontal and vertical అన్నమాట!వీటిలో ప్రధానమైనవాటిని ఈ క్రింది విధంగా చెప్పుకోవచ్చు:

1. వ్యవస్థాపక స్థితి నుండి, సంస్థాగత కోణంలోకి చేసిన మార్పు: పరిశ్రమల వార్షిక సర్వేలలో ఉపయోగించిన వ్యవస్థాపక విధానం తయారీ మినహాయించి ఇతర కార్యకలాపాలను లెక్కలోనికి తీసుకోలేదు. సంస్థాగత విధానం ఇతర అన్నిఅనుబంధ కార్యక్రమాలను కూడా లెక్కలోనికి తీసుకుంటున్నది. ఇప్పుడు నూతన విధానంలో ఇలాంటి అనుబంధ కార్యకలాపాలన్నిటినీ కూడా తయారీ కార్యక్రమంలోనే లెక్కిస్తున్నారు.

2. నూతన అంశాలను కేంద్ర గణాంక శాఖ సర్వేలలో తీసుకోవడం: రిజిస్టర్ కానీ సంస్థల సర్వేలు (2010-11), ఉపాధి గురించిన సర్వేలు, మొదలైనవి నేడు అందుబాటులోఉన్నాయి. వీటన్నింటినీ నూతన అంచనాలలో చేర్చారు. అసంఘటిత తయారీ రంగ కార్యకలాపాలకు ప్రాతినిధ్యమే ఈ నూతన అంశాలు.

**కొత్త, పాత ఆధార సంవత్సరాల ప్రకారం స్థిరమైన ధరలలో రంగాల వారీగా వృద్ధి లో తేడాలు:**




**ఆధారం: కేంద్ర గణాంక సంస్థ.**

నూతన విధానంలో గుణించినా, లేక పాత పద్ధతిలో గుణించినా, ఇతర పరిస్థితులు మారకుండా ఉంటే, ధరలలో పెరుగుదల విధానం కూడా మారకూడదు. ఇంకోవిధంగా చెప్పాలంటే,ఆధార సంవత్సరాన్ని మార్చినంతనే, వృద్ధికి ఆటంకంగా నిలిచే కారకాలు మారకూడదు. ఇలా వ్యత్యాసాలు వస్తే, అంచనాలు సరిగా లేవని అర్థం. మొత్తమ్మీద, నూతన ప్రమాణాలు,అంచనాలు మరింత హేతుబద్ధంగా ఉన్నాయనే నమ్ముదాము. పాత లెక్కింపు విధానంలో 2013-14 సంవత్సరానికి వృద్ధిగణాంకాలను 2-3 శాతం తక్కువగా అంచనా వేశారు. ఈ వ్యత్యాస కారణాలు విధానపరమైన మార్పులకే పరిమితం కాలేదు. ఇతర సంభావిత మార్పులు,మెరుగుపరచిన విలువకట్టే విధానాలు, మొదలైనవి అన్నీ కూడా కారణమే! ఇలా

3. కార్మికుల అంచనాలలో వచ్చిన మార్పులు: అమలులోకి వచ్చిన నూతన విధానం రిజిస్టర్ కాని తయారీ సేవల సంస్థలకు చెందిన మెరుగుపరచిన కార్మిక అంచనాలను లెక్కలోకి తీసుకోకుండా అన్ని రకాల కార్మికుల శ్రమ విలువనూ ఒకే గాటన కట్టేది. నూతన విధానంలోకార్మికుల నైపుణ్యాలను బట్టి పని నిర్దేశం జరుగుతుంది.

4. రాయితీలు మినహాయించి, ఉత్పత్తి సుంకాన్ని లెక్కలోకి తీసుకోవడం: తయారీ రంగంలో ఉత్పత్తి సుంకము, ఉత్పత్తి రాయితీల మొత్తం సకారాత్మకంగా ఉంటే, వ్యవసాయ-అనుబంధ పరిశ్రమలు, విద్యుత్తు, సహజ వాయువు రంగాలలో ఇది కొంతమేర రుణాత్మకంగా ఉన్నది. మొత్తం మీద విధానపరామైన మార్పులతో పాటు ఏరకమైన మార్పుల్లోనైనా, గుత్తగా ఉత్పత్తి సుంకము, రాయితీలను మారిస్తే, సంబంధిత రంగా వృద్ధి సూచికలలో కూడా మార్పు గోచరిస్తుంది. ■



# విజ్ఞాన విపంచి

ప్రాతూరి పోతయ్యశర్మ

1. H1N1వైరస్ స్ట్రైయిన్ వేటిల్లో కనిపిస్తుంది?
(ఎ) పక్షులు (ఏవియన్) (బి) మానవులు (హ్యూమన్) (సి) పందులు (స్వైన్) (డి) పైవన్నీ (ఇన్‌ఫ్లుయెంజా లేక ఫ్లూ వచ్చినపుడు)

2. ప్లాస్మోడియం ఫాల్సిపేరం, అనే ప్లాస్మోడియం వల్ల వచ్చే ప్రధాన వ్యాధి ఏది?
(ఎ) టైఫాయిడ్ (బి) మలేరియా
(సి) ఎయిడ్స్ (డి) లెప్రసీ

3. రవీంద్రనాథ్ ఠాగోర్ జనగణమన జాతీయ గీతానికి 28-2-1919 నాడు ఎక్కడ సంగీత స్వరబాణి సమకూర్చాడు?
(ఎ) మదనపల్లి, చిత్తూరు జిల్లా (బి) కోల్‌కత్తా
(సి) శాంతినికేతన్ (డి) న్యూఢిల్లీ

4. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) లెక్కల ప్రకారం జూన్30, 2015 నాటికి ఎన్నికోట్ల డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ఫర్ ఎల్‌పిజి (డిబిటిఎల్) బాంక్ అకౌంట్లు, ఆధార్ నంబర్‌తో లింక్ అవుతాయి?
(ఎ) 17 (బి) 10 (సి) 5 (డి) 6

5. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) LARR : రైట్ టు ఫెయిర్ కాంపెన్సేషన్ & ట్రాన్స్‌ఫరెన్సీ ఇన్ లాండ్ ఎక్విజిషన్, రిహాబిలిటేషన్ & రిసెటిల్‌మెంట్ (అమెండ్ మెంట్, బిల్, 2015 (బి) LAA : లాండ్ ఎక్విజిషన్ యాక్ట్, 1894 (సి) SIA సోషల్ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ (డి) పైవన్నీ

6. ఝాన్సీ లక్ష్మీబాయి (1850 దశకం)లో 'డాక్ట్రిన్ ఆఫ్ లాప్స్'' కేసులో ఎవర్ని లాయర్‌గా నియమించుకుంది? వివరాలేవి?
(ఎ) జాన్‌లాంగ్ ఆస్ట్రేలియా) (బి) జాన్‌లాంగ్, 1845 నుండి 1864వరకు మీరట్ & ఆగ్రాల నుండి 'ది మఫిసిలైట్'' అనే న్యూస్ పేపర్ నడిపించాడు. (సి) 1842లో జాన్‌లాంగ్‌కల్ కత్తావచ్చి లాప్రాక్టీస్‌మెదలుపెట్టాడు. (డి) పైవన్నీ

7. సింగపూర్ తొలి ప్రధాని, సింగపూర్ జాతిపిత ఎవరు?
(ఎ) జాన్‌పింగ్ (బి) బాన్‌కీమూన్
(సి) కుయాన్‌కు (డి) లీక్వాన్‌యూ

8. భారత్, బంగ్లాదేశ్ సరిహద్దు రేఖ పొడవు ఎంత? (కి.మీ.లలో)
(ఎ) 3,326 (బి) 854
(సి) 1,974 (డి) 300

9. 2100MHz, 1800MHz, 900MHz, 800MHz బ్యాండ్‌ల స్పెక్ట్రం వేలంపాట వలన కేంద్ర ప్రభుత్వానికి లభించనున్న ధనం ఎంత? (కోట్ల రూపాయలలో)
(ఎ) 86 వేలు (బి) 77 వేలు
(సి) ఒక లక్షకి పైగా (డి) 50 వేలు

10. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) URL : యూనిఫార్మ్ రీసోర్స్ లోకేటర్ (బి) BCI : బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (సి) BBC : బ్రిటిష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ (డి) పైవన్నీ

11. ఇరాక్‌లో ప్రాచీన కాలపు అస్సీరియన్ సంస్కృతి చిహ్నాలున్న నిమ్రుద్‌లోగల కళా ఖండం ఏది?
(ఎ) మనిషి ముఖంఉన్న, రెక్కలున్న ఎద్దుశిల్పం
(బి) ఖడ్గమృగం (సి) చక్రం (డి) పశుపతి

12. వేటిని CLMV దేశాలంటారు?
(ఎ) కంబోడియా, లావోస్ (బి) మయన్‌మార్
(సి) వియత్నాం (డి) పైవన్నీ (ఈ దేశాలలో పెట్టుబడులు అధికంగా కావాలి)

13. ప్రభుత్వం ఇటీవల 46వ దాదాసాహెబ్ పాల్కే పురస్కారం ఎవరికి ప్రకటించింది?
(ఎ) రామానాయుడు (బి)అక్కినేని నాగేశ్వరారవు
(సి) పృధ్వీరాజ్ కపూర్ (డి) శశికపూర్

14. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ & డెవలప్‌మెంట్ అథారిటీ (PFRDA) ఛైర్మన్ ఎవరు?
(ఎ) క్షత్రపతిశివాజి (బి) హేమంత్ కాంట్రాక్టర్
(సి) ఎల్.సి. గోయెల్ (డి) మీరాకోశాంబి

15. ఇటీవల ప్రధాని మోదీ ఏదేశంలో కోస్టల్ సర్వేలెన్స్ రాడార్ సిస్టమ్ (సిఎస్ఆర్ఎస్)ను ప్రారంభించారు?
(ఎ) సిషెల్స్ (బి) అమెరికా (సి) నేపాల్ (డి) మాల్దీవులు

16. ముద్రా బ్యాంక్ వివరాలేవి?
(ఎ) మైక్రోయూనిట్స్ డెవలప్‌మెంట్ రీఫైనాన్స్ ఏజన్సీ (బి) రూ. 20,000కోట్ల కార్పస్‌ఫండ్ & రూ. 3,000 కోట్ల క్రెడిట్ గ్యారంటీ ఫండ్ (సి) భారతదేశంలో ఉన్న 5.77కోట్ల స్మాల్ బిజినెస్ యూనిట్లకు ఉపయోగపడుతుంది
(డి) పైవన్నీ

17. శ్రీలంక సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ ఎవరు?
(ఎ) అర్జున మహేంద్రన్ (బి) ఎం. రవీంద్రన్
(సి) మృణాళిని ముఖర్జీ (డి) రాజేందర్ పూరి

18. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 1987 : ఇండో - శ్రీలంక ఒప్పందం (రాజీవ్‌గాంధీ) (బి) 1979 : మొరార్జీ దేశాయ్, శ్రీలంక పార్లమెంట్‌లో ప్రసంగించారు.
(సి) 2012 : సుష్మస్వరాజ్ శ్రీలంక దర్శించారు
(డి) పైవన్నీ

19. వారణాశి-ఖాట్మాండ్ బస్‌సర్వీస్ వివరాలేమిటి?
(ఎ) దీన్ని భారత్ - నేపాల్ మైత్రి బస్ సేవా అన్నారు (బి) వారణాశి- అజాంఘర్ - గోరఖ్ పూర్ - సోనౌలి ' మహారాజ్ గంజ్ జిల్లా)ల గుండా ప్రయాణిస్తుంది (సి) 12 గంటల బస్సు ప్రయాణం (డి) పైవన్నీ రూ. 1333/- ఒకవైపు ప్రయాణ చార్జీ)

20. మహారాష్ట్ర యానిమల్ ప్రిజర్వేషన్ బిల్, 1995 వివరాలేమిటి?
(ఎ) దీనికి రాష్ట్రపతి ఆమోదం లభించింది.
(బి) జంతువులు రాష్ట్రముల లిస్ట్ (జాబితా)లో ఉన్నాయి (సి) ఆవులు, ఆవుదూడలు, ఎద్దులు వధించడం నిషేధించారు, మహారాష్ట్రలో
(డి) పైవన్నీ

21. క్రొత్తగా విడుదల చేయనున్న ఒక్క రూపాయి నోట్ మీద ఏ బొమ్మ ఉంటుంది? వివరాలేవి?
(ఎ) అశోకస్తంభం (బి) ఫైనాన్స్ సెక్రటరీ సంతకం ఉంటుంది (సి) రెండు దశాబ్దాల తర్వాత మళ్ళీ రూపాయినోట్లు విడుదల చేస్తున్నారు (డి) పైవన్నీ

22. జమ్మూ & కాశ్మీర్ 12వ ముఖ్యమంత్రిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
(ఎ) ముఫ్తీ మొహమ్మద్ సయీద్ (బి) సజ్జద్ గని లోన్ (సి) ఒమర్ అబ్దుల్లా (డి) ఫరూక్ అబ్దుల్లా

23. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) నిర్మల్ : పెయింటింగ్స్ & బొమ్మల పరిశ్రమ (బి) చెరియాల్ : స్క్రోల్ పెయింటింగ్స్
(సి) పెంబర్తి : మెటల్ క్రాఫ్ట్ (డి) పైవన్నీ

24. నిర్మల్ బొమ్మలు వేటితో తయారు చేస్తారు?
(ఎ) తెల్లపొనికి (లేక) వైట్ శాండల్‌వుడ్
(బి) టేకు (సి) వెదురు (డి) రక్తచందనం

25. దీగ్ ప్యాలెస్ వివరాలేమిటి?
(ఎ) 1772లో రాజస్తాన్‌లో భరత్‌పూర్ పాలకులు నిర్మించారు, వారి వేసవి విడిదిగా
(బి) 1970దశకంలో ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా స్వాధీనం చేసుకుంది.
(సి) దీనిలో 800 ఫౌంటేన్లు, విశాలమైన గదులు ఉన్నాయి (డి) పైవన్నీ

26. మాతృభాష రోజు ఎప్పుడు?
(ఎ) ఫిబ్రవరి 21 (బి) మార్చి 21
(సి) జూన్ 21 (డి) డిసెంబర్ 23

27. ముస్లింల ఆర్థిక విద్యాపర వెనకబాటుతనాన్ని అధ్యయనం చేసినవి ఏవి?
(ఎ) సఛార్ కమిటి (బి) రంగనాథ్‌మిశ్ర కమిషన్
(సి) మొహమూదుర్ - రెహమాన్ స్టడి గ్రూప్
(డి) పైవన్నీ

28. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ లో కొత్తగా వచ్చిన సభ్యులెవరు?
(ఎ) నారాయణ్‌రావ్ (బి) మీనాక్షిజైన్
(సి) శరదిందు ముఖర్జీ (డి) పై అందరూ

29. బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా కొత్త ప్రెసిడెంట్ ఎవరు?
(ఎ) జగ్మోహన్ దాల్మియా
(బి) అనిరుధ్ చౌధురి
(సి) అనురాగ్ ఠాకూర్ (డి) రాజీవ్ శుక్ల

30. జమ్ము & కాశ్మీర్ ఉప ముఖ్యమంత్రి ఎవరు?
(ఎ) నిర్మల్ సింగ్ (బి) అల్తాబ్ బుఖారి
(సి) హసీబ్ ద్రాబు (డి) సజ్జద్‌లోన్

31. చమేలీదేవి జైన్ అవార్డు ఏ రంగంలో ప్రతిభ కనబర్చిన మహిళలకు ఇస్తారు?
(ఎ) క్రీడలు
(బి) రచనా రంగం
(సి) రాజకీయం (డి) జర్నలిజం

32. భారతదేశ మొదటి లోక్‌సభ స్పీకర్ ఎవరు?
(ఎ) జి.ఎస్. పాఠక్ (బి) జి.వి. మ్యాలంకార్
(సి) మాడభూషి అనంతశయనం అయ్యంగార్
(డి) నీలం సంజీవరెడ్డి

33. డిసెప్షన్ ఐలాండ్ (దీవి) ఎక్కడుంది?
(ఎ) పసిఫిక్ మహాసముద్రం (బి) అంటార్కిటికా
(సి) ఆర్కిటెక్ మహాసముద్రం (డి) రష్యాదగ్గర

34. ఇటీవల బంగ్లాదేశ్‌ను సందర్శించిన భారతదేశపు ముఖ్యమంత్రి ఎవరు?
(ఎ) నితీష్ కుమార్ (బి) మమతా బెనర్జీ
(సి) ఓ. పన్నీర్ సెల్వన్(డి)దేవేంద్ర ఫడ్నవీస్

35. ఐపిఎల్ 8 మ్యాచ్‌లకోసం నిర్వహించిన వేలంపాటలో ఎవరికి రూ. 16కోట్ల ఆఫర్ లభించింది?
(ఎ) యువరాజ్ సింగ్ (ఢిల్లీ డేర్ డెవిల్స్)
(బి) గౌతం గంభీర్ (కోల్‌కత్తా నైట్ రైడర్స్)
(సి) ఆండ్రూఫ్లింటాఫ్ (చెన్నయ్ సూపర్‌కింగ్స్)
(డి) ఎం.ఎస్.ధోనీ (చెన్నయ్ సూపర్ కింగ్స్)

36. డైమండ్ రీసెర్చ్ & మార్కెంటైల్ (డ్రీమ్) సిటి ఎక్కడ నిర్మిస్తున్నారు?
(ఎ) జైపూర్ (బి) సూరత్, గుజరాత్
(సి) బెంగళూరు (డి) న్యూఢిల్లీ

37. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) భారతదేశంలో ఉన్న 4120 ఎం.ఎల్.ఎలలో 360 మహిళా ఎం.ఎల్.ఎలు (బి) నాగాలాండ్, మిజోరం, పాండిచ్చేరిలలో మహిళా ఎం.ఎల్.ఎలు లేరు (సి) ఢిల్లీ ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లలో మహిళా మంత్రులు లేరు (డి) పైవన్నీ

38. 65వ బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, 2015 అవార్డులు ఎవరెవరికిచ్చారు? వివరాలేమిటి?
(ఎ) గోల్డెన్ బేర్ అవార్డు : జాఫర్ పనాహి (బి) నగేష్ కుకునూర్ సినిమా 'ధనక్'కి జనరేషన్ కెప్లన్ ఇంటర్నేషనల్ బహుమతి & 7500యూరోలు బహుమతిగా ఇచ్చారు (సి) ఉత్తమ షార్ట్‌ఫిల్మ్ : హోసన్నా (డి) పైవన్నీ

39. డా॥ వై నాయుడమ్మ మెమోరియల్ అవార్డ్ 2014 ఎవరికిచ్చారు?
(ఎ) టెస్సి థామస్ & గీతవరధన్
(బి) వి.కె. సారస్వత
(సి) శాంపిట్రోడా (డి) ఎ. శివథానుపిళ్లై

40. ఎలక్టోరల్ రోల్ ప్యూరిఫికేషన్ & అథెంటికేషన్ డ్రైవ్ (ఓటర్ల జాబితా, ఆధార్‌కార్డ్ నంబర్‌తో లింక్ చేయడం) ఎన్ని జిల్లాల్లో చేపట్టనున్నారు?
(ఎ) 676 (బి) 600
(సి) 500 (డి) 300

41. 36వ నేషనల్ గేమ్స్ ఎక్కడ నిర్వహిస్తారు?
(ఎ) గోవా (బి) రాంఛీ
(సి) ఈటానగర్ (డి) ఇంఫాల్

42. 35వ నేషనల్ గేమ్స్‌లో రాజాభాలేంద్రసింగ్ ట్రోఫీ ఎవరికిచ్చారు?
(ఎ) సర్వీసెస్ టీం (బి) సాజన్‌ప్రకాష్
(సి) ఆకాంషా వోరా (డి) ప్రీజశ్రీధరన్

43. "పీటర్ పాన్ సిండ్రోం" దేనికి సంబంధించిన అంశము?
(ఎ) కల్పితపాత్ర ఇది. వ్యాపార సంస్థలు, చిన్నవిగానే ఉండిపోవటానికి ఇష్టపడతాయి, అవినీతి బాధ తప్పక్రోవటానికి(బి) ఆరోగ్య సమస్య (సి) విద్యార్థుల సమస్య (డి) రాజకీయ నాయకుల మానసిక సమస్య

44. 2019 నాటికి భారతదేశం విద్యుత్‌శ్చక్తి మిగులు దశకు చేరుకోవడానికి దోహదపడే అంశాలేవి?
(ఎ) 32,000ఎం.డబ్ల్యు థర్మల్ పవర్ స్టేషన్లు 25 సంవత్సరాలు పాతవి. వీటిని బాగుచేయాలి (బి) 70ఎండబ్ల్యు పవర్ ప్లాంట్‌లలో అండర్ యుటిలైజేషన్‌లో ఉన్నాయి. దీన్ని సరిదిద్దాలి. (సి) 14000ఎండబ్ల్యు గ్యాస్ ఆధారిత పవర్ ప్లాంట్‌లు మూసేశారు, గ్యాస్ లేక వీటిని మళ్లీ పనిచేసేటట్లు చేయాలి (డి) పైవన్నీ (ఇవిగాక సాంప్రదాయేతర ఇంధన వనరులతో విద్యుశ్చక్తి ఉత్పత్తి చేయాలి)

45. ఇండియా – చైనా సరిహద్దు పొడవు ఎంత?
(ఎ) 3000 కి.మీ (బి) 3488 కి.మీ
(సి) 2500 కి.మీ (డి) 1500 కి.మీ

46. చైనా ప్రారంభించిన "బెల్ట్& రోడ్" ఇనీషియేటివ్స్‌లో ప్రముఖ పాత్ర వహించే దేశం ఏది?
(ఎ) రష్యా (బి) జపాన్
(సి) యుఎస్ఎ (డి) ఇటలీ

47. రెండవ ప్రపంచయుద్ధం పూర్తయి 2015కి ఎన్ని సంవత్సరాలు పూర్తయ్యాయి?
(ఎ) 70 (బి) 50 (సి) 40 (డి) 45

48. యుఎస్ఎలో రక్తఆదివారం (బ్లడ్ సన్‌డే) దేనికి సంబంధించినది? వివరాలేమిటి?
(ఎ) 1965లో సెల్మా నుండి మాండ్ గోమెరీ వరకు సివిల్ రైట్స్ మార్చ్ (పౌరహక్కుల యాత్ర) (బి) ఎడ్మండ్ పెట్టస్ బ్రిడ్జ్ మీదుగాయాత్రచేశారు (సి) మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్ చేపట్టిన ఉద్యమం వలన 1965లో వోటింగ్ రైట్స్ యాక్ట్ ఆమోదించారు (డి) పైవన్నీ

49. 2015లో ఆల్ ఇంగ్లాండ్ బాట్మింటన్ ఛాంపియన్ షిప్ గెలిచింది ఎవరు?
(ఎ) కెరోలినామారిన్ (బి) సైనా నెహ్వాల్
(సి) పుల్లెల గోపీచంద్ (డి) ప్రకాష్ పడుకొనే

50. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 'దిమిస్టరీ మాన్యువల్' : రాబిన్ శర్మ
(బి) ' జస్ట్ ది వే యుఆర్' : సంజీవ్ రంజన్
(సి) 'కిండిల్డ్ లైవ్స్' : సంగీతషా (డి) పైవన్నీ
(పుస్తకాలు : రచయితలు / రచయిత్రులు)

51. భారత ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి, 2015లో చేసుకున్న ఒప్పందం ప్రకారం, జనవరి 2016 నాటికి ద్రవ్యోల్బణాన్ని ఆర్‌బిఐ ఎంతలోపు ఉంచాలి?
(ఎ) 6% (బి) 5.11% (సి) 4% (డి) 3%

52. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న మరియు ప్రారంభించబోయే విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలేవి?
(ఎ) సింగరేణి థర్మల్ పవర్‌స్టేషన్, జైపూర్, ఆదిలాబాద్ జిల్లా (బి) భూపాలపల్లి కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ (సి) ఎన్‌టిపిసి, రామగుండం (డి) పైవన్నీ

53. నేషనల్ బుక్‌ట్రస్ట్ (ఎన్‌బిటి) క్రొత్త చైర్మన్‌ఎవరు?
(ఎ) బల్‌దేవ్‌భాయ్ శర్మ (బి) వినోద్ మెహతా
(సి) శభముద్గల్ (డి) కైలాష్‌ఖేర్

54. బ్యాంకుల ప్రయారిటీ సెక్టార్ లెండింగ్ (పిఎస్‌ఎల్)లో చేర్చిన నూతన అంశాలేవి?
(ఎ) శానిటేషన్, హెల్త్‌కేర్
(బి) డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీలు
(సి) రెన్యువల్ బుల్ ఎనర్జీ (డి) పైవన్నీ

55. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ANBC : ఎడ్జెస్టెడ్ నెట్ బాంక్ క్రెడిట్
(బి) CEOBE : క్రెడిట్ ఈక్విలెంట్ ఆఫ్ –బాలెన్స్‌షీట్ ఎక్స్ పోజర్
(సి) TARC : టాక్స్ ఎడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్ కమిషన్ (డి) పైవన్నీ

56. మొత్తం పారిశ్రామిక ఉత్పత్తిలో భారతదేశపు కోర్‌సెక్టార్ ఎంతశాతం ఉంటుంది?
(ఎ) 38% (బి) 20% (సి) 60% (డి) 80%

57. 2015–16 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రకారం, ఎన్ని టన్నుల బంగారంసేకరణకోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.
(ఎ) 150 (బి) 20,000
(సి) 500 (డి) 1000

58. ప్రస్తుత సంవత్సరాన్ని 'గోల్డిలాక్' (సరైన) సంవత్సరం అని ఏ సంస్థ తెలిపింది?
(ఎ) నోమూరా (బి) టిసిఎస్
(సి) ఎస్ఐబిఐ (డి) ఆర్‌బిఐ

59. నేషనల్ క్లీన్ ఎనర్జీఫండ్ (ఎన్‌సిఇఎఫ్)కోసం, కోల్ ఇండియా లిమిటెడ్ ప్రతి టన్ను బొగ్గుకి ఎంత సెస్ (పన్ను) చెల్లించి, 2015–16 ఎన్‌సిఇఎఫ్ ఫండ్ రూ. 30వేల కోట్లు పెరగటానికి దోహదపడుతుంది?
(ఎ) 50 (బి) 200 (సి) రూ.150 (డి) రూ.100

60. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ)'కొర్రుగేటిడ్ స్లెసెస్ : శోభితాసేన్‌గుప్త
(బి) 'ది గోల్డ్ మైన్ ఎఫెక్ట్ :రాస్మస్ ఆంకర్ సెన్
(సి) ది లైవ్స్ ఆఫ్ అదర్స్ : నీల్ ముఖర్జీ (డి) పైవన్నీ

61. అమర్త్యసేన్‌కి ఇటీవల వచ్చిన అవార్డు ఏది?
(ఎ) ఛార్లెస్టన్ –ఇఎఫ్‌జి జాన్‌మేనార్డ్ కీన్స్ ప్రైజ్ 2015 (బి) నోబుల్ బహుమతి (ఎకనామిక్స్‌లో) (సి) యష్ భారతి అవార్డు 2015 (డి) జ్ఞానపీఠ్ అవార్డు 2015

62. స్వదేశీయంగా తయారు చేసిన టీకా మందు రోటా వాక్ దేన్ని నివారిస్తుంది?
(ఎ) మలేరియా (బి) నీళ్ళ విరోచనాలు
(సి) క్షయ (డి) పోలియో

63. మొదటి ప్రపంచయుద్ధంలో (1914–1918) పాల్గొన్న 1.5 మిలియన్ సైనికులలో 74వేల సైనికులు అమరులైరి. వారి పేర్లు ఎక్కడ రాసి ఉన్నాయి?
(ఎ) ఇండియా గేట్ గోడలమీద (న్యూఢిల్లీ)
(బి) గేట్ వే ఆఫ్ ఇండియా (ముంబయ్)
(సి) తాజ్ మహల్ (ఆగ్రా) (డి) ఎర్రకోట ఢిల్లీ

64. సోలార్ ఇంపల్స్ అనే తొలిసౌరశక్తి ఆధారిత విమానం ఏఏ దేశాలు, ప్రదేశాలు దర్శిస్తుంది?
(ఎ) అబుధాబి, మస్కట్ (బి) గుజరాత్, వారణాశి (సి) మాండ్లే (మయన్‌మార్), చైనా, యుఎస్ (డి) పైవన్నీ

65. ఎంత ఆస్తి ఉన్న వాళ్ళని అల్ట్రాహై నెట్‌వర్త్ ఇండివిడ్యువల్స్ (యుహెచ్ఎన్‌డబ్ల్యుఐ) అంటారు? (మిలియన్ డాలర్లలో)
(ఎ) 30 (బి) 20
(సి) 15 (డి) 10

66. మార్చి 2015, రెండవ వారంలో (సోమవారం (బ్లాక్‌మండే)గా బాంబేస్టాక్ఎక్చేంజ్ సెన్‌సెక్స్ 604.17 పాయింట్లు పడిపోవడానికి కారణాలు?
(ఎ) యుఎస్ ఫెడరల్ రిజర్వు వడ్డీరేటు పెంచుతుందనే ప్రచారం (డాలర్ రేటు బలపడడం) (బి) యుఎస్ & యూరోజోన్ బాండ్ రేట్లు పెరగడం (సి) యుఎస్ఎ నిరుద్యోగ రేటు 5.5శాతానికి తగ్గిపోవడం (డి) పైవన్నీ

67. ఇంటర్‌నెట్ డొమైన్ నేమ్ సిస్టం పరిపాలన వ్యవహారాలు ఏ సంస్థ చూస్తుంది?
(ఎ) ICANN (ఇంటర్నెట్ కార్పొరేషన్ ఫర్ ఎసైన్డ్ నేమ్స్ & నంబర్స్) (బి) UNESCO (సి) UNICEF (డి) WTO

68. జల్దా పారా నేషనల్ పార్క్ (పశ్చిమబెంగాల్)లో ఉన్న ఖడ్గమృగాల సంఖ్య ఎంత?
(ఎ) 250 (బి) 200 (సి) 50 (డి) 40

69. ఖడ్గమృగాలు అధిక సంఖ్యలో ఉన్న జాతీయ పార్కు లేవి?
(ఎ) కాజీరంగ నేషనల్ పార్క్ (బి) జల్దా పారానేషనల్ పార్కు (సి) గోరుమార నేషనల్ పార్కు (డి) పైవన్నీ

70. మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ & యునిసెఫ్ ప్రకారం ఆడపిల్లల విద్య (జెండర్ రిలేటెడ్ ఎడ్యుకేషన్ ఇండికేటర్స్)లో ఏవి ముందు ఉన్నాయి?
(ఎ) ఢిల్లీ (బి) కేరళ
(సి) తమిళనాడు (డి) పైవన్నీ

71. భారత ప్రధానమంత్రి సందర్శించిన 3 దేశాలు ఏవి (ఇండియన్ ఓషన్ ఫోరేలో)?
(ఎ) శ్రీలంక (బి) సీషెల్స్
(సి) మారిషస్ (డి) పైవన్నీ

72. టైగర్ ఆఫ్ మైసూర్ అని ఎవర్ని అంటారు?
(ఎ) టిప్పుసుల్తాన్ (బి) హైదర్ ఆలీ
(సి) ఛత్రపతి శివాజి (డి) జహంగీర్

73. యెలెనా సెరోవా, అలెగ్జాండర్ సమెకుత్యేవ్, బారీవిల్‌మోర్ ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుండి భూమికి తిరిగి వచ్చారు. మార్చి 28,2015 నాడు మరో బ్యాచ్ రష్యా అంతరిక్షయాత్రికులు ఎక్కడ నుండి బయలు దేరుతారు?
(ఎ) బైకనూర్, కజకిస్తాన్ (బి) శ్రీహరి కోట (సి) కౌరు, ఫ్రెంచ్ గయానా (డి) కేప్‌కేనరవాల్

74. రంజీట్రోఫీ (2015) 213 పరుగులు చేసి ఇన్నింగ్స్ గెల్చుకున్న జట్టు ఏది?
(ఎ) కర్నాటక (బి) తమిళనాడు
(సి) పంజాబ్ (డి) మహారాష్ట్ర

75. ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఎంతశాతం అనుమతించారు?
(ఎ) 26% (బి) 49%
(సి) 74% (డి) 100%

76. ప్రస్తుతం ఇన్స్యూరెన్స్ పెనెట్రేషన్ భారత దేశంలో 3శాతం ఉంది. ఇది 6శాతానికి పెరిగితే ఎంత కాపిటల్ కావాల్సి ఉంటుంది?
(ఎ) రూ. 40,000 నుండి రూ. 50,000కోట్లు
(బి) రూ. 20,000 (సి) రూ. 10,000
(డి) రూ. 25,000

77. టెర్రీఫాట్‌ఛాట్ రాసిన పుస్తకాలు ఏవి?
(ఎ) ది కలర్ ఆఫ్ మ్యూజిక్ (బి) ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్ (సి) డాంగ్ డాన్స్ (డి) కుకూన్

78. ఐఎన్ఎస్ అల్లెప్పీ వివరాలేవి?
(ఎ) దీన్ని జూన్, 1980లో యుఎస్ఎస్ఆర్ నుండి భారతదేశం కొనుగోలు చేసింది (బి) ఓడ రేవుల దగ్గర, శత్రువులు ఉంచిన బాంబులను పసిగట్టి, నాశనం చేయగలదు (సి) 35 సంవత్సరాల సేవల తర్వాత డి కమిషన్ చేశారు. (డి) పైవన్నీ

79. ఏప్రిల్ 2014 – ఫిబ్రవరి 2015 మధ్యకాలంలో భారతదేశ ఎగుమతులు ఎంత? (యుఎస్ బిలియన్లలో)
(ఎ) 286.58 (బి) 200
(సి) 250 (డి) 220

80. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 2014–15లో భారతదేశ ఎగుమతులు లక్ష్యం : యుఎస్ 320 బిలియన్ డాలర్లు
(బి) ఫిబ్రవరి, 2014లో భారతదేశం దిగుమతి చేసుకున్న బంగారం : 1.98బిలియన్ డాలర్లు
(సి) ఫిబ్రవరి 2014లో భారత దేశ ట్రేడ్ డెఫిసిట్ (లోటు) : 8.3 బిలియన్ డాల్లు (డి) పైవన్నీ

81. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) మహాబోధి టెంపుల్ : అనురాధపుర, శ్రీలంక (బి) బుద్ధగయ : బీహార్ (సి) సారనాథ్ : యుపి (డి) పైవన్నీ

82. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) జిల్లా పరిషత్‌లు : 9 (చైర్మన్‌లు)
(బి) జడ్‌పిటి మెంబర్లు : 443 (సి) ఎంపిటిసి మెంబర్లు : 6525 & సర్పంచులు : 8778 (డి) పైవన్నీ (తెలంగాణా రాష్ట్రంలో)

83. సింధుదుర్గ్ సముద్ర తీరం ఎక్కడుంది?
(ఎ) మాల్వన్, మహారాష్ట్ర (బి) పశ్చిమబెంగాల్
(సి) ఒడిషా (డి) తమిళనాడు

84. పగడాల రీఫ్‌లు (కోరల్ రీఫ్‌లు) ఎక్కడున్నాయి?
(ఎ) మన్నార్ గల్ఫ్ (బి) కచ్‌గల్ఫ్
(సి) లక్షద్వీప్, అండమాన్ & నికోబార్ దీవులు
(డి) పైవన్నీ

85. 'శాం' & ఖురి అనే ఇసుక తిన్నెలు (శాండ్ డ్యూన్స్) ఎక్కడున్నాయి?
(ఎ) జై సల్మేర్ (రాజస్థాన్) (థార్ఎడారి ప్రాంతం) (బి) పంజాబ్ (సి) శ్రీనగర్
(డి) అరుణాచల్ ప్రదేశ్

86. తలబీర –2 (మహానది) బొగ్గు గనులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
(ఎ) ఒడిషా (బి) మహారాష్ట్ర
(సి) బీహార్ (డి) జమ్ము & కాశ్మీర్

87. మాహే ఏ దేశంలో ఉంది?
(ఎ) సీషెల్స్ (రాజధాని విక్టోరియా)
(బి) పాకిస్తాన్ (సి) మాల్దావులు
(డి) దక్షిణాఫ్రికా

88. ఇండియా – మారిషస్ వేటిమీద సంతకాలు చేశాయి?
(ఎ) ఓషన్ ఎకానమీ లేక బ్లూ ఎకానమీ ఒప్పందం (బి) అగా – లెగా దీవులు రవాణ సౌకర్యం ఒప్పందం (సి) మారి టైం (సముద్ర యాన) రక్షణ సదుపాయాలు(డి) పైవన్నీ

89. ఛోటా భారత్ అనిపిలిచే మారిషస్‌ని 1970లో ఎవరు సందర్శించారు?
(ఎ) ఇందిరాగాంధీ (బి) మొరార్జీదేశాయ్
(సి) జవహర్‌లాల్ నెహ్రూ (డి) వి.పి.సింగ్

**జవాబులు (ఏప్రిల్ 2015)**

| | | | |
|---|---|---|---|
| 1 – డి | 23 – డి | 45 – బి | 67 – ఎ |
| 2 – బి | 24 – ఎ | 46 – ఎ | 68 – బి |
| 3 – ఎ | 25 – డి | 47 – ఎ | 69 – డి |
| 4 – ఎ | 26 – ఎ | 48 – డి | 70 – డి |
| 5 – డి | 27 – డి | 49 – ఎ | 71 – డి |
| 6 – డి | 28 – డి | 50 – డి | 72 – ఎ |
| 7 – డి | 29 – ఎ | 51 – ఎ | 73 – ఎ |
| 8 – ఎ | 30 – ఎ | 52 – డి | 74 – ఎ |
| 9 – సి | 31 – డి | 53 – ఎ | 75 – బి |
| 10 – డి | 32 – బి | 54 – డి | 76 – ఎ |
| 11 – ఎ | 33 – బి | 55 – డి | 77 – ఎ |
| 12 – డి | 34 – బి | 56 – ఎ | 78 – డి |
| 13 – డి | 35 – ఎ | 57 – బి | 79 – ఎ |
| 14 – బి | 36 – బి | 58 – ఎ | 80 – డి |
| 15 – ఎ | 37 – డి | 59 – బి | 81 – డి |
| 16 – డి | 38 – డి | 60 – డి | 82 – డి |
| 17 – ఎ | 39 – ఎ | 61 – ఎ | 83 – ఎ |
| 18 – డి | 40 – ఎ | 62 – బి | 84 – డి |
| 19 – డి | 41 – ఎ | 63 – ఎ | 85 – ఎ |
| 20 – డి | 42 – ఎ | 64 – డి | 86 – ఎ |
| 21 – డి | 43 – ఎ | 65 – ఎ | 87 – ఎ |
| 22 – ఎ | 44 – డి | 66 – డి | 88 – డి |
| | | | 89 – ఎ |

# దర్పణం

### తల్లిదండ్రులతో మరొక్కరు



ఇప్పటి వరకు ప్రపంచంలో మనుషుల జన్మకు ఒక తండ్రి, ఒక తల్లి కారణమవుతున్నారు. కానీ, ఇక పై ఒక పురుషుడు, ఇద్దరు స్త్రీలు, లేదా ఒక స్త్రీ ఇద్దరు పురుషులకు ఒక సంతానం అనేది ఒక విప్లవాత్మకమైన నిర్ణయంగా మారనున్నది. బ్రిటన్ ప్రభుత్వం ఈమేరకు ఇలా ముగ్గురు వ్యక్తులనుండి డిఎన్ఏ సేకరించి బిడ్డలకు జన్మ ఇవ్వడానికి అధికారికంగా అనుమతినిచ్చిన ప్రపంచంలోని మొదటి దేశం అయింది.

### రక్షణ సిబ్బందికి టోల్ గేట్ చార్జీల మినహాయింపు




రక్షణ దళాల సిబ్బంది ఇప్పుడు రాజమార్గాలలో( హై వేస్) ప్రయాణించే సమయంలో టోల్ పన్ను చెల్లించ నక్కరలేదు. ఇంతవరకు కేవలం విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి మాత్రమే ఈ మినహాయింపు ఉండేది కానీ, ఇప్పుడు దీనిని అందరికీ సాధారణ సమయాలలో కూడా వర్తింపచేస్తారు. అర్మేడ్ ఫోర్సెస్ ట్రిబునల్ ఈమేరకు ఒక ప్రకటన చేసింది.


### హిమాచల్ ఈ-బడ్జెట్



మార్చి 11వ తేదీన హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి కాగితంతో పనిలేని బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్నది. అందుబాటులోనున్న సమాచారం ప్రకారం బడ్జెట్‌కు సంబంధించిన అన్నీ డాక్యుమెంట్లు, అంచనాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. కేవలం 10 కాపీలను మాత్రమే రికార్డు కోసం ముద్రిస్తారు. ముఖ్యమంత్రి వీరభద్ర సింగ్ ఆగష్టు 04, 2014న ప్రారంభించిన ఈ-విధాన్ సిస్టమ్‌లో సమాచారాన్ని అంతా అందుబాటులో ఉంచుతారు. రాష్ట్ర శాసన సభాపతి బి. బి. బుటైల్ శాసనసభ యొక్క రోజువారీ పని కూడా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందని చెప్పారు.

దీనివల్ల రాష్ట్రానికి సంవత్సరానికి 15 కోట్ల రూపాయల పొదుపే కాదు, వేల చెట్లు కూడా రక్షించబడతాయి.

### తస్మాత్ జాగ్రత్త!



మనదేశంలో ఇయర్ ఫోన్లు పెట్టుకుని యువతి/యువకులు కాలం గడపడం మనం చూస్తూనే ఉన్నాము. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి సమాచారం ప్రకారం, దీని అతి వాడకం వల్ల 1.1 బిలియన్ టీనేజర్లు, యువతి, యువకులు బధిరులుగా మారే ప్రమాదమున్నదట! జాగ్రత్త సుమా!

### ప్రవాస భారతీయులకు ఒక ఉపశమనం




భారత ప్రభుత్వం ప్రవాస భారతీయుల సమస్యల పరిష్కారానికి “మదద్” అనే ఒక ఆన్‌లైన్ సౌకర్యాన్ని ఏర్పరచింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధ్వర్యంలో నడిచే ఈ వెబ్‌సైట్‌లో ప్రవాస భారతీయులు తమ ఫిర్యాదులను నమోదు చేసుకుంటే, పూర్తి నమ్మదగిన సేవ ధృక్పథంతో వాటిని పరిష్కరిస్తారు. సమస్య పరిష్కారంలో తీసుకునే చర్యలను వెంబడించి, వాటి సంపూర్ణ పరిష్కారానికి కృషి చేస్తారు. ఫిర్యాదుదారు, ఒకసారి తన ఫిర్యాదును నమోదు చేసుకున్నా తరువాత, పరిష్కార ప్రగతిని ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు. విదేశాలలో ఎవరైనా భారతీయులు గానీ, వారి బంధువులు గాని మరణిస్తే, వారి అవశేషాలను దేశానికి తిరిగి తీసుకురావటానికి ఈ విధానంలో అధిక ప్రాధాన్యమిస్తారు. చెన్నై, గువాహటి, హైదరాబాద్, కాలికట్‌లలో తమ శాఖలను ప్రారంభించి ఈ సేవలను అందచేస్తారు. దీనికోసం మంత్రిత్వ శాఖలో ఒక కాల్ సెంటర్ ను కూడా ప్రారంభించారు.


### హైదరాబాద్ కు మరో కీర్తి కిరీటం



ముంబై, బెంగుళూరు వంటి మహానగరాలను తోసిరాజని మన హైదరాబాద్ నేడు మొత్తం దేశంలో జీవించడానికి అనుకూలమైన నగరంగా గుర్తింపు తెచ్చుకున్నది. ‘‘Mercer"s "Quality of Living Report-2015" అనే ఒక అంతర్జాతీయ సర్వే ప్రకారం, హైదరాబాద్ దేశంలో మొదటి స్థానాన్ని ఆక్రమించడమే కాదు, మొత్తం ప్రపంచంలో 230 నగరాలలో చేసిన సర్వేలో 138 వ స్థానాన్ని జీవన ప్రమాణ

రీత్యా ఆక్రమించింది. జాబితాలో వరుసగా రెండవ సంవత్సరం కూడా వియన్నా (ఆస్ట్రియా దేశం) మొదటిస్థానాన్ని ఆక్రమించింది. మన దేశంలో హైదరాబాద్‌తో పాటు, పుణె (145), బెంగుళూరు (146), చెన్నై(151), ముంబై(152), న్యూఢిల్లీ(154) మరియు కొలకటా(160) స్థానాలలో ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయి పాఠశాలలు, ప్రధానంగా ఇంగ్లీష్ మాట్లాడే పాఠశాలల వల్ల హైదరాబాద్ కు ఈ గుర్తింపు వచ్చిందని మెర్సెర్ సంస్థ పేర్కొంది. వియెన్నా తరువాత, జురిచ్, ఆక్లెండ్, మ్యూనిచ్, వాంకూవర్, దుస్సెల్డోర్ఫ్, ఫ్రాంక్‌ఫర్ట్, జెనేవా, కోపెన్‌హేగన్ మరియు సిడ్నీ నగరాలే మొదటి పది స్థానాలలో ఉన్నాయి. అట్టడుగు స్థానంలో బాగ్దాద్ ఉన్నది. దక్షిణ ఆసియాలోని మరే ఇతర దేశాలకన్నా, భారతదేశంలోని నగరాలే క్షేమమని ఈ అధ్యయనం పేర్కొంది. రాజకీయ, విద్యా, వినోద, పర్యావరణ, సామాజిక అంశాలు ప్రాతిపదికగా చేసిన ఈ అధ్యయనంలో ఢాకా 211 వ స్థానంలోను, కరాచీ 191 వ స్థానంలోను ఉన్నాయి.

### సౌర విమానం



ప్రపంచంలో మొదటి సారిగా సౌరశక్తితో పనిచేసే విమానం సోలార్ ఇంపల్స్ ఇటీవల మనదేశానికి, అహ్మదాబాద్ నగరానికి వచ్చింది. పగలు, రాత్రి కూడా ఒక్క చుక్క ఇంధనాన్ని కూడా వినియోగించుకో కుండా ఎగిరే ఈ విమానం బరువు 2,300 కిలోలు, సౌర పలకలతో కూడిన బోయింగ్ 747 విమానం కన్నా పెద్దవైన రెక్కలతో ఉంటుంది. పరిశుభ్రమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని గురించిన అవగాహనను పెంచేందుకు ఈ విమానం పర్యటిస్తున్నది.

### భారత దేశపు అత్యంత ధనికుడు



దిలీప్ సింఘ్వీ అనే పేరు మనలో చాలామందికి తెలియకపోవచ్చు కానీ, ఇతను ముఖేష్ అంబానీ కంటే కూడా ధనికుడు అంటే ఆశ్చర్యం కలగక మానదు. ముఖేష్ కన్నా దాదాపు వంద మిలియాన్ డాలర్ల కన్నా ఎక్కువ ఆస్తిపాస్తులు ఉన్నవాడు. కేవలం రూ. 10,000/– లతో సన్ ఫార్మాసూటికల్స్ పరిశ్రమతో 1982 లో తన విజయపథాన్ని ప్రారంభించి, నేడు రాన్‌బాక్సీ ఇజ్రాయెల్‌కు చెందిన టారో ఫార్మా, అమెరికాకు చెందిన కరాకో ఫార్మా వంటి ఎన్నో సంస్థలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. విద్యుత్ రంగంలో కూడా 300 మిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడితో మొత్తం పారిశ్రామిక రంగానికి ఆదర్శంగా నిలిచారు.

### సంకర జాతి వరి

సంకరజాతి వరి వంగడాలను పండించడానికి ప్రభుత్వం ఎటువంటి లక్ష్యాలనూ నిర్దేశిస్తూ ఆదేశాలు జారీ చేయలేదు. జాతీయ ఆహార భద్రతా పథకం లో భాగంగాను, మరియు రాష్ట్రీయ కృషి విగ్యాన్ కేంద్ర పథకం క్రింద సంకర జాతి వంగడాలకు ప్రోత్సాహాన్ని మాత్రం ఇస్తున్నది. 1995 లో దేశ వ్యాప్తంగా కేవలం 10,000 హెక్టార్ల లోనే సంకర జాతి వంగడాలను పండించే వారు కానీ, నేడు ఈ విస్తీర్ణం మిలియన్ హెక్టార్ల స్థాయిని దాటింది. హైదరాబాద్ లోని Centre for Cellular and Molecular Biology (CCMB) మరియు Directorate of Rice Research (DRR) సంస్థలు సంయుక్తంగా ఒక నూతన, అన్ని రకాల తెగుళ్లు, చీడపీడలను సమర్థంగా ఎదుర్కొనే వరి వంగడాన్ని అభివృద్ధి చేశారు. అభివృద్ధి చేసిన సాంబ మశూరి గా పిలిచే ఈ రకం వరిని తమిళనాడు, కర్నాటక, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌లలో దాదాపు 90,000ల హెక్టార్లలో పండిస్తున్నారు.



### శశి కపూర్‌కు దాదా సాహెబ్ పాల్కే అవార్డు



ప్రముఖ సినీనటుడు, నిర్మాత శశి కపూర్ 62వ దాదా సాహెబ్ పాల్కే అవార్డుకు ఎంపికయ్యారు. బల్బీర్ పృథ్వీరాజ్ కపూర్‌గా అసలు పేరువున్న ఆయన్ను శశికపూర్‌గా పిలుస్తారు. బాలనటుడిగా తన నటనాజీవితాన్ని ప్రారంభించిన శశికపూర్ ఎన్నో హిందీ, ఆంగ్ల భాష చిత్రాల్లో నటించారు. అయనను 2011లో భారత ప్రభుత్వం పద్మ భూషణ్‌తో సన్మానించింది. ఆయన 1979లో నిర్మించిన జునూన్ చిత్రానికి ఉత్తమ నిర్మాతగా జాతీయ అవార్డు, 1986 న్యూఢిల్లీ టైమ్స్ చిత్రంలో తన అద్వితీయ నటనకుగాను ఉత్తమ నటుడిగా జాతీయ చలన చిత్ర అవార్డు, అలాగే 1994 జాతీయ చలన చిత్ర స్పెషల్ జ్యూరీ అవార్డు అందుకున్నారు. ఒకే కుటుంబంలో దాదా సాహెబ్ పాల్కే అవార్డు అందుకున్న మూడవ వ్యక్తి శశికపూర్, ఆయన తండ్రి పృథ్వీరాజ్ కపూర్ 1971లో, సోదరుడు రాజ్‌కపూర్ 1987లో దాదాసాహెబ్ పురస్కారాలు అందుకున్నారు. ఈ అవార్డు కింద రూ. 10 లక్షల నగదు, స్వర్ణ కమలం అందజేస్తారు.

### జాతీయ చలనచిత్ర పురస్కారాలు

62వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను 2014కు గాను ప్రభుత్వం ప్రకటించింది. హిందీ చిత్రం హైదర్ ఐదు పురస్కారాలు అందుకుంది. చైతన్య తమ్హానే దర్శకత్వం వహించిన మరాఠి చిత్రం కోర్టు ఉత్తమ జాతీయ చిత్రంగా ఎంపికైంది. అలాగే ప్రవీణ్ దర్శకత్వం వహించిన చందమామ కథలు ఉత్తమ జాతీయ తెలుగు చిత్రంగా ఎంపికైంది. బెంగాలీ దర్శకుడు శ్రీజీత్ ముఖర్జీ సతుష్ కోనే చిత్రానికి జాతీయ ఉత్తమ దర్శకుడి అవార్డు గెలుచుకున్నారు. ఉత్తమ జాతీయ నటుడిగా కన్నడ నటుడు విజయ్, జాతీయ ఉత్తమ నటిగా కంగనా రనౌత్ ఎన్నికయ్యారు. ఫీచర్ ఫిల్మ్, నాన్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరితో పాటు వివిధ కేటగిరిలో చలనచిత్ర పరిశ్రమలో విశేష కృషి చేసిన వారికి ఈ పురస్కారాలు అందజేస్తారు. ఈ పురస్కారాల పూర్తి వివరాలను కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఫిల్మ్ ఫెస్టివల్స్ వెబ్‌సైట్ www.dff.nic.inలో చూడవచ్చు.

*యోజన సంపాదకవర్గం*

# "మేక్ ఇన్ ఇండియా" ఆవశ్యకత

గత కొన్ని సంవత్సరాలుగా, చాల వరకు అభివృద్ధి చెందిన దేశాలు ఆర్థిక మాద్యం ప్రభావం నుంచి బయట పడేందుకు ఎంతో శ్రమిస్తున్నాయి. అదే సమయంలో మన దేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా నిలిచింది. ఇదిలా ఉంటే, ఈ సంవత్సరం జనవరి 31వ తేదీన కేంద్ర గణాంక, కార్యక్రమాల అమలు శాఖ విడుదల చేసిన నూతన స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ) గణాంక విధానం ప్రకారం మన దేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందనిపిస్తోంది. అయితే ఇంతటితో మనం సంతృప్తి చెందవచ్చునా? అంటే, లేదన్నదే సమాధానం అవుతుంది. ఎందుకంటే, ఈ అభివృద్ధి ఫలాలు అందరికి సమానంగా చేరడం లేదు. ఈ కొరత లేదా లోపం తీరే వరకు సంతృప్తికి తావు లేదు. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అంటే అది కేవలం అంకెల్లో కనిపించే వృద్ధి మాత్రమే కాదు. అలా పైపికి పాకే అంకెలు ఏ మేరకు, ఎంత లోతుకు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరుతున్నాయన్నదానిపైనే అభివృద్ధి అసలు కథ ఆధారపడి ఉంటుంది.

గత కొద్ది దశాబ్దాలుగా చూస్తే మన దేశంలో సేవా రంగం ఆధారంగానే జీడీపీ రేటు వృద్ధి చెందుతూ వస్తోంది. అయితే, సహజంగా సేవారంగ ఆధారిత వృద్ధిలో ఉపాధి, ఉద్యోగ వృద్ధి అంతగా ఉండదు. ఫలితంగా దేశంలో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతోంది. అయితే, మన దేశ జనాభాలో అత్యధిక శాతం ప్రజలు పనిచేసే శక్తి సామర్థ్యాలు గల యువకులు. యువ శక్తి ఒక విధంగా రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది. ఈ నేపథ్యంలో మన ప్రభుత్వం, విధాన కర్తలు దేశ అభివృద్ధి ప్రక్రియ కథలోని లోపాలను సవరించి కొత్త విధానాలను రూపొందించే ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ పరిస్థితులలో దేశ ఆర్థిక వ్యవస్థ,ఆర్థిక అభివృద్ధి లో ఉత్పత్తి రంగం పాత్ర, ప్రాధాన్యత చర్చనీయాంశం అవుతున్నాయి. అలాగే స్వయం పోషక ఆర్థిక వ్యవస్థ, ఉద్యోగ ఉపాధి కల్పనలో ఉత్పత్తి రంగం ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి.

## సైద్ధాంతిక దృక్పథం

ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిపథంలో ముందుకు సాగే క్రమములో మూడు దశలు ఉంటాయనేది చారిత్రాత్మకంగా అందరూ అనుకునే విషయం. ఇందులో తొలి దశ సంప్రదాయ సమాజం. ఇక్కడ ఎక్కువ మంది కార్మికులు వ్యవసాయ రంగంలో పనిచేస్తూ ఉంటారు. ఆతర్వాత స్థానంలో ఉత్పత్తి రంగం ఉంటుంది. ఈ దశలో ఉత్పత్తిరంగం ప్రధాన పాత్రను పోషిస్తుంది. ప్రధాన ఉత్పత్తి రంగ పరిశ్రమలు అభివృద్ధిని నిర్వచిస్తాయి. చివరిది సేవా రంగం. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల వృద్ధి సేవారంగం అభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది. ఇందులో ప్రధానంగా చెప్పుకోవలసిన దేశాలలో అమెరికా, బ్రిటన్, జర్మనీ ఉన్నాయి. ఇక అభివృద్ధి చెందుతున్న ఆసియా, ఆగ్నేయ ఆసియా ఆర్థిక వ్యవస్థలో దక్షిణ కొరియా, చైనా, తైవాన్, వియత్నాం కూడా అదే మార్గంలో పయనిస్తున్నాయి.


## మన దేశంలో ఉత్పత్తి రంగం అవసరం ఏమిటి? రంగాల వారీ అభివృద్ధి ప్రక్రియ

ఏది ఏమైనప్పటికీ, మన దేశం సాంప్రదాయ ప్రక్రియలకు భిన్నంగా ప్రత్యేక అభివృద్ధి మార్గాన్ని ఎంచుకుంది. మధ్య మధ్యలో కొన్ని ఒడిదుడుకులు వచ్చినా పంచవర్ష ప్రణాళికల నడుమ కాలంలో వృద్ధి రేటు స్థిరంగా పెరుగుతూనే ఉంది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లో కొంత కాలం పాటు దేశ స్థూల ఉత్పత్తిలో 50 శాతానికి పైగా వ్యవసాయ రంగం సమకూరుస్తూ వచ్చింది. మిగిలిన 50 శాతంలో

**కస్తూరి చక్రవర్తి,** ఐ.ఇ.ఎస్. రీసెర్చ్ ఆఫీసర్, నీతి ఆయోగ్, న్యూఢిల్లీ. e-mail : kasturic9@gmail.com
**మనీష్ మిశ్రా,** ఐ.ఆర్.ఎస్., అసిస్టెంట్ కమిషనర్, సెంట్రల్ ఎక్సైజ్ & సర్వీస్‌టాక్స్ కమిషనరేట్, రోహతక్.
e-mail : manishmishrairs@gmail.com

30 శాతం సేవారంగం, 20 శాతం పారిశ్రామిక రంగం సమకూరుస్తూ వచ్చాయి. రంగాల వారీ పంపిణిలో 1990ల తర్వాతనే ప్రధాన మార్పు చోటుచేసుకుంది. ఇక అక్కడి నుంచి ఆర్థిక వ్యవస్థ సేవారంగం వైపు నడక ప్రారంభించింది.

**జీడీపీ లో రంగాల వారీ వాటా (2004-05 ధరల ఆధారంగా శాతంలో)**




ఆధారం: భారతీయ రిజర్వు బ్యాంకు, ఆర్థిక సర్వే

ప్రస్తుత పరిస్థితిని గమనిస్తే జీడీపీలో వ్యవసాయ రంగం వాటా తరిగిపోతోంది. మరో వంక సేవా రంగా వాటా వేగంగా పెరుగుతోంది. ప్రస్తుత సంవత్సరంలో అయితే జీడీపీ లో సేవా రంగం వాటా ఇంచు మించుగా 60 శాతానికి చేరింది. ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు భిన్నంగా మన దేశం జీడీపీ లో రంగాల వాటా, వ్యవసాయ రంగం నుంచి ఉత్పత్తిరంగాన్ని దాటేసి నేరుగా సేవారంగంలోకి ఒక్క దూకు దూకింది. 1951 నుంచి 2014 వరకు జీడీపీలో పారిశ్రామిక రంగం వాటాలో పెద్దగా మార్పు లేదు. 16 నుంచి 26 శాతం వరకు అటూ ఇటూ ఊగుతోంది. పారిశ్రామిక రంగంలో నెలకొన్న ఈ ధోరణి ఆందోళన కలిగిస్తోంది. ఎందుకంటే ఆర్థిక వ్యవస్థ నిజమైన అభివృద్ధికి పారిశ్రామిక, ఉత్పత్తి రంగాల అభివృద్ధి అత్యంత కీలకం. ఉత్పత్తి పరంగా చూసిన, ఉద్యోగ, ఉపాధి కల్పనా పరంగా చూసినా ఈ రెండు రంగాలు దేశ ఆర్థిక వృద్ధికి అత్యంత కీలకం. ఈ నేపథ్యంలో జీడీపీలో కీలక రంగాల వాటాలో వచ్చిన మార్పుల ప్రభావం వృద్ధి పై ఎలా ఉంటుందనేది అర్థం చేసుకునేందుకు మనం ఉద్యోగ - నిరుద్యోగ పరిస్థితిని పరిశీలించవలసి ఉంటుంది. ఆర్థిక అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు చేరాలన్నా, సానుకూల అభివృద్ధి సాధ్యం కావాలన్నా ఈ పరిశీలనా, ఈ అధ్యనం అవసరం.

**నిరుద్యోగ దృశ్యం**

**పట్టిక 1: నిరుద్యోగ చిత్రం**

| సంవత్సరం | నిరుద్యోగ రేటు శాతం |
|---|---|
| 1999-00 | 7.3 |
| 2004-05 | 8.2 |
| 2009-10 | 6.6 |
| 2011-12 | 5.6 |

ఆధారం: ఆర్థిక సర్వే 2014-15

మన దేశంలో నిరుద్యోగ చిత్రం ఎప్పుడూ ఆందోళనకరంగా, అస్త వ్యస్తంగానే ఉంటూ వస్తోంది. ఇదిలా ఉంటే,ప్రస్తుతం జీడీపీ లో కేవలం 14 శాతం వాటాను మాత్రమే సమకూరుస్తున్న వ్యవసాయ రంగం పై 50 శాతానికి పైగా కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. అంటే వ్యవసాయ రంగంలో అదృశ్య నిరుద్యోగం ఏ స్థాయిలో ఉందో అలాగే కార్మికుల ఉత్పాదకత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చును. మరో వంక కేవలం 25 శాతం మందికి మాత్రమే ఉపాధి కలిపిస్తున్న సేవా రంగం జీడీపీ లో సుమారు 60 శాతం వాటాను సంకురుస్తోంది.

**సేవారంగం చోదక అభివృద్ధి**

మన దేశానికి సేవా రంగంలో సహజ సిద్ధంగానే సాపేక్ష సానుకూల వాతావరణం ఉంది. దీన్నే భగవతి చీలిక ప్రభావం అని పేర్కొన్నారు. అంటే, విజయవంతమైన ఆర్థిక వ్యవస్థలలో పరిశ్రమలు అభివృద్ధి చెందే కొద్ది, న్యాయ సంబంధమైన విషయాలు, భద్రత సేవలు, పరిశోధన, అభివృద్ధి మొదలగు కార్యక్రమాలకు ఆయా రంగాల్లో నిపుణుల సేవలను అవుట్‌సోర్సింగ్ ద్వార వినియోగించుకుంటాయి. దీంతో జీడీపీలో సేవా రంగం వాటా పెరుగుతుంది. అంతే కాకుండా మన దేశానికిమరో సానుకూల అంశం కూడా అందుబాటులో ఉంది. అది, ఐటీ ఆధారిత సేవలను అందించేందుకు అనువైన మానవ వనరులు. అంతే కాదు ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో నైపుణ్య సేవలు చౌకగా లభ్య మవుతాయి. అందుకే, విదేశీ సంస్థలు మన దేశంలో లభ్యమయ్యే నైపుణ్య సేవలను ఔట్ సోర్సింగ్ ద్వారా వినియోగించుకుంటున్నాయి. అంతేకాకుండా తలసరి ఆదాయం పెరగడంతో విద్య . వైద్యం, ఆరోగ్య సేవలు, సమాచారం,తదితర రంగాల్లో ప్రజలు విరివిగా ఖర్చు చేయడం ద్వారా కూడా సేవ రంగం విస్తరిస్తుంది.

**పట్టిక - 2 : రంగాలవారీ ఉపాధి క్రమంలో మార్పులు**

| సంవత్సరం | వ్యవసాయం | సంబంధిత రంగాలు | సేవలు |
|---|---|---|---|
| 1951 | 72.1 | 10.6 | 17.3 |
| 1991 | 66.9 | 12.7 | 20.4 |
| 2009-10 | 53.2 | 21.5 | 25.3 |

మన దేశ ఆర్థిక వ్యవస్థలో ఉద్యోగ ఉపాధి అవకాశాల నిర్మాణంలో గొప్పగా మార్పులు చోటు చేసుకోలేదు. పైన చూపిన పట్టిక -2 ను గమనిస్తే మనకు అర్థమయ్యే విషయం ఇదే. జీడీపీ లో రంగాల వారీ వాటాలను, రంగాల వారీ ఉపాధి అవకాశాలను పరిశీలిస్తే సేవారంగ చోదక అభివృద్ధి మన దేశంలో అభివృద్ధి రేటును గణనీయంగా పెంచింది. అయితే ఈ అభివృద్ధి ఉపాధి అవకాశాలు లేని అభివృద్ధి. ఉపాధి అవకాశాలను కలిపించలేని అభివృద్ధి. అంతే కాదు అసమాన అభివృద్ధి. అందరిని సమాన స్థాయిలో సంతృప్తి పరచడంలో విఫలమైన అభివృద్ధి. ఈ నేపథ్యంలో సేవా రంగ చోదక అభివృద్ధి పంథా నుంచి ఉత్పత్తి ఆధారిత అభివృద్ధి వైపు దృష్టిని కేంద్రికరించవలసిన అవసరం ఏర్పడింది.

## ఉత్పత్తి రంగం పై దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం

మన దేశాన్ని జనాభా పరంగా, ఇతరత్రా ఎలా చూసినా ఏకత్వంలో భిన్నత్వం కనిపస్తుంది. ఇటీవల మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మూడు "డీ" స్వభావాల రీత్యా మన దేశం విభిన్న మైందని అన్నారు. అందులో మొదటి 'డి' డెమోక్రసీ (ప్రజాస్వామ్యం) , రెండవ 'డి' డిమాండ్ (కోరిక), మూడో 'డి' డెమోగ్రఫి (జనాభా స్వభావ స్వరూపాలు). మన దేశంలో దేశీయ వినియోగ దారులు విస్తృతంగా ఉన్నారు. తలసరి ఆదాయాలు పెరగడంతో దేశీయ డిమాండ్ పెరిగింది. మన దేశంలో ఆర్థికంగా క్రియాశీలకంగా ఉన్న జనాభా 1991 లో ఉన్న 57.7 శాతం నుంచి 2013 నాటికి 63.3 శాతానికి పెరిగింది (ఆర్థిక సర్వే 2014-15). డిమాండ్ - సప్లైల మధ్యన ఉన్న ఈ చక్కని అనుబంధం ప్రపంచంలో భారత దేశం ఉత్పత్తి రంగంలో ఒక అగ్రగామి దేశంగా ఎదిగేందుకు అవకాశం కలిపిస్తోంది. ఉత్పత్తిలో కొంత భాగం విదేశాలకు ఎగుమతి అయితే పరిస్థితి మరిన్ని రెట్లు మెరుగవుతుంది.

## భారత ఉత్పత్తి రంగం ఆరోగ్యస్థితి

స్వాతంత్ర్యానంతర కాలం నుంచి 1990 దశకంలో విదేశీ పెట్టుబడులకు ఆర్థిక వ్యవస్థ తలుపులు తెరిచే వరకు దేశంలో పారిశ్రామిక ఉత్పత్తిని పారిశ్రామిక రంగం సామర్థ్యం ఆధారంగా మూడు విభాగాలుగా విభజిస్తారు. ఇందులో 1951-65 మధ్య కాలంలో మహలనోబిస్ మోడల్ ఆధారంగా పారిశ్రామిక ఉత్పత్తి వేగంగా జరిగింది. ఆ తర్వాత 1965 నుంచి 80 ల మధ్య కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి తగ్గుముఖం పట్టింది, చివరగా 1981- 91 మధ్య కాలంలో పారిశ్రామిక ఉత్పత్తిలో కొంత పునరుద్ధరణ చోటు చేసుకుంది. ఇక ఆ తర్వాతి కాలంలో పారిశ్రామిక రంగంలో ముఖ్యంగా ఉత్పత్తి రంగంలో మిశ్రమ ఫలితాలు చోటు చేసుకున్నాయి. 11 ప్రణాళిక కాలం వరకు కూడా సగటున 5-7 శాతం మధ్యన వృద్ధి రేటు నమోదయ్యింది. 12 ప్రణాళిక కాలం నుంచి ఉత్పత్తి రంగంలో ఎదుగు-బొదుగు లేని పరిస్థితే కొనసాగుతోంది. ముఖ్యంగా 2012-13, 2013-14 ఆర్థిక సంవత్సరాలు ఉత్పత్తి రంగానికి సంబందించినంత వరకు నిరాశనే మిగిల్చాయని 2013-14 ఆర్థిక సర్వే పేర్కొంది. ఈ రెండు సంవత్సరాలలో వృద్ధిరేటు సగటున 0.2గా ఉందని ఆర్థిక సర్వే పేర్కొంది. అయితే, సీఎస్ఓ సవరించే అవకాశం ఉన్నందున, ఈ రెండు సంవత్సరాలకు సంబంధించిన ఉత్పత్తి రంగ వృద్ధిరేటును చాలా జాగ్రత్తగా అన్వయించు కోవాలని ఆర్థిక సర్వే హెచ్చరించింది. ఎందుకంటే, ఉత్పత్తి రంగంలో ఐఐపీ ఆధారంగా ప్రాథమిక అంచనాలు విలువ జోడించబడింది. రెండు, మూడవ సవరణ అంచనాలు పరిశ్రమల వార్షిక సర్వే (ఎ.ఎస్.ఐ) ఆధారంగా రుపొందించినవి. ఉత్పత్తి రంగంలో వృద్ధి రేటు అంచనాలలో చోటు చేసుకున్న ఈ గందరగోళ పరిస్థితిని కొత్త సిరీస్ డేటా మరింత జటిలం/సంక్లిష్టం చేసింది.

## నూతన విధానం ఆధారంగా ఉత్పత్తి రంగ వృద్ధి గణన

ఉత్పత్తి రంగ వృద్ధిరేటు గణనలో కొత్త-పాత పద్ధతుల మధ్య తీవ్ర వ్యత్యాసం ( 2012-13, 2013-14 సంవత్సరాలలో ఐదు శాతం కంటే ఎక్కువ) ఉంది. అయితే ఈ వ్యత్యాసాలు చాలావరకు నిర్జీవ అంకెలే, వాస్తవాలు కాదు. ఎమ్.సి.ఏ 21 పరిధిలో కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇ- గవర్నెన్స్ ద్వారా అందించిన సమగ్ర-విస్తృతడేటా కారణంగా కొంతమేర వ్యత్యాసం చోటుచేసుకుని ఉంటుంది. అలాగే, ఉత్పత్తిరంగంలోనే ఉత్పత్తి కంపెనీలు చేసిన వ్యాపారాన్ని కూడా ఇందులో చేర్చారు. గతంలో దీన్ని సేవా రంగం లో చేర్చేవారు.

ఉత్పత్తి రంగలో నిజమైన వృద్ధి వస్త్ర, తోలు పరిశ్రమలో నమోదైంది. 2012-13, 20103-14 సంవత్సరాలలో ఈ రంగాలలో 17.6 శాతం వృద్ధి రేటు నమోదైంది. (ఆర్థిక సర్వే 2014-15). ఇక్కడ, అధిక వృద్ధిరేటు సాధించడంలో అధిక ఉత్పాదక సామర్థ్యం ఉన్న ఉత్పత్తి రంగం అతి కీలకపాత్రను పోషిస్తుంది అనడంలో సందేహం లేదు. నమోదుకాని ఉత్పత్తి రంగం ఉత్పాదకత కంటే నమోదైన రంగం ఉత్పాదకత 7.2 శాతమ అధికంగా ఉంది.

## ఉత్పత్తి రంగంలో అవరోధాలు

ఉత్పత్తి రంగం ఇప్పటికీ అనేక సమస్యలతో సతమత మవుతోంది. ఒక ఔత్సాహిక పారిశ్రామిక వేత్త ఒక పరిశ్రమను ప్రారంభించాలంటే భూసేకరణ, పునరావాసం మొదలు అనేక అవరోధాలను అధిగమించ వలసి ఉంటుంది. దీనికి తోడు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అర్థం కాని ఓ పట్టాన అంతు చిక్కని బహుముఖ 'చట్ట' బంధనాలు, నియమ నిబంధనలు, సంక్లిష్ట అనుమతుల విధానం ఇలా అడుగడుగునా అనేక అవరోధాలు ఎదురవుతాయి. అలాగే పరిశ్రమ ప్రారంభించిన అనంతరం మార్కెటింగ్ వ్యూహం, ఎగుమతి ప్రోత్సహం లేక పోవడం, మౌలిక వసతులు, నీరు , విద్యుత్ సప్లై లోపం, ఇలా అవరోధాల పరంపర కొనసాగుతుంది. గత కొన్ని త్రైమాసికాలలో ఉత్పత్తి రంగంలోని అనేక ప్రాజెక్టులు నిలిచి పోయాయని 2014-15 ఆర్థిక సర్వే పేర్కొంది. ఇలా నిలిచిపోయిన వాటిలో స్టీల్, సిమెంట్, గార్మెంట్స్, ఆహార పదార్థాల తయారీ (ఫుడ్ ప్రాసెసింగ్) వంటి ప్రాజెక్టులే ఎక్కువగా ఉన్నాయి. దేశ వ్యాప్తంగా నిధులు లేదా డిమాండ్ కొరత, ప్రతికూల మార్కెట్ పరిస్థితులు, ప్రభుత్వ విధానాల కారణంగా 212 ఉత్పత్తి ప్రాజెక్టులు నిలిచి పోయాయి.

## ఉత్పత్తి రంగం - అనుకూల విధానాలు

ఉత్పత్తి రంగం పారిశ్రామిక వేత్తలు, కార్మికుల చుట్టూ తిరుగుతూ ఉంటుంది. ఉత్పత్తి రంగంలో కీలమైన ఈ రెండు వర్గాల మధ్య సమన్వయం సాధించి, పరిశ్రమ చక్కగా వడిదుడుకులు లేకుండా సాగేందుకు ప్రభుత్వం సమన్వయ కర్తగా (ఫెసిలిటేటర్)గా

వ్యవహరిస్తుంది. ఇద్దరికీ అవసరమైన సదుపాయాలను సమకూరుస్తుంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం రూపొందించే విధి విధానాలు, కార్యక్రమాలు ఉత్పత్తి రంగానికి ఉత్ప్రేరకంగా పనిచేస్తాయి.

**భారతదేశంలో తయారీ (మేక్ ఇన్ ఇండియా) ఎందుకు?**

మేక్ ఇన్ ఇండియా (భారత దేశంలోతయారీ) సరైన సమయంలో తీసుకున్న సరైన నిర్ణయం. ప్రపంచ దేశాలలో మన దేశాన్ని ఉత్పత్తి కేంద్రం (హబ్) గా మలిచేందుకు తీసుకున్న విధాన పరమైన నిర్ణయం. నూతన పెట్టుబడి దారులను ఆకర్షించేందుకు, తద్వారా ఉత్పత్తి రంగాన్ని ముందుకు తీసుకుపోయేందుకు, అలానే ఉత్పత్తి రంగం ఎదుర్కుంటున్న సమస్యలను వివిధ విధానాల ద్వారా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

**జాప్య నిరోధక చర్యలు**

పారిశ్రామిక లైసెన్స్ అప్లికేషన్స్ 24 × 7 పరిశీలనకు ప్రవేశ పెట్టిన ఇ-బిజ్ విధానం ఈ ప్రక్రియను సులభతరం చేస్తుంది. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమ పరిధిలో తీసుకున్న కీలక నిర్ణయాలలో ఇదొకటి. అలాగే పర్యావరణ అనుమతి ప్రక్రియను ఆన్-లైన్ లోకి తీసుకొచ్చారు. అదే విధంగా జాతీయ పెట్టుబడి, ఉత్పత్తి మండళ్ళ ఏర్పాటుకు ఈ విధానం అనుమతించింది. ఇక్కడ, ఏక గవాక్ష అనుమతి సదుపాయం ఉంటుంది.

**కొత్త మార్కెట్లు - నైపుణ్య కార్మికులు**

స్మార్ట్ సిటీలు, ఇండస్ట్రియల్ కారిడార్స్, ఇండస్ట్రియల్ క్లస్టర్స్ను అభివృద్ధి చేయాలన్న ఆలోచనలో వివిధ స్థాయిలలో గతాన్ని భవిష్యత్‌తో అనుసంధానం చేసి అధునాతన ఉత్పత్తి నైపుణ్యాన్ని ప్రోత్సహించే బృహత్తర ఆలోచన దాగుంది. అదే విధంగా భారతీయ ఉత్పత్తి పరిశ్రమ సి.ఎం. ఎల్. వీ. దేశాలో అంటే , కంబోడియా, మయాన్మార్, లాటిస్, వియత్నాం లలో ప్రాజెక్ట్ అభివృద్ధి కంపెనీలను ఏర్పాటు చేసుకునే సదుపాయం ఈ విధానం ద్వారా లభిస్తుంది.

ఇది ఆయా దేశాలలో ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకునే సదుపాయం కలిపిస్తుంది. ఈ మొత్తం ప్రక్రియ ద్వారా భారతీయ ఉత్పత్తి పరిశ్రమకు విదేశాలలో మార్కెట్ సదుపాయం కలిపించడం జరుగుతుంది. అంతే కాకుండా, మేక్ ఇన్ ఇండియా, కార్యక్రమంలో యువత కేంద్రీకృత కార్యక్రమాలు, నైపుణ్య అభివృద్ధి శిక్షణ సంస్థల ఏర్పాటు వంటి ప్రతిపాదనలు ఉన్నాయి. నైపుణ్య అభివృద్ధి, పారిశ్రామిక శిక్షణ మంత్రిత్వశాఖ ఏర్పాటు ఇందులోని మరో సానుకూల ప్రతిపాదన. ఈ మంత్రిత్వ శాఖ జాతీయ నైపుణ్య అభివృద్ధి మండలి (ఎన్.ఎస్.డి. సి), జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థల ద్వారా ప్రపంచ దేశాలతో సంబంధాలు ఏర్పరుచుకుని అత్యాధునిక నైపుణ్యాలను యువతకు అందిస్తుంది.

నైపుణ్య భారత్ కార్యక్రమం, చర్మ, వస్త్ర, ఆహార ఉత్పత్తుల తయారీ, నార, పట్టు, హస్త కళలు వంటి కార్మిక ప్రాధన్యత గల రంగాలలో యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం పై దృష్టిని కేంద్రీకరిస్తుంది. నైపుణ్య అభివృద్ధి సంస్థ తోలు పరిశ్రమ అభివృద్ధి సంస్థకు ప్రధాన బాధ్యతను అప్పగించింది. సంవత్సరానికి 1,44,000 మంది యువతకు ఈ రంగంలో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఉత్పత్తి రంగం ఉత్ప్రేరకంగా 2011 లో రూపొందించిన జాతీయ ఉత్పత్తి విధానం (ఎన్.ఎం.పి) 2022 నాటికీ 100 మిలియన్ల మందికి ఉపాధి కలిపించాలని లక్ష్యగా పెట్టుకుంది.

**ఉన్నత విలువలు గల పారిశ్రామిక రంగానికి ప్రోత్సహం**

పారిశ్రామిక రంగంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో పెట్టుబడి పరిమితులు, ఉన్నత స్థాయి పారిశ్రామిక రంగంలో నియంత్రణలు ప్రతిబంధకంగా నిలుస్తున్నాయి. ఈ నేపధ్యంలో రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్.డి.ఐ) పరిమితిని 26 శాతం నుంచి 49 శాతానికి, ఆటోమేటిక్ రూట్ లో పోర్ట్ పోలియో పెట్టుబడులు 24 శాతానికి పెంచారు. అదే విధంగా రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన రంగలో నూటికి నూరు శాతం ఎఫ్.డి.ఐ.లను, దేనికదిగా పరిజ్ఞాన ప్రాతిపదికన అనుమతిస్తారు. రైల్వేలలో కొన్ని నిర్దిష్ట మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో నిర్మాణం, నిర్వాహణరంగాలలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు అనుమతిస్తారు. ఈ రంగాలు ఉన్నత విలువల ఉత్పత్తి రంగాలలో మన దేశం ప్రత్యేకతను సాధించేందుకు ద్రోహద పడతాయి.

**కార్మిక సంస్కరణలు**

ప్రమాద రహిత వ్యాపారాలు, ప్రాణాపాయం లేని పరిశ్రమల స్థాపనకు స్వీయ ధ్రువీకరణ విధానం చిన్న చిన్న పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సహం ఇస్తుంది. అదే విధంగా ఉపయుక్త కార్మికులలో కేవలం ఐదు శాతం మంది మాత్రమే నైపుణ్య శిక్షణ పొదుతున్న నేపధ్యంలోకేంద్ర ప్రభుత్వం గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఉద్దేశించిన "దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన" మార్పుకు శ్రీకారం చుడుతుంది. అలాగే వివిధ మంత్రిత్వ శాఖలలో గల వేర్వేరు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను, ఆర్థిక మంత్రి తమ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్న విధంగా ఏకతాటిపైకి తెచ్చి, సమ్మిళితం చేయవలసిన అవసరం ఉంది.

**"మేక్ ఇన్ ఇండియా"లో ఎం.ఎస్.ఎం.ఇ పాత్ర**

ఉపాధి కల్పన, జీడీపీ లో ఉత్పత్తి రంగం వాటాను పెంచడం వంటి సమస్యల పరిష్కారం పై దృష్టి నిలపడం ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్యస్థాయి ఉత్పత్తి సంస్థలు (ఎం.ఎస్. ఎం.ఇ) మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో కీలక భూమికను పోషించవచ్చును. ఇప్పటికే ఈరంగం మొత్తం ఉత్పత్తిలో 45 శాతం, ఎగుమతులలో 40 శాతం వాటాను కలిగి ఉంది.

**టేబుల్ 3: ఎం.ఎస్.ఎం.ఇ వృద్ధి**

| సంవత్సరం | మొత్తం ఉత్పత్తిలో ఎం.ఎస్.ఎం.ఇ వాటా | ఎం.ఎస్.ఎం.ఇలో ఉపాధి (లక్షల్లో) | జి.డి.పి.లో ఎం.ఎస్.ఎ.ఇ. వాటా |
|---|---|---|---|
| 2006-07 | 42.02 | 805.23 | 7.73 |
| 2007-08 | 41.98 | 842.00 | 7.81 |
| 2008-09 | 40.79 | 880.84 | 7.52 |
| 2009-10 | 39.63 | 921.79 | 7.49 |
| 2010-11 | 38.48 | 965.15 | 7.42 |
| 2011-12 | 37.52 | 1011.80 | 7.28 |

ఆధారం : 2013-14 ఎం.ఎస్.ఎం.ఇ వార్షిక నివేదిక, ఎం.ఎస్.ఎం.ఇ మంత్రిత్వ శాఖ ఆర్థిక వ్యవస్థ, మరీ ముఖ్యంగా ఉత్పత్తి రంగం మాధ్యంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ, ఇటు ఉత్పత్తి లోను అటు ఉపాధి కల్పనలోనూ కూడా ఎం.ఎస్.ఎం.ఇ. సుస్థిర పాత్రను పోషించింది. అయితే, ఈ రంగం ఎదుర్కుంటున్న సమస్యల కారణంగా ఎం.ఎస్.ఎం.ఇ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ రంగం ఎదుర్కుంటున్న సమస్యలలో, పెట్టుబడుల కొరత, రుణ సదుపాయ లేమి, సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం, అంతర్జాతీయ మార్కెట్‌లో పరిమిత ప్రవేశం, పరిమిత అవగాహన వంటివి ప్రధాన సమస్యలు.ఇవి గాక, రోడ్లు, విద్యుత్, నీటిసరఫరా వంటి మౌలిక సదుపాయాలు తగినంతగా లేక పోవడం, కార్మిక చట్టాల చిక్కు ముళ్ళు, నైపుణ్యం గల కార్మికుల కొరత, మార్కెటింగ్ సదుపాయాలు లేక పోవడం వంటి అనేక ఇతర సమస్యలు ఉన్నాయి.

నేషనల్ మ్యానుఫ్యాక్చరింగ్ కాంపిటీటివ్ ప్రోగ్రాం ద్వారా ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రెడిట్ గ్యారెంటి స్కీం, క్లస్టర్ డెవలప్‌మెంట్ తో పాటుగా 20వేల కోట్ల రూపాయల మూల ధనంతో ఏర్పాటు చేయతలపెట్టిన మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ రీ- ఫైనాన్స్ ఏజెన్సీ (ముద్రా) బ్యాంకు 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో ఈ రంగం భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే, స్వాగతించ దగిన పరిణామం. అప్రెంటీస్ ప్రోత్సహ యోజన కూడా ఉత్పత్తి రంగానికి ఉత్ప్రేరకం గా పనిచేస్తుంది. ఇది ఎం.ఎస్.ఎం.ఇ ఉత్పత్తుల ఆన్-లైన్ విక్రయం కోసం కొత్తగా ప్రవేశ పెట్టిన కార్యక్రమం.ఇందుకుగాను నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఎన్.ఎస్.ఐ.సి) www.msmeshopping.com సదుపాయాన్ని సమకూర్చింది.

**మేక్ ఇన్ ఇండియాతో వ్యాపార సౌలభ్యం**

ప్రపంచ బ్యాంకు రూపొందించిన వ్యాపార సౌలభ్య సూచిక 2015 లో మొత్తం 189 దేశాలు ఉంటే అందులో మన దేశం 142 వ స్థానంలో ఉంది. ఇది ఆందోళన కలిగించే అంశం. వ్యాపార సౌలభ్యం విషయంలో ప్రపంచ దేశాల పోటీలో మన దేశం చాలా వెనకబడి ఉంది. మేక్ ఇన్ ఇండియా వ్యాపార సౌలభ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. మొదటి సారిగా పెట్టుబడి పెడుతున్న వారికి సహాయం చేసేందుకు, వారి మార్గదర్శనం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసే అవకాశం కల్పించారు. అలాగే ఏక గవాక్ష విధానాన్ని ప్రవేశ పెట్టారు. దీంతో ఉత్పత్తి రంగంలో పెట్టుబడులు పెరిగే అవకాశం ఉంది. అంతే కాకుండా, సులభమైన, వ్యతిరేక ప్రభావాలు లేని సున్నిత పన్ను విధానాన్ని ప్రవేశపెట్టారు. వస్తు -సేవ పన్ను (జి.ఎస్.టి) కి ముందుగానే ముగింపు పలకడం మన దేశంలో వ్యాపార సరళిని, పద్ధతులను మార్చి వేస్తుంది.

**ఉత్పత్తి రంగం - భవిష్యత్ దృశ్యం**

ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు ఉత్పత్తిరంగానికి సానుకూల పవనాలు వీస్తున్నాయి. భారతీయ ఉత్పత్తిదారులకు అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఇదే సరైన సమయం. దేశీయంగా తయారైన టెక్స్‌టైల్స్, జ్యూట్ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేందుకు, అలాగే పునరుత్పాదక (renewable energy) విద్యుత్ శక్తి (వాయు, సౌర) ఉత్పత్తి పరికరాలు తయారికి మంచి ప్రోత్సాహం లభిస్తుంది.

దేశంలోనూ అలాగే అంతర్జాతీయంగా అనుసంధాన ప్రక్రియను బలోపేతం చేయడం అనేది ఇప్పుడు ఎంతో కీలకం.రోడ్డు, రైలు, జల మార్గాలను విస్తరించడం, సముద్ర తీర ప్రాంతాలను సద్వినియోగ పరచుకోవడంతో మనదేశంలో ఉత్పత్తి రంగానికి గట్టి పునాదులు ఏర్పడుతాయి. ప్రత్యేక రవాణా సదుపాయాలు, పారిశ్రామిక వాడల నిర్మాణ పనులను వేగవంతం చేయవలసిన అవసరం ఉంది. ఈ సదుపాయాలు ఉత్పత్తి రంగం బహుముఖ విస్తరణకు ఉత్ప్రేరకాలుగా పనిచేస్తాయి.అలాగే, ఈ సదుపాయాలు ఉత్పత్తి రంగానికి స్వయం సంవృద్ధి సమకూర్చే అదృష్ట చక్రంగా మారుతుంది.

దేశీయ సంస్కృతీ, సంప్రదాయాలు ఉద్యోగ,ఉపాధి కల్పనతో పాటుగా ఉత్పత్తికి దోహదం చేస్తాయి. క్షేత్ర స్థాయిలో గల వివిధ కళా రూపాలు, చేతి వృత్తులను పరిరక్షించుకోవడంతో పాటుగా వాటిని ప్రోత్సహించడం, వాటికీ జాతీయ అంతర్జాతీయ వినియోగదారులకు చేరేలా చక్కని మార్కెట్ సదుపాయాలు కలిపించ వలసిన అవసరం ఉంది. కాశ్మీర్ చెక్క ఉత్పత్తులు, పంజాబ్ ఫుల్కారి, రాజస్తాన్ బహ్దేజ్, తెలంగాణ పోచంపల్లి చేనేత, బెంగాల్ లోని జందాని , తంత్మ ఉత్తర ప్రదేశ్ లోని బెనారస్ మొదలైనవి దేశీయ వస్త్ర పరిశ్రమకు తల మానికం వంటివి. వీటికి ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం కలిపించి, మార్కెట్ సదుపాయాలు సమకూర్చ వలసిన అవసరం ఉంది. ప్రస్తుత తరం ఆన్-లైన్ కొనుగోళ్ల వైపు మొగ్గు చూపుతోంది. ఉత్పత్తులకు ఆన్-లైన్ మార్కెట్ సదుపాయం కలిపించడంతో పాటుగా వివిధ ఆన్-లైన్ మార్కెటింగ్ సంస్థలతో వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకోవడం కుడా చాలా అవసరం. ఇలాంటి చర్యలవల్ల యువత తమ కాళ్ళపై తాము నిలబడగల్గుతారు. స్వయం ఉపాధి సంపాదించుకుంటారు. నాణ్యతా ప్రమాణాలు పర్యవేక్షణ, ఉత్పత్తుల విక్రయానికి చేయూత ఉందనడం ద్వారా ప్రభుత్వం గ్రామీణ గృహాలలో ఆదాయ మార్గాలను కలిపించ వచ్చును. ■



బీడీలు చేసేటి చెల్లెమ్మా
మీకు 'ఆసరా' దొరికింది చూడమ్మా
తెలంగాణ సర్కారు చెల్లెమ్మా
మీకు అండగా నిలిచింది చూడమ్మా



శ్రీ నాయిని నర్సింహారెడ్డి గారు
హెూం, జైళ్ళు, ఫైర్ సర్వీసులు,
సైనిక సంక్షేమం,
ఉపాధి శాఖామాత్యులు



శ్రీ కె. తారక రామారావు గారు
పంచాయతీరాజ్ మరియు
ఐ.టి. శాఖామాత్యులు

అనేక ఏళ్ళుగా తెలంగాణ జిల్లాలలోని బీడీ కార్మికులు ఎన్నో బాధలు పడుతున్నారు. వీటిని ఇంతకుముందున్న ప్రభుత్వాలు పట్టించుకోలేదు. బీడీల తయారీలో వీరికి అనారోగ్య సమస్యలు కూడా ఎదురవుతున్నాయి. బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ఇచ్చిన మాట ప్రకారం, వీరికి నెల నెల 1000/-రూ.ల జీవనభృతి అందించాలని గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్ణయించాము. అర్హులైన కార్మికులకు మార్చి నెల నుండి ఈ జీవనభృతి అందుతుంది. సంబంధిత మండల కార్యాలయాల్లో సంప్రదించి మీ పేరు నమోదు చేసుకోగలరు.

మీ
కె. చంద్రశేఖర్ రావు
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి

## బీడీ కార్మికులకు నెల నెల రూ.1000/-ల జీవన భృతి

**జనవరి 26 గణతంత్రదినోత్సవం సందర్భంగా బీడీ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న భరోసా**



మీ జీవన భృతి సమాచారం కోసం (ఉచిత టోల్ ఫ్రీ)1800 2001001 సంప్రదించండి.

Size:16x25cm

జారీచేసినవారు: సమాచార, పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

# భారత్‌లో గత, ప్రస్తుత చమురు ధరల డీకోడింగ్

మన దేశంలోని పెట్రోలియం ఉత్పత్తి ధర మరియు అంతర్జాతీయంగా ముడి ధర మధ్య సంబంధం ఎల్లప్పుడూ గందరగోళంగానే ఉంటుంది. ఇండియన్ బాస్కెట్ క్రూడ్ ఆయిల్ పెట్రోలియం ఉత్పత్తుల గత రిఫైనరీ ధర లెక్కించడానికి అనుసరించే భారత్ ట్రేడ్ పారిటీ ప్రైస్ సిస్టమ్ లాంటి పదాలు మరింత గందరగోళంగా ఉంటాయి.

పెట్రోలియం రంగం రెండు ప్రధానవిధాలుగా విభజించ బడింది. 1) ఉచ్ఛస్థితి కూడిన అన్వేషణ మరియు ముడి చమురు మరియు గ్యాస్ ఉత్పత్తి కలిగి మరియు 2) రిఫైనరీ, మార్కెటింగ్ అయితే 2012-13తో 37,788 మిలియన్ టన్నుల ఉత్పత్తితో పోల్చుకుంటే 0.20 శాతం స్వల్పంగా తగ్గుముఖం పట్టి గత ఆర్థిక సంవత్సరం దేశంలో ముడి చమురు ఉత్పత్తి 2012-13 లో 37,862 టన్నుల వద్ద నిలిచింది. రాజస్థాన్, కేజీ బ్లాకుల్లో తగ్గిపోతున్న ఉత్పత్తి, క్షేత్రాల్లో దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఉత్పత్తి , సాంకేతిక పరిజ్ఞానం లోపించడం లాంటి అంశాలు భారత్‌ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇదిలా ఉండగా, గత ఆర్థిక సంవత్సరంలో చమురు శుద్ధి సామర్థ్యం 215.066 వద్ద నిలిచింది. వచ్చేఏడాదికి 307వద్ద నిలిస్తుందని అంచనా వేస్తున్నారు.

పెట్రోలియం ధరలపై ముడి చమురు, డిమాండ్ మరియు సరఫరా అసమానతలు, పన్నులు, సుంకాలు, మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి మరియు వినియోగం, నిల్వలు, దిగుమతులు, అంతర్జాతీయ ధరలు, సబ్సిడీ, చమురు క్షేత్రాల ప్రభావం తదితర అంశాలు కీలక అంశాలుగా ప్రభావం చూపుతాయి. ప్రస్తుత ధర నిర్ణయించే విధానం లో స్వల్ప బేధాలను తెలుసుకోవడానికి, క్రూడ్‌లో ఉండే డైనమిక్స్‌ను, భారత్‌లో చమురు ధరల చరిత్రను పరిశీలించాల్సి ఉంటుంది.

**ఇండియన్ బాస్కెట్ క్రూడ్ ఆయిల్**

ప్రాంతాల వారిగా చమురు పుట్టుక విధానం వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్, డబ్ల్యూటీ, బ్రెంట్, దుబాయ్ లేదా మినాస్‌గా వర్గీకరించారు. మరోవైపు, రిఫైనరీలను స్వీట్ ప్రాంతాల వారీగా చమురు పుట్టుక విధానం వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్, డబ్ల్యూటీ, బ్రెంట్, దుబాయ్ లేదా మినాస్ గా వర్గీకరించారు. మరోవైపు, స్థిగత ఆధారంగా రిఫైనరీలను స్వీట్ (తక్కువ సల్ఫర్ పరిమాణం) మరియు సోర్ (అధిక సల్ఫర్ కంటెంట్ 2.5 శాతం ఎక్కువ మరియు తద్వారా ఉత్పత్తి లక్షణాలు కలిసి ఉన్న)గా వర్గీకరించారు.

భారత దేశంలో స్వీట్ మరియు సోర్ ముడి చమురు మొత్తం ప్రాసెసింగ్ ద్వారా ఇండియన్ బాస్కెట్ క్రూడ్‌ను కంపోజ్ చేశారు. క్రితం ఏడాదిలో స్వీట్ క్రూడ్ మరియు సోర్ వాస్తవ శుద్ధి నిష్పత్తిలో భారత రిఫైనరీలు ద్వారా ఇది ముడి చమురు సగటును సూచిస్తుంది. స్వీట్ క్రూడ్ ధర కోసం, బెంచ్ మార్క్ ముడి చమురును 'బ్రెంట్'గా భావిస్తారు. సోర్ క్రూడ్ కోసం, 'దుబాయ్' మరియు 'ఒమన్' దేశాలను పరిగణనలోకి తీసుకుంటారు. గత ఆర్థిక సంవత్సరంలో రోజువారీ ధర బ్రెంట్ అంచనాను దుబాయ్ మరియు ఒమన్ సగటున 69.9: 30.1 నిష్పత్తిలో ఇండియన్ బాస్కెట్ క్రూడ్ ను మదింపు చేస్తున్నారు.

భారత రిఫైనరీలు ఎక్కువగా సోర్ క్రూడ్ ను వినియోగించడం ప్రారంభించిన ఇటీవల కాలంలో ఒమన్ అండ్ దుబాయ్ వెయిటేజ్ ఇండియన్ బాస్కెట్‌లో పెరిగింది. ఇంతకు ముందు వరకు, అంతర్జాతీయ మార్కెట్ మాంద్యం కారణంగా భారతదేశంలో చమురు ధరలు ఎగబాకాయి. సగటు ఇండియన్ క్రూడ్ బాస్కెట్ ధరలు 2013-14 (క్రింద ఇచ్చిన చార్ట్)లో ఒక బారెల్ 27,97 నుంచి105,52 బ్యారెల్‌కు2003-04లోదాదాపుమూడురెట్లు పెరగడం గమనించవచ్చు.

**షైన్ జాకోబ్**, ఫ్రీలాన్స్ రచయిత. e-mail : shinejac@gmail.com

అయితే, ఇండియన్ క్రూడ్ ఆయిల్ బాస్కెట్ కు పెట్రోలియం ఉత్పత్తుల ధరలు మధ్య ఎలాంటి సంబంధం లేదు. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు అంతర్జాతీయ మార్కెట్, వ్యక్తిగత ఉత్పత్తుల డిమాండ్–సప్లైలపై ఆధారపడి ఉన్నాయి. పెట్రోల్ ధరలు సింగపూర్ ప్రాంతంలోని ధర మరియు అరబ్ గల్ఫ్ ప్రాంతంలో డీజిల్, కిరోసిన్, వంటగ్యాస్ ధర మీద ఆధారపడి ఉంటాయి.

**ధర మరియు దాని చరిత్ర**

భారతదేశంలోని చమురు ధరల చరిత్రను ఒకసారి పరిశీలిస్తే, వ్యాల్యూడ్ స్టాక్ అకౌంట్ (వీఎస్ఏ) సిస్టమ్ ద్వారా బర్మా షెల్ తో 1948 ఒప్పందం చేసుకోవడం ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. బోర్డు (ఎఫ్ఓబి) ధర, సముద్ర సరుకు, బీమా, సముద్ర నష్టం, దిగుమతి సుంకం, వడ్డీ లేకుండా మరియు ఇతర చార్జీలపై సూత్రపాయంగా వీఎస్ఏ ఒప్పందం చేసుకున్నది.

ప్రభుత్వం ధర విధానాన్ని క్రమబద్ధంపై 1975 జూలైలో అడ్మినిస్టర్డ్ ప్రైసింగ్ మెకానిజం (ఏపీఎం)పై ఆలోచన చేసింది. అయితే ఇంధన భద్రతలో అవసరమైన పెట్టుబడుల కొరకు తగినన్ని ఆర్థిక వనరులు కంపెనీలు సమకూర్చుకోకపోవడం, ఆయిల్ కంపెనీల వృద్ధి నత్త నడకన సాగడంతో 2002 ఏప్రిల్లో ఆ విధానాన్ని విరమించుకున్నది.

మార్కెట్లో తలెత్తిన పరిస్థితుల కారణంగా దేశీయ వినియోగదారుల ధరల్ని ఆయిల్ కంపెనీలు మార్పులు చేసినందున కిరోసిన్ కాకుండా పెట్రోల్, డీజిల్, దేశీయ లిక్విఫైడ్ పెట్రోలియం నేచురల్ గ్యాస్ (ఎల్ పీజీ) నేపథ్యంలో ఏప్రిల్ 2002 నుంచి జనవరి 2004 ప్రాంతంలో దేశం డీకంట్రోల్ విధించింది. ఆ మధ్యకాలంలోనే అంతర్జాతీయ ధరలు, సరుకుల చార్జీల ఆధారంగా ఓ ప్రత్యేకమైన పరిధిలో రిటైల్ ధరలను రివైజ్ చేయడానికి పరిమితమైన స్వేచ్ఛ ప్రభుత్వానికి ఉన్న సమయంలో ప్రైస్ బ్యాండ్ మెకానిజంపై ప్రయోగాలు చేపట్టింది.

చమురు సంస్థలు పెట్రోలు, డీజిల్, మార్కెట్ కారకాలు ఆధారంగా దేశీయ ద్రవీకృత పెట్రోలియం సహజ వాయువు (LPG) దేశీయ వినియోగదారుల ధరలు మార్చబడ్డాయి. జనవరి 2004, ఏప్రిల్ 2002 నుండి ఒక సంక్షిప్త నియంత్రణ ఎత్తివేయాలని పాలన ప్రవేశించింది. ప్రభుత్వం అంతర్జాతీయ ధర మరియు సరుకు ఆరోపణలు ఆధారంగా ఒక నిర్దిష్ట స్థాయి, శ్రుతిలో రిటైల్ ధరలు పునరుద్దరించాలని చమురు మార్కెటింగ్ కంపెనీలకు పరిమిత స్వేచ్ఛ ఇచ్చింది. ఒక ప్రైస్ బాండ్ విధానం కూడా ప్రవేశపెట్టారు.

**ట్రేడ్ పారిటీ ప్రైసింగ్ (టిపిపి)**

ఒక సమగ్ర ధర నిర్మాణం సూచించడానికి, అక్టోబర్ 2005 లో సి.రంగరాజన్ నేతృత్వంలోని కమిటీ నియమించారు. రిఫైనరీ స్థాయిలో పెట్రోల్ మరియు డీజిల్ కోసం సూత్రాలు అలాగే రిటైల్ స్థాయితోపాటు రిఫైనరీ స్థాయిలో డీజిల్, పెట్రోల్ కోసం ట్రేడ్ పారిటీ ప్రైసింగ్ (టిపిపి) ప్యానల్ సిఫారసు చేసింది. దిగుమతుల సమానత ధర (ఇంపోర్ట్ ప్యారిటీ ప్రైజ్ (IPP)), ఎగుమతుల సమానత ధర (ఎక్స్ పోర్ట్ పారిటీ ప్రైజ్ (EPP)) ధరలు 80:20 నిష్పత్తిలో సగటున ఉండేలా ఓ ఫార్ములాను రూపొందించింది. 2006 జూన్ 16 న ట్రేడ్ ప్యారిటీలోకి భారత దేశం అడుగుపెట్టింది. ఈ మేరకు, రిఫైనరీ వద్ద వస్తువు అమ్మిన ధర నుంచి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీకి చెందిన మార్కెటింగ్ డివిజన్ వరకు నిర్ణయించబడే ధరను రిఫైనరీ గేట్ ప్రైస్ (ఆర్జీపీ)గా పేర్కొన్నారు.

ఇంపోర్ట్ ప్యారిటీ మరియు ఎక్స్ పోర్ట్ ప్యారిటీ ధర అంటే ఏమిటి? బోర్డు ధర, సముద్ర సరుకు బీమా, సముద్ర నష్టం, దిగుమతి సుంకం మరియు ఇతర చార్జీలు మొత్తంగా మినహాయింపుతో ఇండియన్ పోర్టుల వద్ద దిగుమతిదారుడు చెల్పించే ధరను ఇంపోర్ట్ ప్యారిటీ సిస్టమ్ సూచిస్తుంది. మరోవైపు, ఎగుమతి ప్యారిటీ సిస్టమ్ అంటే చమురు కంపెనీలు దాని తుది పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతిపై నిర్ణయించే ధర. EPP యొక్క భాగాలు ఎఫ్ఓబి ధర మరియు అడ్వాన్స్ డ్ లైసెన్స్ బెనిఫిట్లు ఈపీపీలో భాగంగా ఉన్నాయి. పెట్రోలియం ఉత్పత్తులు ఎగుమతి పెరిగిన దేశీయ వాటా తర్వాత ధరలో భాగాన్ని ఎక్స్ పోర్ట్ ప్యారిటీ అంటారు. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం రూ.3,68,279 కోట్ల విలువైన 67,864 MT పెట్రోలియం ఉత్పత్తులను ఎగుమతి చేసింది.

ఈ విధానం ప్రకారం, ప్రభుత్వ రంగ చమురు (ఓఎంసీలు) సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ మరియు హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతి పక్షం రోజులకొకసారి డీజిల్, పెట్రోల్ కొనుగోలు చేసినప్పుడు. రిఫైనరీలకు వాణిజ్య ప్యారిటీ ధరను చెల్లిస్తాయి. ఈ మధ్యలో పెట్రోలియం ఉత్పత్తుల స్వేచ్ఛగా ధర ఉండగా ప్రతినెల మొదటి రోజున ఇంపోర్ట్ ప్యారిటీపై కిరోసిన్, ఎల్పీజీ ధరలను లెక్కిస్తారు. ఈ రంగంలో సంస్కరణలను కొనసాగించడానికి, 2010 లో అంతర్జాతీయంగా ధరలు మరియు మారకం రేట్ల అనుగుణంగా తమకు అనుకూలంగా పెట్రోల్ ధరల్ని సవరించడానికి ఆయిల్ కంపెనీలు సంసిద్ధతను వ్యక్తం చేశాయి. రికవరీ ((ట్రేడ్ ప్యారిటీ / ఇంపోర్ట్ ప్యారిటీపై అవసరమైన ధరకు, ఓఎంసీల రికవరీ కింద అమ్మకాల ధరకు మధ్య గ్రహించిన వ్యత్యాసం) కింద జూమింగ్‌ను తగ్గించేందుకు జనవరి 2013లో డీజిల్ పై దశల వారీగా డీకంట్రోల్‌ను ప్రవేశపెట్టింది. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగటంతో ఆ ప్రయత్నాలు విరమించుకున్నారు. అయితే ధరలు గత ఏడాది క్షీణించడం ప్రారంభమైన తర్వాత అక్టోబరు 2014 నుంచి డీజిల్ ధరలపై కొత్త ప్రభుత్వం డీకంట్రోల్ విధానాన్ని ఎంచుకున్నది.

అంతర్జాతీయ ధరలు, రూపాయి బలోపేతం కావడం, రికవరీ కోసం డీజిల్ పై నియంత్రణ ఎత్తివేయడంపై ఆంక్షలు విధించడంతో ఏప్రిల్–డిసెంబర్ వరకు అంటే తొలి తొమ్మిది నెలల ఆర్థిక సంవత్సరంలో సున్నితమైన పెట్రోలియం ఉత్పత్తులపై రూ.67,091 కోట్ల మేరకు రికవరీ అయ్యింది. నియంత్రణ రద్దుకు డీజిల్ మీద రికవరీ తొలగించారు సబ్సిడీ గణాంకాలు 2012–13 ఆర్థిక

సంవత్సరం మధ్య రూ 1,61,029 కోట్లు, 2013-14 లో రూ 1,39,869 కోట్ల వద్ద అటుఇటుగా ఉన్నాయి. (క్రింద ఇచ్చిన పట్టిక-2 చూడండి).

పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్ (PPAC) ప్రకారం, గత నెల 43 వద్ద ఆరు సంవత్సరాల కనిష్ఠానికి చేరుకున్న తర్వాత ఫిబ్రవరి 27 న ఇండియన్ బాస్కెట్ క్రూడ్ ఆయిల్ ధరలు ఒక బ్యారెల్ ధర 59.19 వద్ద నమోదైంది. కిరోసిన్ విషయంలో, ఫిబ్రవరి నెలలో రికవరీ కింద లీటరు ధర రూ 13.32 వద్ద నిలిచింది. జూన్ 2014 లో ఒక బ్యారెల్ ధర డాలర్ 115 వద్ద నమోదైన అంశాన్ని చూస్తే ప్రస్తుత ధర భారత్ కు ఉపశమనం కలిగించే అంశం. ముడి చమురు అవసరాల్లో 80 శాతం దిగుమతులపై ఆధారపడి భారతదేశం లాంటి దేశానికి ప్రస్తుత ధరలు కనిష్టస్థాయికి చేరుకోవడం ఓ శుభవార్త లాంటిదే.

2013-14 సంవత్సరాల మధ్యకాలంలో ముడి చమురు దిగుమతి రూ 8,64,875 కోట్ల విలువతో 189,238 MT పరిమాణం పరంగా, 2012-13 లో అది రూ 7,84,652 కోట్ల విలువతో 184,795 MT గా నమోదైంది. ఇది పరిమాణం పరంగా 2.40 శాతం మరియు విలువ పరంగా 10,22 శాతం పెరుగుదల కనిపించింది. ఒక దిగుమతిదారుగా కోణంలో, చమురు ధరలు తగ్గుదల దాని సబ్సిడీ భారం తగ్గించడానికి ప్రభుత్వం సహాయపడింది. ప్రస్తుత లోటు ఖాతాను పరిశీలనలో ఉంచడం ఉపశమనం కలిగించింది. అంతర్జాతీయ ధరలు పడిపోవటానికి ప్రధానం కారణం యునైటెడ్ స్టేట్స్ మరియు కెనడా లో షేల్ ఆయిల్ ఉత్పత్తి బూమ్ రావడమే.

ధరలు క్షీణించినపుడు, ప్రపంచంలో అతిపెద్ద చమురు ఉత్పత్తి OPEC ఉత్పత్తిని తగ్గించడానికి నిర్ణయం తీసుకోవడంతో ఆయిల్ ధరలు భారీగా పెరిగాయి. అయితే, అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉన్న సౌదీ అరేబియా తక్కువ ధరకు దాని మార్కెట్ వాటాను ఇవ్వడానికి సంశయించడంతో యూఎస్లో షేల్ బూమ్ సంయుక్త SHALE బూమ్ తగ్గిపోయింది. ఫలితంగా ఈ ఆరు సంవత్సరాల కనిష్ఠానికి ఆయిల్ క్షీణించింది.

రష్యా, సౌదీ అరేబియా మరియు వెనిజులా వంటి ప్రధాన చమురు ఉత్పత్తిదారులకు ప్రస్తుత పరిస్థితులు చాలా కష్టంగా మారాయి. భారతదేశం, జపాన్ దేశాల ఆర్థిక వ్యవస్థలు కష్టాల్లో కూరుకుపోయిన వినియోగదారులు వరంగా మారింది. జనవరిలో సగటు ఇండియన్ బాస్కెట్ క్రూడ్ ఆయిల్ ధరలు 56 శాతం క్షీణించి ఒక బారెల్ ధర డాలర్105.56 నుంచి ఏప్రిల్ డాలర్ 46.59 కు చేరుకున్నది. (క్రింద చార్ట్ 3 చూడండి). అయితే, అంతర్జాతీయ ధరల్లో హెచ్చుతగ్గులు భారతదేశం లోని పెట్రోలియం ఉత్పత్తి ధరలపై ప్రభావం పడే అవకాశం ఉండటంతో పెట్రోల్, డీజిల్ ధరలపై నియంత్రణ ఎత్తివేయాలన్న భయాన్ని నిపుణులు వ్యక్తంచేస్తున్నారు. ఈ ఆందోళన సమర్థిస్తూ, ఆర్థికమంత్రి తొలిసారి బడ్జెట్ ను ప్రవేశపెట్టిన మూడు గంటలలోపే పెట్రోల్ ధరను రూ 3.18తో మరియు డీజిల్ ధరను ఒక లీటరుకు రూ 3.09 పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఏది ఏమైనప్పటికీ, అంతర్జాతీయంగా చమురు ధరల్లో సంక్షోభం నెలకొన్న క్రమంలో భారత ఆర్థిక వ్యవస్థ మరియు చమురు కంపెనీలు గరిష్ట ఫలితాన్ని పొందటానికి దీన్ని అవకాశంగా తీసుకోవాలి.

**పట్టిక - 1**

**ఇండియన్ బాస్కెట్ క్రూడ్ ఆయిల్ ధర (డాలర్లలో బ్యారెల్ కు)**

| సంవత్సరం | సగటు |
|---|---|
| 2003-04 | 27.97 |
| 2004-05 | 39.21 |
| 2005-06 | 55.72 |
| 2006-07 | 62.46 |
| 2007-08 | 79.25 |
| 2008-09 | 83.57 |
| 2009-10 | 69.76 |
| 2010-11 | 85.09 |
| 2011-12 | 111.89 |
| 2012-13 | 107.97 |
| 2013-14 | 105.52 |

**పట్టిక - 2**

| సంవత్సరం | రికవరీ కింద (డాలర్లలో బ్యారెల్ కు) |
|---|---|
| 2005-06 | 40000 |
| 2006-07 | 49387 |
| 2007-08 | 77123 |
| 2008-09 | 103292 |
| 2009-10 | 46051 |
| 2010-11 | 78190 |
| 2011-12 | 138541 |
| 2012-13 | 161029 |
| 2013-14 | 139869 |

**పట్టిక - 3**

**ఇండియన్ బాస్కెట్ క్రూడ్ ఆయిల్ - 2014-15**

| నెల | సగటు క్రూడ్ ఆయిల్ ధర (డాలర్లలో బ్యారెల్ కు) |
|---|---|
| ఏప్రిల్ | 105.56 |
| మే | 106.85 |
| జూన్ | 109.05 |
| జూలై | 106.30 |
| ఆగష్టు | 101.89 |
| సెప్టెంబరు | 96.96 |
| అక్టోబరు | 86.83 |
| నవంబరు | 77.58 |
| డిశంబరు | 61.21 |
| జనవరి | 46.59 |

ఆధారం : చమురు మంత్రిత్వశాఖ, పీపీఏసి.

# భారత దేశంలో తయారీ రంగ ప్రగతి

అనాది కాలం నుండి, మన దేశం వ్యవసాయాధారంగానే ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, పారిశ్రామిక ప్రగతితో దేశం పురోగమన బాట పట్టడం చూసి, జాతి నిర్మాతలు బలమైన పారిశ్రామిక పునాదికి కృషి చేశారు. తగిన వ్యూహరచన ప్రారంభించారు. ఫలితంగా వేగవంతమైన పారిశ్రామికీకరణ కోసం అనేక వ్యూహాలు వెలుగు చూశాయి. దేశం అనేక మౌలిక ఉత్పత్తులలో క్రమంగా స్వయం సమృద్ధిని సాధించడం ప్రారంభించింది. నేడు మనం ఆటోమొబైల్స్, ఆవిరి ఇంజన్లు, భారీ విద్యుత్ పరికరాలు, నిర్మాణ యంత్ర సామగ్రి, రసాయనాలు, సమాచార ఉపకరణాలు, విద్యుత్ ఉత్పత్తి యంత్రాలు మొదలైన అన్నీ ప్రాథమిక యంత్ర పరికరాలన్నింటినీ మన దేశంలోనే ఉత్పత్తి చేసుకుంటున్నాము.

**దేశంలో పారిశ్రామికీకరణ**

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండీ 1980ల దాకా ప్రైవేటు రంగం అనేక నియమ నిబంధనలతో చిక్కుముడులుపడిపోయింది. ఏదైనా పరిశ్రమ ప్రారంభించాలంటే అనేక ప్రభుత్వ నిబంధనలతో విసిగి వేసారిపోయినప్పటికీ పారిశ్రామిక ప్రగతి 1940–1970 ల మధ్య కాలంలో సాలుసరి 1.4 శాతం చొప్పున పెరిగింది. పేదరికము, కరువు వంటి ఇతర కారణాలు కూడా ఈ కాలంలో దేశ ప్రగతి రేటును కుంటు పరిచాయి. ప్రధాన పారిశ్రామిక ఉత్పత్తులు కొద్ది మంది ద్వారానే జరగడంతో ధరల నిర్ణయంలో ఒకవిధమైన ఏకస్వామ్య విధానం రూపు దాల్చింది. ఈ కాలంలో మనదేశం పారిశ్రామిక ప్రగతిలో వెనుకబడిందనే చెప్పవచ్చు.

1980ల నుండి, 1990 ల మధ్య కాలం వరకు: దాదాపు 1980 ల తర్వాత, సరళీకరణ గాలులు వీచడం మొదలై, 1991 వ సంవత్సరం మధ్య నాటికి తనదైన ముద్ర చూపగలిగింది. తలసరి స్థూల జాతీయోత్పత్తిలో పెరుగుదల రికార్డు అయింది. 1994– 95 లో అయితే, ఏకంగా 8.4 శాతం పారిశ్రామిక వృద్ధి రేటు రికార్డు అయింది. ఫలితంగా ఎగుమతులు 27 శాతం పెరిగాయి. దీని కారణంగా 1990 ల మధ్య నాటికి ద్రవ్యోల్బణం 10 శాతం తగ్గింది.

**1990 నుండి 2000 సం. వరకు**

సరళీకరణ మరింత ప్రగతికి తలుపులు తెరిచింది. ఎగుమతులు 1994 లో 17 శాతం, 1995–96 లో 28 శాతం పెరిగాయి. మనం దిగుమతి చేసుకుంటున్న సరుకులకు 90 శాతానికి పైగా ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయం దన్నుగా నిలిచింది. ప్రస్తుతం కరెంట్ ఖాతా లోటు మొత్తం స్థూల దేశీయోత్పత్తిలో కేవలం ఒక్క శాతంగా మాత్రమే ఉన్నది. విదేశీ మారక లాభాలు 20 బిలియన్ డాలర్ల స్థాయికి చేరాయి. ఆహార నిల్వలు ఎన్నడూ లేనంతగా 37 మిలియన్ టన్నుల స్థాయిలో ఉన్నాయి. నేడు స్థూల దేశీయోత్పత్తిలో ప్రైవేటు రంగం వాటా మూడింట రెండువంతులకు చేరింది. ప్రధాన భూమిక నుండి ప్రభుత్వ పాత్ర ప్రైవేటు రంగానికి సలహాదారు స్థాయికి మారటం సరళీకరణ కలిగించిన ఒక వెసులుబాటు.

**పారిశ్రామికీకరణ**

మొత్తం ప్రపంచ స్థూల ఉత్పత్తి లో మనదేశం వాటా 2025 నాటికి 06 శాతం నుండి, 11 శాతానికి పెరుగుతుందని అంచనా! మరోవంక, అమెరికా వాటా ఇదే కాలానికి 21 శాతం నుండి, 18

**సురభి అరోరా,** యునివర్సిటీ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జి స్టడీస్, డెహ్రాడూన్. Email: surabhi0703@gmail.com

శాతానికి తగ్గుతుందని కూడా అంచనా! దీనితో అమెరికా, చైనాల తర్వాత మనదేశం మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదాలుస్తుంది. ఈ అంచనాలు దాదాపు నిజమేనని ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థలోని అన్నీ రంగాలలో చోటుచేసుకుంటున్న ప్రగతి రేటు, ముఖ్యంగా పారిశ్రామిక ప్రగతి సూచిస్తున్నది.


ప్రముఖ అంతర్జాతీయ సంస్థ మెక్కిన్సే అధ్యయనం ప్రకారం, 2025 నాటికిభారతీయ తయారీ పరిశ్రమ ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్ల స్థాయిలో ఉంటుందని అంచనా! నిపుణుల అభిప్రాయం ప్రకారం తయారీ రంగానికి క్రమంగా పెరుగుతున్న డిమాండు, బహుళజాతి సంస్థలు చిన్న పెట్టుబడులతో ప్రారంభిస్తున్న పరిశ్రమలు ఈ వృద్ధికి కారణం. అప్పటికి దేశ స్థూల ఉత్పత్తిలో 25-30 శాతం వాటాతో, ఆనాటికి దేశీయంగా 90 మిలియన్ల ఉద్యోగాలను తయారీ రంగం కల్పిస్తుందని అంచనా! వేగంగా విస్తరిస్తున్న మన ఆర్థిక వ్యవస్థ దేశ, విదేశ పెట్టుబడిదారులందరికీ విస్తృతంగా అవకాశాలను కల్పిస్తున్నది.

**భారతీయ తయారీ రంగానికి ప్రధాన ప్రోత్సాహకాలు/లక్ష్యాలు**

1. ప్రస్తుతం మన తయారీ రంగం పెట్టుబడుల లేమితో కూనారిల్లుతున్నది.
2. రానున్న దశాబ్దాలలో వంద మిలియన్ల ఉద్యోగాలను సృష్టించి, స్థూల దేశీయోత్పత్తిలో తయారీ రంగం వాటాను 25 శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.
3. అన్నీ ప్రధాన తయారీ యూనిట్లలో ఉత్పత్తి సామర్థ్యాలను అదనంగా పెంచాలని నిర్ణయించారు.
4. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలను ప్రోత్సహించడానికి, ప్రజా సేకరణ విధానంలో టెక్నాలజిని వినియోగించాలని నిర్ణయించారు.

దేశ పారిశ్రామికాభివృద్ధిలో తయారీరంగం ప్రాధాన్యతను గ్రహించిన ప్రభుత్వం తగిన ప్రోత్సాహక చర్యలను చేపట్టింది. అనేక విదేశీ సంస్థలు మనదేశంలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నాయి. 2005 నుండి 2015 వరకు దేశీయ పారిశ్రామికోత్పత్తి ధోరణిని మనం ఈ క్రింది రేఖలలో చూడవచ్చు.

**భారతీయ పారిశ్రామిక ఉత్పత్తి సాలుసరి మార్పు శాతం**




అసోచమ్ వారి అంచనా ప్రకారం, మనదేశ తయారీ రంగం 2012-17 సంవత్సరాలలో దాదాపు 3.2 మిలియన్ల ఉద్యోగాలను సృష్టిస్తుంది. గత కొద్ది సంవత్సరాలలో ఉత్పత్తి కొద్దిగా డీలా పడినప్పటికీ, మరలా మన తయారీ రంగం క్రమంగా గాడిన పడుతున్నది. పన్నెండవ పంచ వర్ష ప్రణాళికా కాలంలో (2012-17) 3.2 మిలియన్ల ఉద్యోగాలు కల్పించబడుతున్నాయి. పదకొండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఈ రంగం 28.5శాతం వృద్ధిని రికార్డు చేసింది. అంతేకాక, 2007-08(2007-08వ సంవత్సరంలో కేవలం 10.45 మిలియన్ల ఉద్యోగాలు సృష్టించబడ్డాయి)నుండి 2011-12 సంవత్సరాల మధ్య కాలంలో అదనంగా మరో 2.9 మిలియన్ల ఉద్యోగాలను సృష్టించినట్లు ఈ రిపోర్ట్ తెలియచేస్తున్నది. దేశం మొత్తంలో అగ్ర భాగాన నిలిచి, తమిళనాడు మొత్తం నూతన ఉద్యోగ అవకాశాలలో 14.5 శాతాన్ని తమ రాష్ట్రంలోనే కల్పించింది. రెండు, మూడు స్థానాల్లో 14 శాతంతో మహారాష్ట్ర, 10 శాతంతో గుజరాత్ ఉన్నాయి. అయితే, మొత్తం 11 వ ప్రణాళికా కాలంలో ఉత్తరాఖండ్ ఉపాధి అవకాశాల కల్పనలో అగ్ర భాగాన నిలిచింది. తరువాత స్థానాలలో 71.8 శాతంతో బీహార్, 70 శాతంతో హిమాచల్ ప్రదేశ్, 54 శాతంతో ఒఢీశ, 38.8 శాతంతో మహారాష్ట్ర ఉన్నాయి. అట్టడుగు స్థానాలలో ఛత్తీస్‌ఘఢ్ 19 శాతంతోనూ, ఉత్తర ప్రదేశ్ 15 శాతంతోనూ, హరియాణ 14 శాతంతోనూ, కేరళ 10.5 శాతంతోనూ, పంజాబ్ కేవలం తొమ్మిది శాతంతోనూ ఉన్నాయి. భారతీయ తయారీ రంగం పునరుత్తేజితమవు తున్నదని కూడా ఈ రిపోర్ట్ పేర్కొంది. ఆర్థిక స్థితి కొంచం మెరుగవ్వడంతో, 2017 నాటికి మరో 3.2 మిలియన్ల ఉద్యోగాలను ఈ రంగం కల్పించవచ్చని అంచనా! అభివృద్ధి చెందుతున్న మన ఆర్థిక వ్యవస్థ దేశీయ, విదేశీ పెట్టుబడిదారులకు అనేక అవకాశాలను కల్పిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ రంగం ప్రాధాన్యతను గుర్తించి, తగిన ప్రోత్సాహక చర్యలు చేపట్టింది. మెక్కిన్సే నివేదిక ప్రకారం మన తయారీ రంగం 2025 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్ల స్థాయికి చేరవచ్చు. ముందే చెప్పినట్లుగా అదే కాలానికి తయారీ రంగం వాటా స్థూల దేశీయోత్పత్తిలో 25-30 శాతానికి చేరటానికీ, మొత్తం మీద 90 మిలియన్ల ఉద్యోగాలను సృష్టించడానికి అవకాశం ఉన్నది. మిగతా దేశాలతో పోలిస్తే, మనదేశంలో పరిశ్రమల స్థాపనకు, సిబ్బంది జీత భత్యాలకు ఖర్చు తక్కువే అవుతుంది.

ఎలక్ట్రానిక్ ఉపకరణాల ఉత్పత్తిలో అయితే, మనదేశం 2020 నాటికి 104 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుతుందని అంచనా! మొత్తం ఎలక్ట్రానిక్ పకరణాల పరిశ్రమ 2020 నాటికి 400 బిలియన్ అమెరికన్ డాలర్ల స్థాయికి చేరుతుందని ఈ నివేదిక తెలియచేస్తోంది. రసాయన పరిశ్రమ దేశీయ మార్కెట్ దాదాపు 118 బిలియన్ అమెరికన్ డాలర్ల స్థాయిలో ఉన్నది. అంటే మొత్తం ప్రపంచ రసాయన పరిశ్రమ రంగంలో మూడు శాతం అన్నమాట! మనదేశంలో ఈ పరిశ్రమ విభిన్న రకాల, అంటే 80వేలలకు పైగా ఉత్పత్తులతో మొత్తం తయారీ

*తరువాయి 43వ పేజీలో...*

# భారత ఎఫ్ఎంసిజిలో మేధోసంపత్తి వివాదాలు

**శీ**తలపానీయాలు, మందులు, ప్యాక్ చేసి, శీతలీకరణ చేసిన ఆహార పదార్థాలు, అలంకరణ వస్తువులు, పాల పదార్థాలు తదితరాలను త్వరితగతిన అమ్ముడయ్యే వినియోగ వస్తువులు (ఫాస్ట్ మూవింగ్ కంజ్యూమర్ ప్రొడక్ట్స్–ఎఫ్ఎంసిజి) అంటారు. ఇవి త్వరగా నాశమయ్యే వస్తువులు, వీటిని ముఖ్యంగా సూపర్ మార్కెట్లలో, షాపుల్లో తక్కువ ధరకే విక్రయించడం మనం చూస్తూంటాం. ఈ ఎఫ్ఎంసిజి వ్యాపారం గుర్తింపు(బ్రాండింగ్) మరియు గుర్తింపు రక్షణలో కొనసాగుతోంది. వస్తువుల తయారీదారు/మూలాన్ని గుర్తించడంలో బ్రాండింగ్ ఒక ముఖ్య భూమిక పోషిస్తోంది. బ్రాండింగ్ వ్యూహరచన ప్రథమంగా వస్తువును గుర్తించడం మరియు ప్రతిష్ఠను పెంపొందిచడంపై కేంద్రీకృతమై ఉంటుంది. అయితే ఒక వస్తువును పోలిన మరో వస్తువు, నకిలీ మందులు వాస్తవమైనవాటిలాగే ఉండి వినియోగదారుల్లో సంశయాన్ని కలిగిస్తాయి. భారతదేశంలో 80 శాతం వినియోగదారులు ఎఫ్ఎంసిజి కొనుగోళ్లలో వాస్తవమైనవని భ్రమించి మోసపోతున్నారని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వెల్లడి చేసింది.

నకిలీ మరియు వాస్తవమైనవీగా భ్రమింప చేసే వస్తువుల నుంచి బ్రాండ్‌లను కాపాడడం ప్రపంచానికి ఒక పెద్ద సవాలుగా మిగులుతోంది. ఇండియా ఎఫ్ఎంసిజీ మార్కెట్‌కు కూడా ఈ సమస్య ఉన్నది. భారతదేశ ఎఫ్ఎంసిజీ మార్కెట్ 2013 నాటికి 44.9 బిలియన్ అమెరికన్ డాలర్లు ఉండగా, ఇది 2020 నాటికి 135 బిలియన్ల డాలర్లకు చేరుకోగలదని ఆశిస్తున్నారు. ఇంత పెద్ద మార్కెట్‌ను సంరక్షించుకోవడానికి ప్రభుత్వం, పరిశ్రమలు నకిలీ నివారణ చర్యలు తీసుకుని మేధోసంపత్తి హక్కుల ఉల్లంఘన, గ్రంథ చౌర్యం (పైరసీ)ను అరికట్టాల్సి ఉంది. నకిలీ, గ్రంథ చౌర్యం అధికంగా ఉన్న ఎఫ్ఎంసిజి మార్కెట్‌లో రాణించడానికి నూతన ఉత్పత్తిదారులు చాలా శ్రమించాల్సి వస్తోంది. భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో గతకొన్నేళ్లుగా ప్యాకేజి చేసిన పదార్థాలపై ఆసక్తి పెరుగుతోంది. దీంతో నకిలీ, కృత్రిమ వస్తువులూ పెరుగుతున్నాయి. గత కొన్నేళ్లుగా వృద్ధి చెందుతున్న శుద్ధి చేసిన ఆహార పరిశ్రమ ఎఫ్ఎంసిజిలో సమస్యలను మరింత పెంచుతోంది. మేధో సంపత్తి పాలన ప్రపంచంలో ఉచితరూపంలో కొత్త జ్ఞాన మీమాంసతో కూడిన అంశాలను తెరమీదకు తీసుకువచ్చింది. ఇది తన వర్గంలోకి జీవసంబంధిత వస్తువుల సరళిని తీసుకొచ్చింది. నవకల్పనల అభివృద్ధికి. జాతీయ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి మేధోసంపత్తి పాలన అత్యంత ముఖ్యమైన ఆత్మలాంటిది. మేధోసంపత్తి పాలన రెండు విధాలుగా తన భూమికను నిర్వహిస్తోంది. మొదటిది, ఇది రూపకర్త/ప్రయోగకర్తలకు మేధోసంపత్తిహక్కులను కల్పిస్తూ వారిని ప్రేరేపిస్తోంది. అంటే వారికి గుత్తాధికారం అందజేయడం (వారికి ఆస్తి రూపంలో పూర్తి గుత్తాధికారం ఇవ్వడం ద్వారా ప్రజా విపణిలో రక్షణ కల్పించడం). రెండోవది నకిలీ వ్యాపారుల భారినపడి వినియోగదారులు మోసపోకుండా సమాజిక భద్రతను కల్పించడం. దేశాలు ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో మేధోసంపత్తి వాస్తవ,సమర్థ పాత్ర పోషిస్తోంది. నకిలీ మార్కెట్ (గ్రే మార్కెట్)ద్వారా వివిధ వస్తువుల రూపంలో 2012లో రూ. 26 వేల కోట్ల జాతీయ సంపదకు నష్టం వాటిల్లిందని ఫిక్కీ మరియు కమిటీ అగైనెస్ట్ స్మగ్లింగ్ అండ్ కౌంటర్‌లో ఛీటింగ్ యాక్టివిటీస్ డిస్ట్రాయింగ్ ద ఎకానమీ (సిఏఎస్‌సిఏడిఇ) అంచనా. నకిలీ ఆటోమొబైల్ పరికరాలు, మద్యం, కంప్యూటర్ పరికరాలు, మొబైల్ ఫోన్ల వల్ల 2012లో రూ. 26,196 కోట్ల పన్నును ప్రభుత్వం నష్టపోయింది. అలాగే పరిశ్రమలు రూ. 72,969 కోట్ల విక్రయాలను నష్టపోవాల్సి వచ్చింది. నకిలీ ఎఫ్ఎంసిజీల ద్వారా ప్రభుత్వం రూ. 16546 కోట్లు నష్ట పోయింది.

---

**అశ్వనీ శివాల్,** అసిస్టెంట్ ప్రొఫెసర్, యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ. e-mail : asiwal22@gmail.com

ఎఫ్ఎంసిజిలో నకిలీ/గ్రంథ చౌర్యం ట్రేడ్ మార్క్ మరియు డిజైన్ వివాదాల్లో కేంద్రీకృత విషయాలు, వ్యాపార చిహ్నం(ట్రేడ్ మార్క్) వివాదాలు, ఒకే రకం వ్యాపారంలో ఉన్న వ్యక్తి నిర్ణీత వస్తువులు లేదా సేవలను గుర్తించడానికి వ్యాపార చిహ్నం వినియోగపడుతోంది. అయితే వ్యాపార చిహ్నం రిజిస్ట్రేషన్ తప్పనిసరి కాకపోయినప్పటికీ, రిజిస్ట్రేషన్ చేయించిన వ్యక్తికి దాని దుర్వినియోగం జరిగితే చట్టప్రకారం చర్య తీసుకునే హక్కు ఏర్పడుతోంది. ఒక వేళ వ్యాపార చిహ్నం రిజిస్ట్రేషన్ చేయించుకోకపోయినప్పటికీ దాని చౌర్యం జరిగినప్పుడు దాని సొంతదారుని న్యాయ సహజ సిద్ధాంతాల ప్రకారం న్యాయం జరుగుతోంది. ఈ క్రింద ఇచ్చిన చిత్రాల్లో వ్యాపార చిహ్నం దుర్వినియోగం యొక్క ఉదాహరణలు ఇవ్వబడ్డాయి..







వీటి ద్వారా వినియోగదారుడు సులభంగా భ్రమకులోనయి మోసపోయే అవకాశం ఎక్కువగా ఉంది. ఒకేలా ప్యాకింగ్ ఉండడం, ఒకేలా రంగుల కలయిక, అక్షరాల్లో సామీప్యత వినియోగదారుడ్ని మోసం చేయగలవు. భారతదేశంలో ఆహార శుద్ధి పరిశ్రమ మరియు ప్యాకేజీ ఆహార అవసరాలు విస్తరిస్తున్నాయి. పరిశ్రమలు అవ్యవస్థికృత రంగంలో తయారవుతున్న నకిలీ, నాసిరకం వస్తువుల వల్ల నష్టపోతున్నాయి. ఇవి ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపుతున్నాయి. మందుల విషయంలో నకిలీవే వాస్తవమైనవని భ్రమించే అవకాశం ఎక్కువగా ఉంది. మందులకు సంబంధించి ఒక కేసును సుప్రీంకోర్టు పరిశీలిం చింది. F. Hoffmann-La Roche & Co. Ltd. v. Geoffrey Manner & Co. (P) Ltd. [(1969) 2 SCC 716] ఈ కేసును దరఖాస్తుదారుకి చెందిన మందు యొక్క పేరు "Protovit" ప్రత్యర్థికి చెందిన “Dropovit” పదాన్ని పోలిఉండడం గమనించింది. ఈ రెండు పదాలను తయారు చేసిన లార్డ్ పార్కర్ Pianotist Co. Ltd.’s application ద్వారా పరిశీలిస్తే...

రెండు పదాలను తీసుకోవాలి. వాటి ఉచ్చారణ, కనిపించే సరళిద్వారా వాటిని నిర్ణయించాలి. ఇవి ఏ వస్తువుకు సంబంధించినవో వాటిని పరిగణనలోనికి తీసుకోవాలి. వీటిని కొనుగోలు చేసే వినియోగదారుని మనస్తత్వం అంచనా వేయాలి. వాస్తవానికి, చుట్టూ ఉన్న అన్ని పరిసరాలను గమనించాలి. ఈ ట్రేడ్‌మార్క్ యాజమానులు విక్రయిస్తున్న వస్తువుల సామాన్య సరళిఏలాఉంది గమనించాలి. పై విషయాలన్నింటిని పరిగణనలోనికి తీసుకుంటే చివరికి ఒక సంశయం కలుగుతుంది. వినియోగదారులను సంశయంలో పడవేసే వస్తువుల వ్యాపార చిహ్నాలకు రిజిస్ట్రేషన్ చేయకుండా ఉండడమే శ్రేయస్కరమని ఈ కేసులో తేల్చింది. చిత్రం మరియు ధ్వని పరీక్షలు కూడా అవసరమని కోర్టు నిర్ధారించింది.

అలాగే Cadila Health Care Ltd v. Cadila Pharma-ceuticals Ltd, 2001 PTC 541 (SC) ప్రముఖ కేసులో సుప్రీంకోర్టు FALCIGO మరియు FALCITAB పదాల విషయంలో ప్రస్తావిస్తూ” మందుల విషయంలో పరీక్షలు సంశయానికి గురి చేస్తున్నాయి. మందుల మూల పదార్థం పేరులో సంశయం ఉంటే అది మందుల కొనుగోలుదారులను శారీరకంగా నష్టపరుస్తుంది. మందుల కొనుగోలుదారుకు సాధారణ వినియోగదారుని కంటే ప్రతిష్ఠమైన రక్షణ అవసరం. మందుల ఉత్పత్తులు ఒకదానికొకటి వేరువేరు లక్షణాలు, డిజైన్లు, వేరువేరు వినియోగాలు ఉంటే వినియోగదారుడు సంశయానికి గురవుతాడు. వినియోగదారుడు సరైన జ్ఞాపకశక్తితో ఉండగా సంశయానికి/భ్రమకు లోనవుతాడు, ఒకేలాంటి ప్యాకింగ్, రంగులు, సామివ్యతతోకూడిన పదాలు వినియోగదారుడ్ని తప్పుతోవపట్టిస్తాయి. దీని వల్ల ఒకే లాంటి మందులు ఉత్పత్తిలో సామిప్యత సంశయాన్ని కలిగిస్తుంది.

భారతదేశంలో 20 శాతం ఔషధమార్కెట్ నకిలీ మందులతో కూడి ఉందని ఒక పరిశీలనలో తెలిసింది. ఇవి జీవనశైలిని మార్చే మందు (వయాగ్రా తదితరాలు) లకే పరిమితమవ్వకుండా దగ్గు మందులు, నొప్పి నివారిణిలు, విటమిన్‌లకు నకిలీల బెడద ఆవహించింది. ఈ గణాంకాలతో మేథో సంపత్తి చట్టాలను మరింత బలోపేతం చేయడానికి పై కేసుల ద్వారా సుప్రీంకోర్టు నియమ నిబంధనలు ఏర్పాటు చేసింది.

**డిజైన్ వివాదాలు**

ట్రిప్స్ ఒప్పందాన్ని అమలు చేసే క్రమంలో డిజైన్ యాక్ట్,2000ను తీసుకువచ్చారు. ఈ చట్టం ఒక డిజైన్ సృష్టికర్తకు కాపీరైట్‌ను కల్పిస్తుంది. దానికి యాజమాన్య హక్కులు ఇస్తుంది. ఇది దుర్వినియోగాన్ని నిరోధిస్తుంది. ఈ క్రింది చర్యలు గ్రంథ చౌర్యం క్రిందకు వస్తాయి.

- ఒక వస్తువును విక్రయించాలనే ఉద్దేశ్యంతో మరో వస్తువును అనుకరించడం
- అట్టి వస్తువును దిగుమతి చేసుకోవడం లేదా
- ఒక డిజైన్ అధికృతమైనదని తెలిసి కూడా దాన్ని ప్రచురించడం లేదా ప్రచారం చేయడం

భారత ఎఫ్ఎంసిజీ రంగంలో కూడా ఈ డిజైన్ చట్టం ఉల్లంఘన యథేచ్ఛగా కొనసాగుతోంది. రోజూ వినియోగిస్తున్న చాలా వస్తువుల్లో బుద్ధిపూర్వకంగానే మిగతావాటిని అనుకరిస్తున్నారు. ఉద్దేశ్యపూర్యక అనుకరణ, దుర్వినియోగాన్ని ఈ చట్టం అడ్డుకుంటుంది, కాని పూర్తిగా ఉక్కుపాదం మోపలేకపోతోంది. డిజైన్ల చట్టాన్ని మరింత పటిష్ఠంగా అమలు చేయాలని కోర్టులు వివిధ సందర్భాలలో కోరాయి. Reckitt Benkiser India Ltd vs Wyeth Ltd కేసును 15 మార్చి,2013 న పరిశీలించిన ఢిల్లీకోర్టు ఫుల్ బెంచ్ ఫిర్యాధి Reckitt డిజైన్ నెంబర్.193988 ను 5 డిసెంబర్,2003లో క్లాస్ 99–00లో హెయిర్ రిమూవర్‌ను రాసే 'ఎస్' ఆకారంలోని ఉన్న గరిటెకు డిజైన్ పొందారు.

చాలా ఎఫ్ఎంసిజిలు వివిధ కోర్టుల్లో దావాలు దాఖలు చేశాయి. కాని ఇవన్నీ పరిశ్రమకు జరుగుతున్న ఆదాయం, వినియోగదారుల విశ్వాసం కోల్పోతున్న నష్టాల ముందు చాలా తక్కువే. పరిహారం/ఉపశమనం నకిలీ వినియోగ వస్తువులను అడ్డుకోవడానికి వివిధ చట్టాలున్నాయి. ప్రస్తుతం దోషులను ఇండియన్ పీనల్ కోడ్ లేదా మేథో సంపత్తి చట్టాల ద్వారా మాత్రమే శిక్షిస్తున్నారు. ప్రతిష్ఠమైన మేథో సంపత్తి చట్టాలు మరియు ఐపిసి ఉన్నప్పటికీ ఎఫ్ఎంసిజిలో నకిలీలను అరికట్టలేకపోతున్నాయి. మేధోసంపత్తి చట్టంలోని విభాగాలు సివిల్ మరియు క్రిమినల్ పరిహారాలు అందజేస్తున్నాయి. అయితే చాలా యంత్రాంగాలు అంటే పరిపాలన యంత్రాంగం, న్యాయవ్యవస్థ సివిల్ పరిహారాలను అందిస్తున్నాయి. పోలీసు మరియు దర్యాప్తు సంస్థలు క్రిమినల్ పరిహారాలు అందజేస్తున్నాయి. ఇంజక్షన్ అర్డర్లు ద్వారా నకిలీ వస్తువుల అమ్మకాలను అడ్డుకునే అవకాశం కూడా ఉంది. గ్రంథ చౌర్యం/ నకిలీలను దేశీయంగా, విదేశీయంగా కోర్టుల ద్వారా అడ్డుకునేందుకు అన్‌టన్ పిల్లర్ అర్డర్, మారేవా ఇంజక్షన్, జాన్ డో ఆర్డర్, నార్వీచ్ ఆర్డర్‌లు ఉపయుక్తంగా ఉన్నాయి. కోర్టులు నష్టపరిహారంగా లేవీలను కూడా విధించవచ్చు.

ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ నకిలీ సమస్య ఒక అంటువ్యాధిలా ప్రబలుతోంది. భారతదేశంలో ఎఫ్ఎంసిజిల్లో నకిలీలను అడ్డుకోవడానికి ఒక సమగ్ర చట్టం లేకున్నప్పటికీ అచరణలోఉన్న చట్టాల ద్వారానే స్వంతన పొందుతున్నారు. మేధో సంపత్తి అవగాహన, ప్రజలను చైతన్య పర్చడం వంటి చర్చల ద్వారా ఈ జాఢ్యాన్ని అరికట్టవచ్చుకాని మరిన్ని కొత్త అలోచనలు చేయాల్సి ఉంది. భారతదేశం 'మేక్ ఇన్ ఇండియా' లాంటి పథకాల ద్వారా ఆటోమొబైల్, ఆహారశుద్ధి రంగాల్లో విదేశీ మదుపరులను ఆహ్వానిస్తోంది. ఇటువంటి తరుణంలో భారతీయ చట్టాలు, నిబంధనలు మేధో సంపత్తి విషయంలో తయారీ కేంద్రాలకు ప్రభుత్వం అనునయించే అవశ్యకత ఉంది. నకిలీలను అడ్డుకునేందుకు మేధో సంపత్తి వివాదాలను పరిష్కరించి అందరికి అభివృద్ధి ఫలాలు అందించాల్సిన భాద్యత 'మేక్ ఇన్ ఇండియా'పై ఉంది. ■

*40వ పేజీ తరువాయి...*


## భారత దేశంలో తయారీ రంగ ప్రగతి

రంగం ద్వారా స్థూల దేశీయోత్పత్తికి చేరుతున్న మొత్తంలో 15 శాతం వాటాతో ఉన్నది. దేశ ఆర్థికాభివృద్ధిలో ఇది కూడా కీలకమే! దేశంలో తయారీ రంగం ఆరోగ్యవంతంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహక చర్యలను చేపట్టింది. ప్రస్తుతం మనదేశం 18.1 బిలియన్ అమెరికన్ డాలర్ల ఖర్చుతో విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్న 181 రకాల ఉత్పత్తులను దేశంలోనే ప్రారంభించడానికి తగిన చర్యలను తీసుకున్నది. ఇలాంటి చర్యలవల్ల విద్యుత్ రంగం, సహజ వాయువు, చమురు రంగం, ఆటోమొబైల్ వంటి అనేక మౌలిక రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయికదా!

మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి మరింత ప్రోత్సాహమివ్వడానికి ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రత్యేకించిన కార్మిక చట్టాలను రూపొందిస్తున్నది. ఈ నూతన చట్టాలు కనీసం 40 మంది కార్మికులు ఉన్నా కూడా వర్తిస్తాయి. ప్రత్యేకించి చిన్న కర్మాగారాలు, తయారీ రంగాలలో పనిచేస్తున్న కార్మికులను దృష్టిలో పెట్టుకుని ఈ చట్టాలను రూపొందిస్తున్నది. ఈ చట్టాలు కార్మికులకు పని పరిస్థితులలో వెసులుబాటు కల్పించేవిధంగా ఉంటాయే గానీ, వారికి నిబంధనలపేరుతో ఆటంకాలను కల్పించే విధంగా కాదు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (MSME) మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ కార్మిక సమాఖ్యతో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. దీనిప్రకారం మన "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమానికి మరింత పుష్టి కలుగుతుంది. మనదేశం ఇటీవలే, రక్షణ రంగంలో ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల పరిమితిని 49 శాతానికి పెంచింది. దీనితో హై ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేసే జర్మన్ పరిశ్రమలు మనదేశంలో అడుగు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. Electronic System Design and Manufacturing (ESDM) పరిశ్రమలో మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ద్వారా రానున్న రెండు సంవత్సరాల కాలానికి రూ. 10వేల కోట్ల పెట్టుబడులకు నిర్ణయించింది. 2017–18 సంవత్సరానికి భారతీయ రసాయన పరిశ్రమల మొత్తం ఉత్పత్తి 190 బిలియన్ అమెరికన్ డాలర్ల స్థాయికి చేరుతుందని అంచనా!

ప్రస్తుతం తయారీ రంగం ద్వారా మొత్తం స్థూల దేశీయోత్పత్తికి 16 శాతం ఆదాయం సమకూరుతున్నది. గత రెండు దశాబ్దాలలో ఈ వాటాలో పెద్ద మార్పేమీ లేదు. కానీ, అదే బ్రెజిల్, చైనా, ఇండోనేషియా, కొరియా, మలేషియా వంటి దేశాలలో అయితే 20 శాతం పైగా ఉన్నది. ప్రతి సంవత్సరము ఏడు శాతం చొప్పున పెరిగితే, రానున్న ఎనిమిది సంవత్సరాలలో అనగా 2022 చివరి నాటికి స్థూలదేశీయోత్పత్తిలో ఉత్పత్తి రంగం వాటా 25 శాతానికి చేరవచ్చు. ఈ రంగం విదేశీ పెట్టుబడులకు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నది. ■

# STEWARDSHIP IN ENERGY AND ENVIRONMENTAL SUSTAINABILITY



**SCCL - An Engine of Economic Growth**

Synonymous for coal in the Deccan, Singareni symbolizes the face of modern mining in the country. It all started when some pilgrims bound to the temple town of Bhadrachalam unexpectedly witnessed a burning stone at Singareni village in Khammam District in Andhra Pradesh. That was in 1870, and it led to the discovery of huge coal deposits in the Godavari valley by Dr. William King, the enterprising Geologist. The rest is history, the history of man's quest to exploit mineral wealth to enrich his life. Sequel to this discovery, Coal Mining operations began at Yellandu in 1889 by the Hyderabad Deccan Company and gradually began to acquire operational breadth & depth under the renamed Singareni Collieries Company Limited. Singareni Colliers Company Ltd., popularly known as SCCL, today accounts for nearly 9% country's total coal production with 7% of nation's coal reserves. SCCL supplies coal to more than 2500 medium and small industries including cement, paper, textiles, tobacco, ceramic, pharmaceutical and brick units, apart from major power plants in Andhra Pradesh, Karnataka and Maharashtra.

**Our Technology - OpenCast**

Surface Miner | Dragline | Shovel&Dumper | Inpitcrusher-Conveyor-Spreader | Highwall

**Operation Profile**

16 Mines | Coal: 39.92 million tonnes; OB: 170 million cubic metres | Stripping Ratio: upto 1:6 | Gradients operated: upto 180 | Depths operated: 170m |

Depths Planned: 400m

**Our Technology - Underground**

Conventional Mining | Side Discharge Loader | Load Haul Dumper |

Road Header | Longwall | Blasting Gallery | Continuous Miner

**Operation Profile**

32 Mines | Coal: 10.55 million tones | Depths operated: 400m | Depths Planned: 650m

The Sole coal producer in South India and a key partner in the country's economic and industrial progress, Singareni Collieries Company Ltd. (SCCL) is more than committed to caring for the environment.

Company's mission statement aptly reflects the emphasis given to protection of environment and ecology. Company has established benchmark practices and internationally accepted soil conservation, Overburden bio-engineering measures in its Open Cast mines. Mine plans include development of Siltation ponds, timely backfilling and regeneration of original species on the back filled areas etc. Company has raised plantations in 5600Ha.

- Monitoring of air/water/noise/ambient pollution at each mine on a regular basis. Establishment of 18 effluent treatment plants (Oil and Grease traps) at mines/stores/workshops
- Constructed 7 Sewerage Treatment Plants
- Introduced LPG to its staff for cooking in lieu of the supply of 20,000 tonnes of coal per month
- Rehabilitation of mine sites/over dumps with a due emphasis on biological engineering. This has been done through protective and mechanical engineering works like gabions, cribs, rock fill dams, toe walls, garland canals, siltation ponds and contour stretches along with plantation of sapling of local suitable species



- Adoption of environment friendly technologies like Input Crusher, Conveyors for reducing consumption of diesel and oil. Replacement of timber supports in mines with steel supports resulting in a 20% reduction in usage of wood and protection of natural resources

**THE SINGARENI COLLIERIES COMPANY LIMITED**
(A Government Company)
Registered Office: Kothagudem Collieries - 507 101.

One Family. One Vision.. One Mission... - The Spirit of Singareni

# భారత తయారీ రంగంలో ఆధునిక సాంకేతికత : సామర్థ్యలేమి

దేశంలో కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టిన రోజునుంచే "మేక్ ఇన్ ఇండియా" నినాదం అందుకుంది. భారత్‌ను "ఉత్పాదక కూడలి"గా రూపుదిద్దడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు పునరుత్తేజం ఇవ్వాలన్నది ఈ ప్రచార కార్యక్రమ పరమోద్దేశం. దీంతోపాటు ఉత్పాదకత పెంపు, తగినన్ని ఉపాధి అవకాశాలను సృష్టిస్తోంది. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో గడచిన రెండు దశాబ్దాలుగా ఉత్పత్తి రంగం వాటా 15-16 శాతం వద్ద నిశ్చలంగా నిలిచి పోయింది. దీంతో "మేక్ ఇన్ ఇండియా" విధానం కింద 2025 నాటికి దీన్ని 25 శాతానికి తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్దేశించుకుంది. వృద్ధి, వాటాలకు సంబంధించి సేవల రంగం (57 శాతం) పారిశ్రామిక రంగాన్ని (24.8 శాతం) అధిగమించడంతో వృద్ధి ప్రక్రియ తొలిదశలో భారతదేశం సమూల పునర్నిర్మాణానికి వెలుపలే ఉండిపోయింది. పారిశ్రామిక వృద్ధి మందగమనానికి ఉత్పత్తి రంగం వృద్ధిలో మందకొండితనం కారణంగా చెప్పవచ్చు. ఆర్థిక అధ్యయనం 2014-15 ప్రకారం ఆ ఏడాది ఏప్రిల్-డిసెంబర్ మధ్య ఉత్పత్తి రంగం 1.2 శాతం నామమాత్రపు వృద్ధిని నమోదుచేస్తూ సాగింది. ఉత్పత్తి రంగంలో స్వల్ప వృద్ధికి ప్రధాన కారణం అధిక వడ్డీరేట్లు కావడంతోపాటు మౌలిక సదుపాయాల లేమి, దేశీయంగానేగాక అంతర్జాతీయంగానూ స్వల్ప గిరాకీవంటివి మరికొన్ని కారణాలు. మొత్తంమీద ఆర్థిక వ్యవస్థకు ఇది తీవ్ర నిరాశాజనక అంశమే. ప్రపంచస్థాయితో పోలిస్తే భారత ఉత్పత్తి రంగం వాటా (1.5 శాతం) దాదాపు శూన్యం కాగా, చైనా విషయంలో ఇది 14 శాతం కావడం గమనార్హం. ఉత్పాదక పునాదిలో అత్యున్నత సాంకేతికతకు అంతగా ప్రాముఖ్యంలేకపోవడం భారత ఉత్పత్తి రంగంలో మరో లోపం.

ఆర్థిక వ్యవస్థను స్వల్ప ఆదాయ స్థాయినుంచి అధిక ఆదాయ స్థాయికి తీసుకెళ్లడంలో వృద్ధికారక పాత్ర పోషించేది ఉత్పత్తి రంగమే కావడం వల్ల కొత్త ప్రభుత్వం దీని పనితీరును పునరుత్తేజితం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇంగ్లాండ్‌లో పారిశ్రామిక విప్లవం వల్ల తలసరి ఆదాయాలు పెరగడం, జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడటం ఇందుకు నిదర్శనం. ప్రాథమిక రంగం నుంచి ద్వితీయ, తృతీయ రంగాలకు ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక పరిణామంతో ఆధునిక ఆర్థిక వృద్ధి ఎలా ముడిపడి ఉందో ప్రముఖ ఆర్థికవేత్త కుజ్‌నెత్స్ స్పష్టంగా ఎత్తిచూపారు. ఒక ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక పరిణామం చోటు చేసుకున్నప్పుడు అందులో భాగమైన వాణిజ్య కూర్పు కూడా మార్పులకు లోనవుతుంది. ఈ గతిశీల తులనాత్మక సానుకూలతను దక్షిణకొరియా, సింగపూర్, తాజాగా చైనా దేశాల విజయగాథలు ప్రస్ఫుటం చేస్తున్నాయి. ఈ విధంగా చూస్తే ఉత్పత్తి రంగంతోపాటు మొత్తం ఆర్థిక వ్యవస్థ వృద్ధి సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఉత్పత్తుల ఎగుమతులు కీలకపాత్ర పోషిస్తాయి. విదేశీ మారకం ఆర్జనకు, సాంకేతిక ముందడుగుకు, ఆదాలతోపాటు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఈ ఎగుమతులే వనరులు (లాల్, 2000). అందువల్ల మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉన్నట్లయితే నైపుణ్యంతో కూడిన ఉత్పత్తి రంగాన్ని ప్రోత్సహించడంపై దృష్టి సారించాల్సి ఉంటుంది. ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధికి ఇది తగిన గతిశీలతను జోడిస్తుంది. అంతేకాకుండా అంతర్జాతీయంగా పోటీపడగల ఎగుమతుల వ్యవస్థ నిర్మాణాన్ని మెరుగుపరుస్తుంది.

---


**ఆనంద్ శర్మ,** పరిశోధక విద్యార్థి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్., అహ్మదాబాద్

**వీర్‌పాల్ కౌర్,** పరిశోధక విద్యార్థి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, అహ్మదాబాద్

ఒక ఆర్థిక వ్యవస్థ నుంచి ఉత్పత్తి రంగం ఎగుమతులు సాంకేతిక సామర్థ్యపరంగా స్వల్ప, మధ్యస్థ, అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో కూడినవి కావచ్చు. ఉత్పత్తిరంగ దిగ్గజాలైన చైనా, జర్మనీ, అమెరికావంటి దేశాలు తమ ఉత్పత్తుల ఎగుమతి కూర్పును స్వల్పస్థాయి నుంచి మధ్యమ స్థాయికి, ఆపైన అత్యున్నత స్థాయికి మార్పు చేసుకుంటూ విజయవంతమయ్యాయి. అత్యున్నత ప్రమాణాలున్న ఉత్పత్తులను విదేశీ మారకం ఆర్జనకు, నైపుణ్యంగల ఉద్యోగ సృష్టి (ఎగ్జిమ్ బ్యాంక్, 2014)కి అతిపెద్ద వనరుగా పరిగణిస్తారు (అగర్వాల్, గుప్తా అండ్ గాంధీ, 2004). ఉత్పాదక ఎగుమతుల వృద్ధిపై అత్యున్నత ప్రమాణాలున్న ఎగుమతుల సానుకూల ప్రభావాన్ని అనుభవాత్మక రచనలు (క్రుగ్‌మన్, 1995' లాల్, 1995) కూడా నిర్ధారించాయి. ప్రత్యేకించి భారత్ వంటి వర్ధమాన దేశాలు వైవిధ్య ఎగుమతులకుగల ప్రాముఖ్యాన్ని గుర్తించి ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. భారత్‌లో తక్కువస్థాయి సాంకేతిక, నైపుణ్యరహిత కార్మిక వినియోగంతో తయారయ్యే ఉత్పత్తుల నుంచి అధిక పెట్టుబడి, అత్యున్నత సాంకేతికత నిండిన ఉత్పత్తులవరకు తయారవుతున్నాయి. అయినప్పటికీ విశ్వవిపణి స్థాయిలో చూస్తే ఇది నామమాత్రమేగాక పొరుగునే ఉన్న చైనావంటి ఇతర ఆసియా దేశాల ఆర్థిక వ్యవస్థలకన్నా అత్యంత వెనుకబాటులో ఉంది. అత్యున్నత సాంకేతికత నిండిన ఉత్పత్తుల దిశగా చొరవ చూపకపోవడం విశ్వ విపణిలో ఎగుమతుల రీత్యా భారత్ వెనుకబాటుకు ఒక కారణం. ప్రపంచ ప్రమాణాలరీత్యా ఉన్నత సాంకేతిక ఉత్పత్తులకు పోటీపడగల సామర్థ్యం అధికం కావడంతోపాటు స్థితిస్థాపక గిరాకీ కూడా అధికం. అంతేకాకుండా ఇతర రకాల ఎగుమతులతో పోల్చితే అధికాదాయ ఆర్జన అవకాశమూ ఉంటుంది.


**ప్రపంచ ఉత్పత్తి రంగంలో భారత్ స్థానం**

ప్రపంచ ఉత్పత్తి రంగంలో 2012 నాటికి 2.1 శాతం వాటాతో భారత్ ఎలాంటి ప్రాముఖ్యంలేని స్థానంలో ఉంది. అదే సమయంలో అమెరికా, జపాన్, జర్మనీవంటి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలను అధిగమించిన చైనా 22.4 శాతం వాటాతో అగ్రస్థానం అలంకరించింది. కింద ఇచ్చిన పట్టిక: 1లో బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, చైనా, ఇండియా, సౌత్ ఆఫ్రికా)లోని నాలుగు వర్ధమాన దేశాల స్థానాలను చూడవచ్చు. ఇప్పుడు ప్రపంచవ్యాప్త మొత్తం ఉత్పత్తి ఎగుమతులలో భారత్, చైనా సహా కొన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల వాటాను విశ్లేషిద్దాం.

**పట్టిక – 1 : విలువ ఆధారిత వస్తువులు తయారు చేస్తున్న దేశాల ర్యాంకులు**

| ర్యాంకు | 2012 | 2012 | 2002 | 1992 |
|---|---|---|---|---|
| 1 | 22.4 | చైనా | యుఎస్ | యుఎస్ |
| 2 | 17.4 | యుఎస్ | జపాన్ | జపాన్ |
| 3 | 9.7 | జపాన్ | చైనా | జర్మనీ |
| 4 | 6 | జర్మనీ | జర్మనీ | ఇటలీ |
| 5 | 2.8 | కొరియా | ఇటలీ | ఫ్రాన్స్ |
| 6. | 2.4 | ఇటలీ | యుకె | యుకె |
| 7 | 2.3 | రష్యా | ఫ్రాన్స్ | చైనా |
| 8 | 2.2 | బ్రెజిల్ | కొరియా | రష్యా |
| 9 | 2.1 | ఇండియా | మెక్సికో | స్పెయిన్ |
| 10. | 2 | ఫ్రాన్స్ | కెనడా | కెనడా |

ప్రపంచంలో తయారీ ఎగుమతుల వాటా




భారత్ పనితీరును అంచనా వేయడానికి ప్రపంచంలోని 21 ఎగుమతి ప్రధాన, వివిధ అభివృద్ధి దశల్లో–అభివృద్ధి చెందని, చెందుతున్న... చెందిన దేశాలతో పోల్చి చూశాం. పట్టిక నం.1లో ఈ గణాంకాలను గమనించవచ్చు. దీని ప్రకారం 1991లో ఇతర దేశాల ఎగుమతుల వాటా 0.57 శాతం కాగా, 2013 నాటికి 1.81 శాతానికి చేరి నామమాత్రంగా పెరిగింది. అదే సమయంలో చైనా వాటా ఏకంగా 18.6 శాతానికి దూసుకుపోయింది. ఉత్పత్తి ఎగుమతులలో చైనా బలోపేతం కావడాన్ని ఈ గణాంకాలు రుజువు చేస్తున్నాయి. మొత్తంమీద 1991–2013 మధ్య చైనా, భారత్ మినహా ఇతర దేశాల వాటాలో తగ్గుదల నమోదైంది. గడచిన 13 ఏళ్ల వ్యవధిలో చైనా వాటా వేగంగా పెరిగితే, భారత్ వాటా చాలా పరిమితంగానే పెరిగింది. కాబట్టే 2013లో చైనా ప్రథమ స్థానంలో ఉంటే, భారత్ 9వ స్థానంలో నిలిచింది.

**పట్టిక –2 : ఆధునిక ఎగుమతుల్లో వివిధ దేశాల వాటా**


| దేశాలు | 1990 | 1995 | 2000 | 2005 | 2010 | 2013 | ర్యాంకు |
|---|---|---|---|---|---|---|---|
| చైనా | | 2.27 | 4.32 | 14.55 | 23.55 | 27.56 | 1 |
| జర్మనీ | 11.77 | 8.78 | 7.30 | 9.18 | 8.59 | 8.48 | 2 |
| యుఎస్ఏ | 21.88 | 16.67 | 16.79 | 11.16 | 6.96 | 6.27 | 3 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| కొరియా | 3.03 | 4.55 | 4.79 | 5.76 | 6.25 | 5.91 | 4 |
| సింగపూర్ | 4.27 | 7.45 | 6.28 | 6.48 | 6.34 | 5.75 | 5 |
| జపాన్ | 17.38 | 16.30 | 11.51 | 8.02 | 6.41 | 4.90 | 6 |
| ఫ్రాన్స్ | 6.21 | 5.53 | 4.73 | 4.08 | 4.16 | 4.15 | 7 |
| మలేషియా | 1.72 | 3.58 | 4.01 | 3.55 | 3.13 | 2.66 | 8 |
| యుకె | 7.44 | 6.60 | 5.38 | 4.14 | 2.12 | 1.97 | 9 |
| స్విట్జర్లాండ్ | 1.76 | 1.37 | 0.91 | 1.20 | 1.55 | 1.72 | 10 |
| హంగేరి | | 0.27 | 0.90 | 1.41 | 1.70 | 1.02 | 11 |
| ఫిలిప్పెయిన్స్ | | 0.62 | 3.02 | 2.10 | 1.03 | 1.01 | 12 |
| ఇండియా | 0.09 | 0.10 | 0.10 | 0.18 | 0.44 | 0.62 | 13 |
| ఇజ్రాయిల్ | 0.42 | 0.40 | 0.53 | 0.34 | 0.53 | 0.54 | 14 |
| రష్యా | | | 0.20 | 0.23 | 0.24 | 0.38 | 15 |
| ఇండోనేషియా | 0.05 | 0.21 | 0.57 | 0.41 | 0.38 | 0.33 | 16 |
| సౌతాఫ్రికా | 0.13 | 0.13 | 0.15 | 0.15 | 0.12 | 0.12 | 17 |
| కోస్టరికా | | 0.00 | 0.15 | 0.10 | 0.08 | 0.11 | 18 |
| మాల్టా | 0.11 | 0.13 | 0.12 | 0.07 | 0.05 | 0.04 | 19 |
| కెన్యా | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.01 | 0.00 | 20 |
| సైప్రస్ | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 21 |

**ఆధారం :** ఐక్యరాజ్య సమితి వారి వాణిజ్య అంచనాలు

ఈ రెండో పట్టిక–2లో వివిధ దేశాలకు సంబంధించిన ఉన్నత సాంకేతిక ఎగుమతుల వాటాను వివరిస్తుంది. చైనా ఆధిపత్యాన్ని ఇక్కడ స్పష్టంగా చూడవచ్చు. ప్రపంచం మొత్తం ఎగుమతుల వాటా ఆధారంగా 2013లో చైనా 27.56 శాతంతో అత్యధిక వాటాను నమోదు చేసింది. ఇక్కడ గమనించాల్సిన ప్రధానాంశం ఏమిటంటే 2000–2013 మధ్య చైనా వాటా విశేషంగా పెరగడం. జర్మనీ, అమెరికా, జపాన్‌వంటి అభివృద్ధి చెందిన దేశాలు 1995లో చైనాకన్నా ఎగువ స్థానాల్లో ఉన్నప్పటికీ, ఇటీవలి సంవత్సరాల్లో మాత్రం చైనాకన్నా వాటి వాటా చాలా తక్కువ. ఇక భారత్ 2013లో 0.62 శాతం వాటాతో 13వ స్థానంలో నిలిచింది. ఇది 1990 సంవత్సరంలో 0.09 శాతం కాగా, స్వల్ప వృద్ధితో సాగుతూ 2013నాటికీ మెల్లిగా 0.62 శాతానికి చేరింది. కాబట్టి ప్రపంచ ఉత్పత్తి ఎగుమతులలో భారత్ వాటా అతి స్వల్పమని స్పష్టమవుతోంది. భారత విధాన రూపకర్తలు ఈ వాస్తవాన్ని తీవ్రంగా పరిగణించి, ఎగుమతులలో మన వాటాను గణనీయ స్థాయికి తెచ్చేవిధంగా విధానాలను రూపొందించాల్సి ఉంది.

ఆధునిక ఎగుమతుల శాతం




భారత్‌సహా ఇతర దేశాల ఉన్నత సాంకేతిక ఎగుమతుల వివరాల (1991–2013)ను ఈ రెండో చిత్రంలో చూడవచ్చు. భారత్ విషయానికొస్తే 1991లో ఉత్పత్తి ఎగుమతులలో ఉన్నత సాంకేతిక ఎగుమతులు కేవలం 3.3 శాతమే కాగా, 2013 నాటికి 8.2 శాతానికి చేరింది. ఇది వాటాలో పెరుగుదల ధోరణిని సూచిస్తున్నా మెరుగుదల మందగమనమే. ఈ చిత్రంలో చూపిన ఐదు దేశాలలో చైనా వాటా 2013లో అత్యధికంగా 35.5 శాతంగా నమోదైంది. అయితే, గడచిన దశాబ్దంలో అమెరికా, జపాన్‌ల వాటాలో తిరోగమన ధోరణి నమోదు కాగా, జర్మనీ వాటా నిశ్చలంగా ఉండిపోయింది. మొత్తంమీద 1995–2005 మధ్య చైనా ఉన్నత సాంకేతిక ఎగుమతుల వాటా గణనీయంగా పెరిగితే, ఆ తర్వాత స్వల్ప వృద్ధిని నమోదు చేసింది. చైనా ముందంజ వేయడమే అమెరికా, జపాన్‌ల నుంచి ఎగుమతుల తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది. ఏదేమైనా ఇటీవలి కాలంలో ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలను అధిగమిస్తూ ఉత్పత్తి శక్తి కేంద్రంగా చైనా ఆవిర్భవించిందనడంలో సందేహం లేదు. ఉన్నత సాంకేతిక ఎగుమతులలో పెరుగుదలే చైనా ఉత్పత్తి రంగం విజయానికి కొంతవరకు తోడ్పడిరది. ప్రతి దేశం నుంచి ఉన్నత సాంకేతిక ఎగుమతులకు ప్రాముఖ్యం పెరిగిన నేపథ్యంలో తదనుగుణంగా విధానాల రూపకల్పనకు భారత విధాన రూపకర్తలు అత్యంత శ్రద్ధతో కృషి చేయాల్సి ఉంది.

**భారత చైనాల్లో ఉన్నత సాంకేతిక ఉత్పత్తి పై పోలిక**

విశ్వవిపణిలో చైనా అగ్రస్థానం ఆక్రమిస్తున్నదని ఈ విశ్లేషణలో స్పష్టమవుతోంది. భారీ దేశీయ విపణిసహా అనేక అంశాల్లో చైనా, భారత్‌ల మధ్య సామ్యం ఉంది. రెండుదేశాలూ 1980లలో ఒకేస్థాయి ఆర్థికాభివృద్ధి దశనుంచి ప్రస్థానం ప్రారంభించినా ఆ స్థాయి తక్కువగా ఉండటంతో సామ్యవాదం, జాతీయ స్వయంసమృద్ధి విధానాలతో ఒకే సమయంలో సరళీకరణ మార్గం కూడా పట్టాయి.

ఇక భారత్, చైనాల ఉన్నత సాంకేతిక ఎగుమతుల స్వరూపం, తులనాత్మక విశ్లేషణ సారాంశం (ఆర్‌సీఏ) గురించి పరిశీలిద్దాం. 1995–2013 మధ్య ఉన్నత సాంకేతిక ఎగుమతుల స్వరూపాన్ని గమనించాం. ఈ ఎగుమతులను లాల్ (2000) నిర్దేశించిన ప్రకారం ను1, ను2 అని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ఉత్పత్తులు ఇందులో మొదటి రకం కిందకు వస్తాయి. ఇతర ఉత్పత్తులన్నీ రెండో రకం పరిధిలో ఉంటాయి. మొదటి రకానికి సంబంధించి 1995–2013 మధ్య చైనా ఉత్పత్తులలో రొటేటింగ్ ఎలక్ట్రిక్ ప్లాంట్ (716), కార్యాలయ యంత్రాలు (751), కార్యాలయ యంత్రాల విడిభాగాలు (759), టెలివిజన్ రిసీవర్లు (761), ఎలక్ట్రికల్ పవర్ మెషినరీ విడిభాగాలు (771), ఎలక్ట్రికల్ మెషినరీ ఆపరేటస్ (778) వంటివాటిలో తిరోగమన ధోరణి కనిపించింది. ఇదే కాలంలో ఆటోమేటిక్ డేటా ప్రాసెసింగ్ పరికరాలు (752), టెలి కమ్యూనికేషన్ పరికరాలు, విడి భాగాలు (764), ట్రాన్సిస్టర్ వాల్వులు (776) వంటి ఉత్పత్తులలో పురోగమన ధోరణి ద్యోతకమైంది. ఇదే తరహాలో పరిశీలిస్తే భారత్‌లో రొటేటింగ్ ఎలక్ట్రిక్ ప్లాంట్ (776), ఆఫీసు యంత్రాలు (751), ఆటోమేటిక్ డేటా ప్రాసెసింగ్ పరికరాలు (752), ఆఫీసు యంత్రాల విడిభాగాలు (759), టెలివిజన్ రిసీవర్లు (761), ట్రాన్సిస్టర్ వాల్వులు (776), ఎలక్ట్రికల్ మెషినరీ ఆపరేటస్ (778) వంటివాటిలో తిరోగమన ధోరణి కనిపించింది.

ఇక భారత్‌లో రెండో రకం ఉన్నత సాంకేతిక ఎగుమతి ఉత్పత్తులలో ఔషధ ద్రవ్యాలు (59.1 శాతం), విమానాలు, సంబంధిత పరికరాల (22.7 శాతం) వాటా ఎక్కువగా ఉంది. ఔషధ ద్రవ్యాలను ప్రాథమికంగా పెట్టుబడి నిర్దేశిత రంగంగా చూస్తే, విమానాలు–సంబంధిత పరికరాలు నైపుణ్య ఆధారిత కార్మిక శక్తిగల రంగంగా పరిగణించాలి. భారత, చైనాల 2013 ఉన్నత సాంకేతిక ఉత్పత్తుల తులనాత్మక సాపేక్ష సానుకూలతను గమనించవచ్చు.

ప్రపంచ ఎగుమతులలో మొత్తం ఎగుమతులలో నిర్దేశిత ఉత్పత్తి ఎగుమతి వాటా ఆధారంగా ఆయా దేశాల విశ్వవ్యాప్త ఎగుమతుల వాటాను సాపేక్షంగా నిర్ణయించాలన్న ప్రముఖ ఆర్థికవేత్త బ్లాసా (1965) కొలమానం ప్రకారం సాపేక్ష ఎగుమతుల తీరును ఈ పత్రంలో వివరించాం. ఉత్పత్తుల విభాగంలో అన్నింటా చైనా ఆర్‌సీఏ భారత్‌కన్నా అధికంగా ఉంది. ఉన్నత సాంకేతిక ఉత్పత్తుల ఎగుమతిలో భారత్‌పై చైనా ఆధిక్యాన్ని ఇది ప్రస్ఫుటం చేస్తోంది. అయితే, ఉత్పత్తులలో భారత ఆర్‌సీఏ చైనాకన్నా కొంచెం మెరుగ్గా ఉంది. ఒక్క ఔషధ ద్రవ్యాలు (542), విమానాల (792) వంటి ఎగుమతులలో మాత్రమే భారత ఆర్‌సీఏ అధికంగా కనిపిస్తోంది.


**గమనిక**

**వ్యాసకర్తలకు సూచన :** యోజన మాసపత్రికకు వ్యాసాలు రాసేవారు తమ వ్యాసాల సాఫ్ట్‌కాపీని పేజీమేకర్ 6.5, అను 6.0 ఫాంట్‌లలో టైప్ చేసి పంపుతూ, వ్రాత ప్రతిని కూడా తప్పనిసరిగా హామీపత్రంతో జతచేసి పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదము /అనుకరణ కాదని మాత్రమే కాక, ఈ వ్యాసాన్ని మరే పత్రికకు పంపలేదు / పుస్తకంగా ముద్రించలేదు అని కూడా పేర్కొనాలి. వ్యాసాలను పేజీమేకర్,మరియు పిడిఎఫ్ ఫార్మెట్‌లోనూ, అలాగే యూనికోడ్‌లో టైప్‌చేసి వర్డ్ ఫార్మెట్‌లోనూ అందచేయవచ్చును. రచనలు 15వ తేదీలోపు హామీ పత్రంతో పంపాలి.

ప్రచురణను నోచుకోని వ్యాసాలు తిరిగి పంపబడవు. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వ్యాసకర్తలు గమనించగలరు.

– *సీనియర్ ఎడిటర్*


**తుది పలుకు – విధానాల్లో చిక్కులు**

ఈ విశ్లేషణలో ఉత్పత్తి ఎగుమతులలో ఉన్నత సాంకేతిక ఎగుమతులకుగల ప్రాధాన్యం వివరిస్తూ వివిధ అంశాలను ప్రస్తావించాం. టెలికం పరికరాలు, విద్యుత్ ఉత్పాదక యంత్ర సామగ్రి, విద్యుత్ ఉపకరణాలు, ఔషధ ద్రవ్యాలు, వైమానిక విడిభాగాల వంటి ఉన్నత సాంకేతిక ఉత్పత్తి రంగాలను ప్రధానమైనవిగా పరిగణించాలి. భారత ఉన్నత సాంకేతిక ఎగుమతులలో అధిక వాటా వీటిదే. వీటిలో ఒక్క ఔషధ రంగం తప్ప మిగిలినవన్నీ నైపుణ్య కార్మికశక్తి సాంద్రత ప్రాధాన్య రంగాలే. భారత జనాభాలో పెరుగుతున్న యువశక్తిని సద్వినియోగం చేసుకోగల రంగాలివే. భారత ఆర్‌సీఏ సానుకూలతతో పోలిస్తే చైనా ఉన్నత సాంకేతిక ఎగుమతుల స్వరూప వైవిధ్యం మరింత ఎక్కువగా ఉంది. భారత్ కూడా తన ఎగుమతుల స్వరూప నిర్మాణాన్ని వైవిధ్యభరితం చేయాలంటే విలువ జోడించగల నైపుణ్య ప్రాధాన్య ఉత్పత్తి విధానాలపై మరింతగా దృష్టి కేంద్రీకరించాలి. ప్రస్తుతం భారత్‌లో పరిశోధన–అభివృద్ధి కోసం చేస్తున్న ఖర్చు 2012లో చాలా తక్కువగా, దేశీయ స్థూల ఉత్పత్తిలో కేవలం 0.7 శాతంగా మాత్రమే ఉంది. ఔషధ రంగాన్ని అభివృద్ధి చేయాలంటే పరిశోధన–అభివృద్ధి, ప్రయోగశాలలు మరిన్ని ఏర్పాటు కావాలి. టెలికం రంగంలో సాంకేతిక పరిజ్ఞానపరంగా ఆధునికీకరణకు మరిన్ని ప్రోత్సాహకాలివ్వాలి. గుర్తించిన రంగాలకు ఆర్థిక వెసులుబాటుతోపాటు సానుకూల పన్ను విధానాన్ని రూపొందించాలి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెంచాలి. అంతర్జాతీయంగా పేరొందిన ప్రధాన సాంకేతిక సంస్థలను భారత విపణిలో కార్యకలాపాలకు ప్రోత్సహించాలి. ■

# మన సంస్కర్తలు మహాత్మ పూలే, డాక్టర్ అంబేద్కర్

విద్యాజ్యోతి వెలుగులు అన్ని కులాల బతుకుల్లో వెలుగునింపాలని, ఏ ఒక్కకులానికి విద్య పరిమితమవ్వకుండా చూడాలని దేశంలోని ఎందరో మహానుభావులు కృషి చేశారు. అణగారిన వర్గంలో జన్మించిన మహాత్మపూలే, అంబేద్కర్‌లు తమ వర్గంవారి ఉన్నతికే కాకుండా యావత్ ప్రపంచానికి విద్యా వెలుగులు అందించాలని కృషి చేశారు. ఏప్రిల్ నెలలో ఈ ఇద్దరు మహనీయుల జయంతి సందర్భంగా వారి కృషిని స్మరిద్దాం...

భారతదేశంలో విద్యా వ్యవహారాల మీద బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన హంటర్ కమిషన్‌కు పూలే 1882, అక్టోబర్ 19న అంటరానికులాలు, స్త్రీ విద్య ఆవశ్యకత మీద వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిలో దేశీయ విద్య (వీధి బడులు), ఉన్నత విద్యలకు ప్రభుత్వం కేటాయించవలసిన వ్యయం మొదలయిన అంశాలను పేర్కొన్నారు. దీనిలో ఇంకా ఈ విధంగా పేర్కొన్నారు. "ఉన్నత వర్గాల వారిని మాత్రమే విద్యావంతులను చేసే ఈ ప్రభుత్వ చర్య వల్ల అన్ని ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలు వారితో నిండిపోయాయి. ఒకవేళ రైతుల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమయితే ఈ రంగంలో ఆయా వర్గాల ఆధిపత్యాన్ని తగ్గించి కూలీలుగా మిగతా మధ్య, నిమ్న కులాల ప్రజలూ ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరే ఏర్పాట్లు చేయాలి. ఇప్పుడున్న విద్యా వ్యవస్థ వల్ల ఈ లక్ష్యం సాధ్యం కాదని ఎవరైనా అనవచ్చు. దీనికి సమాధానమేమంటే ఉన్నత విద్యను దాని మానాన దాన్ని వదిలేసి ప్రజలందరికీ విద్యనందించేందుకు పూనుకోవాలి. దీనివల్ల సామాన్య జనం నుంచి కూడా ఎంతో మంది సమర్థులు, నీతిమంతులు, శీలవంతులు రూపొందుతారు." (బాంబే విద్యాకమిషన్ రిపోర్టు భాగం – 2, కలకత్తా, ప్రచురితం 1884,పుటలు:140 నుంచి 154 వరకు)ఈ విషయాన్ని వెల్లడిస్తుంది. అంతవరకు ఉన్నత కులాలకు మాత్రమే బ్రిటీష్ ప్రభుత్వం ప్రాధాన్యత నిచ్చింది. పూలే తన వినతిపత్రంలో భారత విద్యావ్యవస్థలో జరుగుతున్న అన్యాయాన్నీ, జరగవలసిన సామాజిక న్యాయాన్నీ వివరించారు. శూద్ర, అతిశూద్ర, అంటరాని కులాల విద్య కోసం ఉద్యమాన్ని నిర్వహించిన తొలి భారతీయుడుగా పూలే మాత్రమే నిలుస్తారని డాక్టర్ అంబేద్కర్ – ధనంజయ్‌కీర్‌ల మధ్య జరిగిన ముఖాముఖిలో వెల్లడించారు.

అంటరాని కులాలకు, స్త్రీలకు విద్య నందించి జాతి వినాశనానికి పూలే కంకణం కట్టుకున్నారని ఆనాటి ఆధిపత్య సమాజం ఆయణ్ని నిందించింది. పూలే భార్య సావిత్రి బాయి స్త్రీలకు విద్య నేర్పిస్తున్నందుకు ఆమెపై దాడికి పూనుకున్నారు. (Altekar, Dr.A.S., 'The Position of Women in Hindu CiviliZation',p.41) ఈ విషయాన్ని వివరిస్తున్నాయి. 1848–1852 మధ్యకాలంలో దాదాపు 16 పాఠశాలలు పూలే ప్రారంభించారు. 1855లో శ్రామిక కూలీల కోసం రాత్రి బడిని స్థాపించారు. 1863లో వితంతువులకు, వారి పిల్లలకు వసతి గృహాన్ని ఏర్పాటు చేశారు. అంటరానితనం కుల, వంశపరంగా సంక్రమిస్తుందనే సంప్రదాయాలపై తొలి సారిగా పూలే ధ్వజమెత్తి, వాటి నిర్మూలనకు కృషి చేశారు. బావిలో నీళ్లు తోడుకోవడానికి అనర్హులుగా, బహిష్కృతులుగా వున్న అంటరాని కులాల విద్యార్థులకు నీళ్లు, బట్టలు సమకూర్చారు. పూలే కొనసాగిస్తున్న విద్యా బోధనకు ఆయన మిత్రుడు మేజర్ కెనడీ పుస్తకాలు సమకూర్చేవారు. పూలే సామాజిక పునర్నిర్మాణ దృక్పథాన్ని పరిశీలించిన గాంధీ ఆయన్ని నిజమయిన "మహాత్మ"గా కొనియాడారు.

జోతిరావు పూలే 1827లో ఏప్రిల్ 11న గోవిందరావు, చిమ్నాబాయ్‌లకు పూలే జన్మించారు. పూలేను ఆయన మిత్రులు గౌరవ భావంతో "జోతిబా"గా పిలిచేవారు. మిత్రుని వివాహానికి వెళ్లి

---

డా. జి.కె.డి. ప్రసాద్, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం , ఆంధ్రాయూనివర్శిటీ, విశాఖపట్నం



కులవివక్షను ఎదుర్కొన్న పూలే మహారాష్ట్రలో సామాజిక అసమానతల గురించి తెలుసుకున్నారు. వాటి నిర్మూలన కోసం ఆలోచన చేశారు. అంటరాని కులాలు కనీసం వీధిలో నడవాలంటే పాటించవలసిన నియమావళిని తన తండ్రి గోవిందరావు మాటల్లో విన్నారు. మహారాష్ట్రలో మహర్, మాంగ్, చారుదర్, భంగీ, ధేఛ్ తదితర అంటరాని కులాల ప్రజానీకం వీధుల్లో సంచరించడం మీద నిషేధం వుండేది. నాడు ఆధిపత్యం వహించేవారు సమాజంలో పవిత్రత (Purity), అపవిత్రత (Pollution) అనే ఆచారాన్ని పాటించేవారనీ' విద్య, సమానత్వం వంటి విషయాల్లో "స్త్రీ"లను కూడా శూద్రులు, అతిశూద్రుల స్థాయిలోనే చూసేవారనీ విద్యావేత్త "నారాయణ విష్ణు జోషి" తన రచనల్లో వివరించారు. ఈనేపథ్యంలోనే పూలే హిందూ వ్యవస్థను సూక్ష్మ స్థాయిలో అధ్యయనం చేశారు.

పూలే ఒక బ్రహ్మణ వితంతువు కుమారుణ్ని దత్తత తీసుకున్నారు. సామాజిక వ్యవస్థ ప్రక్షాళన, స్వేచ్ఛ, సమానత్వాల సాధనతో సంపూర్ణ సార్థకతా సమాజంగా రూపుదిద్దడానికి పూలే చేపట్టిన కార్యాచరణ మహోన్నతమైనదిగా ఆయన భావించారు. నిమ్నజాతుల ఉద్ధరణకు పూలే 1873లో "సత్యశోధక్ సమాజ్"ను స్థాపించారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో పూలే పురోహితుల ప్రమేయం లేని వివాహాలు జరిపించారు. ఈ సంస్థ నిర్వహించిన వివాహాలు చట్ట బద్ధమయినవేనని జతూర్ కేసులో (1890) బొంబాయి హైకోర్టు "సత్య శోధక్ సమాజ్"కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీని ద్వారా పూలే అణగారిన వర్గాల్లో మరింత స్ఫూర్తిని నింపగలిగారు. సామాజిక సమస్యలపై జోతిరావు పూలే ప్రదర్శనకు యోగ్యమైన "తమాషా"లను రచించి ప్రదర్శనలు చేసేవారు. భారతదేశ వ్యవసాయ స్థితిగతులు మీద పూలే 1885లో పూనాలో ప్రసంగించారు. పూలే నాటి నాయకుల రచనలు చదివి, ప్రసంగాలను విని వారి ఆలోచనలను తెలుసు కొనేవారు. అవి అణగారినవారికి అన్యాయం చేసేవిగా వుంటే నిరాటంకంగా ధైర్యంగా ఎదురించే వారు. భారతీయులంతా ఆయన కృషిని స్మరించకతప్పదు. డాక్టర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలేను తనకు ఇష్టమయిన గురువుగా ఆనాడే ప్రకటించారు.

**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ .....**

అణగారిన కులాల్లో పుట్టి ఆయా కులాల సమ న్యాయం కోసం తన జీవితాంతం కృషి చేసిన సామాజికవేత్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. శాయిజీ గైక్వాడ్ అందించిన ప్రతిభా పురస్కార వేతనంతో 1912లో తన బి.ఏ. డిగ్రీ పూర్తి చేశారు. ఉన్నత విద్యకు బరోడా మహారాజు ప్రోత్సహించి అమెరికా పంపించారు. 1915లో ఆయన కొలంబియా యూనివర్శిటీ నుంచి ఎం.ఏ డిగ్రీని, 1916లో పిహెచ్.డి డిగ్రీని, తర్వాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి డి.ఎస్సీ డిగ్రీని సాధించారు. తిరిగి స్వదేశం వచ్చి న్యాయవాద వృత్తి చేపట్టారు. జోతిరావు పూలే స్ఫూర్తితో సామాజిక పునర్నిర్మాణ ఉద్యమాన్ని తీవ్రతరం చేశారు. భారత రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్‌గా రాజ్యాంగ రచన చేశారు. ఉన్నత విద్యావంతునిగా అంబేద్కర్ సామాజిక ఉద్యమంలో భాగంగా ఎన్నో ప్రపంచ ప్రసిద్ధ గ్రంథాలను వెలువరించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ "బహిష్కృత హితకారిణిసభ" ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. నిమ్న కులాల బాలల కోసం పాఠశాలలు, హాస్టళ్లు స్థాపించారు. గ్రంథాలయాలు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక సభలు నిర్వహించారు, వ్యవసాయంలోను, పరిశ్రమల్లోను శిక్షణ కోసం కేంద్రాలను నెలకొల్పారు. వీరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేశారు. ఈసంస్థ ద్వారా "సరస్వతీ విలాస్" పత్రికను నిర్వహించారు. ఎస్. కె. బోలే, ఘోలఫ్‌లు నిమ్న కులాల సంక్షేమానికి నాటి ప్రభుత్వాన్ని అంగీకరింప జేయగలిగారు. 1928 జూన్‌లో డిప్రెస్డ్ క్లాసెస్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించారు. ఔరంగాబాద్‌లో 1945 సెప్టెంబర్ 13న "పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ" ఏర్పాటు చేశారు. దీనికి కమలాకాంత్ చిత్రే, డూండే, జాదవ్, రేగే తదితర సంస్కర్తలు సహకరించారు. అంబేద్కర్ చేపట్టిన విద్యావ్యాప్తిలో వీరు భాగసాములయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిమ్నకులాలకు ప్రవేశాలు నిరాకరించిన సందర్భంలో డాక్టర్ అంబేద్కర్ పోరాటానికి దిగారు. హైదరాబాద్ నిజాం స్త్రీల విద్యాభివృద్ధికి చేసిన ఏర్పాట్లు, సాధారణ విద్యను ప్రోత్సహించిన తీరు ప్రశంసనీయమైనవి. ఔరంగాబాద్‌లో వీరిదే మొదటి డిగ్రీ కళాశాలగా నిలిచింది. ఉత్తమ ప్రమాణాలతో ఈ కళాశాల నడిచింది.

బ్రిటిష్ ప్రభుత్వంతో, భారత జాతీయ కాంగ్రెస్‌తో అలుపెరగని పోరాటాన్ని నిర్వహించారు. నిమ్నజాతీయుల హక్కులు, దేశ స్వాతంత్ర్యం అంశాలుగా రౌండ్ టేబుల్ సమావేశంలో అంబేద్కర్ ప్రసంగించారు. "మద్రాసు మెయిల్" ఈ ఉపన్యాసాన్ని అత్యంత ఉన్నత స్థాయికి చెందినదిగా పేర్కొంది. ఆయన దేశభక్తిని, నిజాయితీని కొనియాడింది. లార్డ్ సిడెన్‌హామ్, ఒడయ్యార్ వంటి బ్రిటిష్ రాజకీయవేత్తలు నిమ్నజాతీయుల స్థితిగతులను అపార్థం చేసుకున్నందుకు విచారాన్ని వ్యక్తం చేశారని ఈ పత్రిక రాసింది. రాజ్యాంగ రచనకు సంబంధించిన ఫెడరల్ స్ట్రక్చర్ కమిటీలోకి డాక్టర్ అంబేద్కర్ సభ్యునిగా తీసుకున్నారు. తర్వాత లండన్ వెళ్లి బ్రిటీష్ నాయకులతో నిమ్నకులాల ప్రత్యేక నియోజక వర్గాల ప్రాధాన్యతను, దానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రయత్నాలను వివరించారు. ''కమ్యూనల్ అవార్డ్'' ద్వారా నిమ్నకులాలకు ప్రత్యేక నియోజకవర్గాలు సంక్రమించాయి. మూడో రౌండ్‌టేబుల్ సమావేశాల్లో డాక్టర్ అంబేద్కర్ కుల, మత, జాతి వివక్షత

లేని రాజ్యాంగం కావాలని బ్రిటీష్ ప్రభుత్వాన్ని కోరారు. నిమ్నజాతుల తరుపున అంబేద్కర్ క్రిప్స్‌తో చర్చించి తన ప్రతిపాదనలను వెల్లడించారు. క్రిప్స్ ప్రతిపాదనలను వ్యతిరేకించిన రాజకీయపార్టీల వాదనల కంటే అంబేద్కర్ నిమ్న జాతీయుల కోసం వినిపించిన వాదన శాస్త్రీయంగా వుందని అప్పటి ప్రచారమాధ్యాలు ఆయన్ని కొనియాడాయి. 1935 బ్రిటిష్ ఇండియా చట్టం ప్రకారం భారతదేశంలో స్వయం పరిపాలన (Dominion Status) ఏర్పాటు కోసం రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల్లో పోటీ చేయడానికి జాతీయ కాంగ్రెస్, ముస్లిం లీగ్‌లు సిద్ధపడుతున్న నేపథ్యంలో నిమ్న జాతీయులు, అల్పసంఖ్యాక వర్గాలు, శ్రామిక ప్రజానీకం కోసం డాక్టర్ అంబేద్కర్ 1936 ఆగస్టులో "ఇండిపెండెంట్ లేబర్‌పార్టీ" స్థాపించారు.

నిమ్నజాతి మహిళలు తమ ఇళ్లను నాగరికంగా ఉంచుకోవాలని, తమ సంతానాన్ని పాఠశాలలకు విధిగా పంపించే బాధ్యత వహించాలని, తమ ఆర్థిక స్తోమతకు తగినట్టు మాత్రమే సంతానం వుండాలని పిలుపునిచ్చారు.

1947 ఆగస్టులో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తన మంత్రివర్గంలో అంబేద్కర్‌ని భారత రాజ్యాంగ రచనకు అవరసమైన వ్యక్తిగా భావించి న్యాయశాఖను అప్పగించారు.

డాక్టర్ అంబేద్కర్ 114 రోజుల్లో చిత్తుప్రతిని తయారు చేసి 1948 ఫిబ్రవరిలో రాజ్యాంగ పరిషత్ ముందుంచారు. ప్రజాస్వామ్య వ్యవస్థగా భారత్ వెలుగొందాలని అంబేద్కర్ ఆశించారు. అస్పృశ్యతా నిర్మూలన విధానాన్ని 1948 నవంబర్ 29న ఆమోదించారు. 1949 నవంబర్ 14న రాజ్యాంగాన్ని ఆమోదించ వలసిందిగా అంబేద్కర్ రాజ్యాంగ పరిషత్‌ను కోరారు.

అంటరానితనం భారతీయ సంస్కృతిలో స్వార్థపూరితంగా కొందరు సృష్టించినదని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో అనాదిగా సాగుతున్న హిందూమత దురాచారాలకు నిరసనగా అంబేద్కర్ నిమ్నకులాలను బౌద్ధం వైపు నడిపించారు. ఈనేపథ్యంలోనే "బుద్ధ అండ్ హిజ్ ధమ్మా" 1955లో గ్రంథం వెలుగు చూసింది. అంబేద్కర్ మే, 1956లో లండన్‌లో బ్రిటిష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్‌లో బుద్ధిజంపై ఉపన్యసించారు. దాని సారాంశమే ఈగ్రంథం. "థాట్స్ ఆన్ లింగ్విస్టిక్ స్టేట్స్" గ్రంథం భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్ణయానికి మూలకారణమయింది. అంబేద్కర్ నిమ్నకులాల సామాజిక, రాజకీయోద్యమంలో భాగంగా పత్రికారచనకు పూనుకున్నారు. ఆయన నడిపిన "ముక్‌నాయక్" "బహిష్కృత్ భారత్", "సమత", "జనత" పత్రికలు నిమ్నకులాల ప్రజానీకంలో విద్య, సామాజిక, రాజకీయ చైతన్యాన్ని నింపాయి. అంబేద్కర్ పత్రికల ద్వారా కోట్లాది మంది నిమ్నకుల ప్రజానీక సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతుల్లో మార్పు రావాలని ఆసందేశంలో కోరారు. అంబేద్కర్ మృతి అనంతరం దేశీయ పత్రికలతో పాటు, విదేశీ పత్రికలు సైతం ప్రత్యేక సంపాదకీయాలను ప్రచురించాయి. భారత రాజ్యాంగ నిర్మాణంలో పత్రికా స్వేచ్ఛకు అధిక పాధాన్యత నిచ్చి, పత్రికా సేచ్ఛ గొప్పదిగా పరిగణించారాయన. మాట్లాడే స్వేచ్ఛలేని కోట్లాది మంది కోసం అంబేద్కర్ పాత్రికేయునిగా అవతరించారు. బి.ఆర్. అంబేద్కర్ సామాజికవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయప్రావీణ్యుడుగా ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మహోన్నతుడు. పూలే బాటలో సామాజిక పునర్నిర్మాణవేత్త అయ్యారు. ఈ ఇద్దరి జయంతులు ఏప్రిల్ నెలలోనే కావడం విశేషం. ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం భారతీయులుగా మన బాధ్యత.

Publishing date 6th April 2015, posted on 7- 8 April 2015
Yojana (Telugu) April 2015 RNI Regd. No. 37729/80 Regd. No. H/HD-663/2015-17


# విజ్ఞాన ప్రదాయిని యోజన మాస పత్రికకు చందాదారునిగా చేరండి.




వివరాలకు
**ఎడిటర్,**
**యోజన** (తెలుగు)
10-2-1, ఎఫ్.డి.సి. కాంప్లెక్స్
మహవీర్ హాస్పిటల్ ఎదురుగా
ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్ - 500 028.
ఫోన్ : 23310162, 23315288
e-mail : yojana_telugu@yahoo.co.in

ప్రచురణల విభాగం విక్రయ కేంద్రం చిరునామా
**పబ్లికేషన్ డివిజన్ సేల్స్ ఎంపోరియం**
ఫస్ట్ ఫ్లోర్, బ్లాక్ - 4, గృహకల్ప కాంప్లెక్స్
ఎం.జె. రోడ్, నాంపల్లి, హైదరాబాద్ -1
ఫోన్ నెం. : 040 - 24605383

**చందా వివరాలు**
1 సంవత్సరానికి - రూ. 100
2 సంవత్సరాలకు - రూ. 180
3 సంవత్సరాలకు - రూ. 250


Printed and Published by Mrs. Sadhana Rout, Additional Director General & Head on behalf of Publications Division, Ministry of I & B, Government of India and Printed at Micro Offset Printers, 11-6-868, Red Hills, Lak di ka pool, Hyderabad - 500 004. Ph. 040 - 66750291 and Published at Yojana (Telugu) 10-2-1, F.D.C. Complex, A.C. Guards, Hyderabad - 500 028. Senior Editor : **Vijayakumar Vedagiri,** Tel : 23315288